
ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

వార్త

ఆదివారం 05, జనవరి 2025 | 16 పేజీలు



2వ పేజీలో...

## వామనవతారంలో దర్శనమిచ్చిన భద్రాద్రి రామయ్య

-నేత్రపర్వంగా సాంస్కృతిక కార్యక్రమాలు

-నేడు పరుశురామవతారంలో స్వామి వారి దర్శనం



# రాళ్లు, రప్పలకు రైతు భరోసా లేదు

## జనవరి 26 నుంచి రైతు భరోసా

ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త : రాళ్లు, రప్పలు,గుట్టలు, ఏ పంటా పండని వ్యవసాయ యోగ్యం కాని భూములకు భరోసా ఇవ్వం. వ్యవసాయ యోగ్యమైన భూములకు మాత్రమే ఎకరాకు రూ.12 వేలు ఇస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించడంతో రైతుల్లో హర్షం వ్యక్తమయ్యింది. ఉభయ జిల్లాలోని కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకుని ఎదురు చూస్తున్న 90,757 మంది లబ్ధిదారులు... అలాగే రైతు భరోసా కోసం 4,63,884 మంది రైతులు ఎదురు చూస్తున్నారు. ఉభయ జిల్లాల్లో వ్యవసా యభూమి లేని నిరుపేద రైతులు 3.50 వేల మంది ఉండొచ్చని తెలుస్తోంది. వీరికి ఏడాదికి రూ.12 వేలు ఇస్తామని సీఎం ప్రకటనతో ఎదురు చూస్తున్నారు.

రాష్ట్రం ఏర్పడ్డప్పటి నుంచి 10 ఏళ్లుగా ఇప్పటి వరకు రేషన్ కార్డు లు మంజూరు చేయలేదు. ప్రజా పాలన కార్యక్రమంలో ఉభయ జిల్లాల్లో కుప్పలు,తెప్పలుగా దరఖాస్తులు చేరాయి. ప్రభుత్వం వాటిలో ఎంతమందిని అర్హులుగా గుర్తిస్తారనేది ఆందోళన నెలకొంది.

- రేషన్ కార్డుల కోసం 10 ఏళ్లుగా ఎదురుచూపు
- రైతు భరోసా కోసం 4.63 లక్షల మంది ఆశావాహులు
- సీఎం రేవంత్ రెడ్డి ప్రకటనతో అర్హులు ఎదురు చూపు
- అర్హులైన పేదలకు కొత్త రేషన్ కార్డులు

వివరాలు 2లో..



2వ పేజీలో...

## గిరిజన సాంప్రదాయాల ప్రచారంలో గ్రూప్ మహిళల సహకారం

-జిల్లా లెక్టర్ జితేష్ వీ.పాటిల్

భద్రాచలం, ప్రభాతవార్త : మారుమూల ప్రాంత ఆదివాసి గిరిజనుల సంస్కృతి సాంప్రదాయాలు ఆచార వ్యవహారాలు ప్రపంచ దేశాలకు విస్తరించడానికి గిరిజన మహిళలే కాకుండా వివిధ గ్రూప్ మహిళల సహకారం తప్పనిసరిగా ఉండాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. శనివారం ఐటీడీఏ ప్రాంగణంలోని వైటిసిలో డిఆర్డిఏ,ఎంఎస్ఎంఈ సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ మహిళలు తయారుచేసిన వివిధ రకాల ఆహార పదార్థాలు గృహోపకరణాలు, ఔషధ గుణానికి సంబంధించిన పదార్థాలు ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా

# రోడ్డు ప్రమాదాల నియంత్రణకు.. పటిష్ట చర్యలు

- రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్
- రోడ్డు భద్రత ప్రమాణాలపై విస్తృత ప్రచారం కల్పించాలి
- జిల్లా కేంద్రాల్లో పిల్లలతో రోడ్డు భద్రత ప్రమాణాలపై భారీ ర్యాలీ
- గురుకులాల్లో పిల్లలకు అందించే ఆహార నాణ్యతను తనిఖీ చేయాలి
- వీడియో కాన్ఫరెన్స్‌లో సమీక్షించిన మంత్రి పొన్నం ప్రభాకర్
- పాల్గొన్న కలెక్టర్ జితేష్ వి పాటిల్

కొత్తగూడెం, జనవరి 4 - ప్రభాతవార్త: రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలను నియంత్రించేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని, ప్రతి ఒక్కరికి రోడ్డు భద్రత ప్రమాణాలపై అవగాహన కల్పించేలా రోడ్డు భద్రత మాసోత్స వాలను విజయవంతంగా నిర్వహించాలని రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.



2వ పేజీలో...






2వ పేజీలో...

# కొత్త కార్పొరేషన్‌కు గ్రీన్ సిగ్నల్

కొత్తగూడెం, జనవరి 4 - ప్రభాతవార్త: ఏడాదికాలంగా కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు చేసిన కృషి ఫలించింది. కొత్తగూడెం మున్సిపాలిటీలోని 36 వార్డులు, పాల్వంచ మున్సిపాలిటీలోని 24 వార్డులు, సుజాతనగర్ మండల పరిధిలోని ఏడు గ్రామ పంచాయతీలను కలుపుతూ ప్రభుత్వం మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ... కొత్తగూడెం పాల్వంచ సుజాతనగర్ మండలాలను కలుపుతూ కార్పొరేషన్ చేయాలని ప్రభుత్వానికి ప్రతిపాదించి పలు దపాలుగా రాష్ట్ర ముఖ్యమంత్రి సంబంధిత మంత్రులు అధికారులతో చర్చలు జరుపుకోవడం జరిగిందని, ఏడాదికాలంగా తాను చేస్తున్న కృషి ఫలించిందని అన్నారు. కార్పొరేషన్ ఏర్పాటుతో కొత్తగూడెం

- కొత్తగూడెం, పాల్వంచతో పాటు సుజాతనగర్ ప్లేన్ ఏరియాను కలుపుతూ ఏర్పాటు
- పట్టుబట్టి కార్పోరేషన్ సాధించిన ఎమ్మెల్యే కూనంనేని
- నియోజకవర్గ అభివృద్ధి కోసమే కార్పోరేషన్ ఏర్పాటుపై దృష్టిపెట్టా : కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

# రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్ట చర్యలు

### (మొదటి పేజీ తరువాయి..)

శనివారం రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ హైదరాబాద్ నుంచి రోడ్లు భవనాల శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్ తో కలిసి రోడ్డు భద్రత మాసోత్సవాల నిర్వహణ పై జిల్లా కలెక్టర్లు, ఎస్పీ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ... గతంలో కేంద్ర ప్రభుత్వం రోడ్డు భద్రత వారోత్సవాలు నిర్వహించేదని, దీని ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకొని నేడు రొడ్డు భద్రతా మాసోత్సవం చేపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతి శాఖను భాగస్వామ్యం చేస్తూ వినూత్నంగా ప్రజలకు చేరేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. రోడ్డు భద్రత ప్రమాణాల పై వేడుకలను ప్రతి గ్రామంలో జరగాలని అన్నారు. పిల్లల్లో రొడ్డు భద్రతా ప్రమాణాల పై అవగాహన కల్పించేందుకు ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. సంక్రాంతి సెలవుల తర్వాత విద్యార్థులచే ప్రతి జిల్లా , మండల హెడ్ క్వార్టర్ లో భారీ ర్యాలీ చేపట్టాలని అన్నారు.ఆర్ అండ్ బీ, పంచాయతీ రాజ్ శాఖ తమ పరిధిలో రొడ్డు భద్రతా ప్రమాణాల కార్యక్రమాలు జరగాలని అన్నారు. రవాణా శాఖ, పోలీస్ శాఖ, విద్యాశాఖ, రొడ్డు భవనాలు, పంచాయతీ రాజ్ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేస్తూ రోడ్డు భద్రత కార్యక్రమాలు విజయవంతం చేయాలని అన్నారు. భారీ తుఫాన్లు, వరదలు, రోగాల వల్ల పోయే ప్రాణాల కంటే ప్రమాదంలో అధికంగా ప్రాణాలు కోల్పోతున్నామని, రొడ్డు ప్రమాదాల నియంత్రణకు మనమంతా కలిసి పని చేయాలని అన్నారు. రొడ్డు భద్రతా ప్రమాణాలను పిల్లల సిలబస్ లో కూడా పెట్టెలా చూస్తామని అన్నారు. రోడ్డు భద్రత నియమాలను పాటించని వారి లైసెన్స్ రద్దు చేసి భవిష్యత్తులో జారీ చేసేందుకు వీలు లేకుండా సాఫ్ట్వేర్ రూపొందించేందుకు ప్రయత్నిస్తున్నామని, ప్రతి ఒక్కరు నిబంధనలు పాటించాలని అన్నారు. రొడ్డు భద్రత ప్రమాణాల కార్యక్రమాలకు విస్తృత ప్రచారం ఉండాలని, స్థానిక మంత్రులు, ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని అన్నారు.రోడ్డు భద్రత ప్రమాణాల అవగాహన కార్యక్రమాల్లో హెల్మెట్ వినియోగం వల్ల కలిగే లాభాలను విస్తృతంగా ప్రచారం చేయాలని, ద్విచక్ర వాహన దారులు హెల్మెట్ వినియోగించేలా ప్రోత్సహిస్తూ కొంతమందికి హెల్మెట్ పంపిణీ చేయాలని, ఈ కార్యక్రమాలను సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. మహిళల ప్రయాణికుల సంఖ్య పెరిగిన మార్గాలలో బస్సులు పెరిగే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి అన్నారు. రవాణా శాఖ అధికారులు దొడ్డు భద్రతా కార్యక్రమాలను ముందుండి నిర్వహించాలని, పాఠశాలలో రోడ్డు భద్రత ప్రమాణాలపై పోటీ పరీక్షలు నిర్వహించాలని అన్నారు. రెసిడెన్షియల్ పాఠశాలలో పిల్లలకు మెస్ చార్జీలు పెంచామని, వారికి రుచికరమైన నాణ్యమైన ఆహారం అందే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. పిల్లలకు అందించే ఆహార నాణ్యతను కలెక్టర్లు , ఉన్నతాధికారులు తనిఖీ చేయాలని, ఆహార సరఫరా చేసే కాంట్రాక్టర్లకు బిల్లులు త్వరగా చెల్లిస్తున్నామని, నాణ్యత అంశంలో ఎక్కడ రాజీ ఉండవద్దని అన్నారు.

రోడ్డు భవనాల శాఖ స్పెషల్ సీఎస్ వికాస్ రాజ్ మాట్లాడుతూ... జనవరి నెల మొత్తం రోడ్డు భద్రత ప్రమాణాల కార్యక్రమాలను నిర్వహించాలని అధికారులకు తెలిపారు. ప్రస్తుత సమాజంలో జరిగే రొడ్డు ప్రమాదాలలో 75 డ్రైవర్ తప్పుల వల్ల జరుగుతున్నాయని అన్నారు. రాష్ట్రంలోని వాహనాలు నడిపే ప్రతి ఒక్కరికి రోడ్డు భద్రత ప్రమాణాలు, పాటించాల్సిన నియమ నిబంధనల పై అవగాహన కల్పించాలని అన్నారు.రోడ్ల పై ప్రమాదాలు జరిగినప్పుడు అంబులెన్స్ ఏ ఆసుపత్రికి తీసుకుని రావాలి ఒక ప్రణాళిక ఉండాలని, దీనిపై అవగాహన కల్పించాలని అధికారులకు ఆయన సూచించారు. ప్రతి జిల్లా స్థాయిలో ఉన్న రోడ్ సేఫ్టీ కౌన్సిల్ సమావేశం నిర్వహించి, ఆక్సిడెంట్ ప్రోన్ ఏరియా గుర్తించాలని, అక్కడ అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు.ప్రతి పాఠశాల పరిసరాలలో ఎటువంటి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. పాఠశాలల్లో విద్యార్థులకు చిన్నతనం నుంచి ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన ఉండాలని అన్నారు. రోడ్డు భద్రత ప్రమాణాలపై లోకల్ ఎఫ్.ఎం రేడియో, కేబుల్ చానల్స్ లో టెలికాస్ట్ అయ్యేలా చూడాలని అన్నారు. రోడ్లు భవనాల శాఖ, పంచాయతీ రోడ్లు, జాతీయ రహదారుల్లో అవసరమైన సైన్ బోర్డులు ఉండేలా జిల్లా రవాణా శాఖ అధికారి పర్యవేక్షించాలని సూచించరు.

అనంతరం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అధికారులతో మాట్లాడుతూ... జిల్లాలో రోడ్డు భద్రతా ప్రమాణాల కార్యక్రమాలను నిర్వహించేందుకు తగిన ప్రణాళికలు రూపొందించాలన్నారు. జిల్లాలో ప్రమాదాలు జరిగే రహదారులను గుర్తించి ప్రమాదాల నివారణకు తగిన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అవసరమైన చోట్ల రహదారుల వెంట అవసరమైన సైన్ బోర్డులు ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించారు. పాఠశాల విద్యార్థులకు మరియు ప్రజలకు రోడ్డు భద్రత ప్రమాణాల పై విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డీఎస్పి రెహమాన్, రవాణా శాఖ అధికారి వెంకటరమణ, ఆర్ అండ్ బి ఈ ఈ వెంకటేశ్వర్లు, జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర చారి, బీసీ వెల్ఫేర్ అధికారి ఇందిరా , రవాణా శాఖ అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# వామనావతారంలో దర్శనమిచ్చిన భద్రాద్రి రామయ్య

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాలు అంగరంగ వైభవం గా జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో శనివారం శ్రీస్వామి వారు శ్రీమహావిష్ణువు దశావతారాల్లోని ఐదవ అవతారమైన వామనవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. మొదటగా అర్చకస్వాములు ఉత్సవమూర్తిని అలంకరించి ప్రత్యేక పల్లకీలో బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం శ్రీస్వామి వారిని ఊరేగింపుగా దేవస్థాన దక్షిణ ద్వారం గుండా మెట్ల నుంచి బయటకు తీసుకుని వచ్చి దేవస్థాన పురవీధులలో మేళతాళాలు, వేదమంత్రాల నడుమ ఊరేగించారు. ఊరేగింపుగా బయలుదేరిన శ్రీస్వామి వారికి దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి కొబ్బరికాయతో దిష్టితీశారు. అదేవిధంగా ఊరేగింపులో భక్తజనం శ్రీస్వామి వారికి హారతులు పట్టి, పుష్పఫలాలు నివేదించి కొబ్బరికాయలు కొట్టి నీరాజనం పలికారు. రామయ్య తిరిగే రోడ్లన్ని కలాపు చల్లి రంగురంగుల ముగ్గులను వేశారు. భక్తులు బాణాసంచాలు కాల్చి ఘనస్వాగతం పలికారు. స్వామి వారి ముందు మహిళా బృందం చేసిన కోలాట నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఊరేగింపు అనంతరం శ్రీస్వామి వారిని మిథిలాస్టేడియంలో భక్తుల దర్శనార్థం ఆశీనులను చేశారు. అర్చకస్వాములు స్వామి వారికి నైవేద్యం సమర్పించిన అనంతరం భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. ఈ సందర్భంగా అర్చకస్వాములు భక్తులకు వామనవతారం విశిష్టతను వివరించారు. దేవతల సర్వసంపదలను తన స్వాధీనం చేసుకున్న రాక్షస రాజైన బలిచక్రవర్తి దగ్గరికి శ్రీహరి వామనరూపంలో వెళ్ళి మూడు అడుగులు దానంగా స్వీకరించి, ఒక అడుగుతో భూమిని, రెండవ అడుగుతో ఆకాశాన్ని, మూడవ అడుగుతో త్రివిక్రముడై బలితలపై మోపాడు. ఈ అవతారాన్ని దర్శించడం వలన గురుగ్రహ బాధలు తొలగుతాయని వెల్లడించారు. అనంతరం సాయంత్రం వేళ స్వామి వారికి తిరువీధి సేవా కార్యక్రమాన్ని నిర్వహించి దేవస్థాన ప్రాంగణానికి తీసుకుని వెళ్ళారు.

**-నేత్రపర్వంగా సాంస్కృతిక కార్యక్రమాలు**

వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాల్లో భాగంగా పలు భక్తబృందాలు తమ కళాపోషణతో భక్తులను ఆకట్టుకున్నాయి. 2 గంటల నుంచి 4 గంటల వరకు తిరుపతికు చెందిన ఎం.వీ.సింహాచలశాస్త్రి చే హనుమత్ సందేశం -హరికథను ఆలపించారు. సాయంత్రం 5 గంటల నుంచి 5.30 గంటల వరకు ఖమ్మంకు చెందిన కవుటూరి గాయత్రిచే సంగీతం, 5.30 గంటల నుంచి 6 గంటల వరకు భద్రాచలంకు చెందిన ఎన్.దీక్షితచే కూచిపూడి నృత్య ప్రదర్శన, 6గంటల నుంచి 7 గంటల వరకు విజయవాడకు చెందిన పోపూరి గౌరీనాథ్‌చే కర్నాటక సంగీతం, 7 గంటల నుంచి 7.30 గంటల వరకు హైద్రాబాద్‌కు చెందిన శ్రీకళ్యాణి మ్యూజిక్ అకాడమీ ఆధ్వర్యంలో బీ.వీ.రమణమూర్తిచే గాత్రకచేరి, 7.30 నుంచి 8.30 వరకు ముంబైకు చెందిన కే.వైష్ణవి, వాగ్ధేవిలచే కర్నాటక సంగీతం, 8.30 నుంచి 9 గంటల వరకు హైద్రాబాద్‌కు చెందిన వేదాల జానకి, వి.ఎస్.ఆర్.కే.కళానికేతన్ ఆధ్వర్యంలో నృత్యం, 9 గంటల నుంచి 11 గంటల వరకు వినాయక నాట్య మండలి (సురభి) ఆధ్వర్యంలో శ్రీకృష్ణ తులాభారం -నాటకం వంటి సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను మంత్రముగ్ధులను చేశాయి. ఈ సాంస్కృతిక కార్యక్రమాలను భక్తులు కన్నులారా చూసి నేత్రానందం పొందారు.

**-నేడు పరుశురామవతారంలో స్వామి వారి దర్శనం**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారు శనివారం శ్రీమహావిష్ణువు అవతారాలలో ఆరవ అవతారమైన పరుశురామవతారంలో భక్తులకు దర్శనమివ్వనున్నారు. శ్రీమహావిష్ణువు జమదగ్ని అనే మహర్షికి కొడుకుగా జన్మించి పరుశురాముడు (భార్గవరాముడు) అని పిలువబడుతూ దుష్టుడైన కార్తవీర్యార్జునుని, దుర్మార్గులైన రాజులను ఇరవైఒక్కమారు దండెత్తి సంహరించాడు. ధర్మాన్ని స్థాపించాడు. శుక్రగ్రహ బాధలున్నవారు ఈ అవతారాన్ని దర్శించడం వలన శుభఫలితాలను పొందుతారని వేదపండితుల ఉవాచ.

# రాళ్లు,రప్పలకు రైతు భరోసా లేదు

### (మొదటి పేజీ తరువాయి..)

ఖమ్మం,భద్రాద్రి జిల్లాల్లో ప్రస్తుతం 701410 రేషన్ కార్డు దారులు ఉన్నారు.ఈ కార్డు ల ద్వారా 19,67,634 మంది లబ్దిదారులుగా ఉన్నారు.గత 10 ఏళ్లలో రేషన్ కార్డులు మంజూరు కాకా పోవడంతో అర్హత ఉండి కూడా,ప్రభుత్వ పథకాలకు దూరమయ్యారు. ఈ పదేళ్ల కాలంలో పలు కుటుంబాల్లో వివాహాలు జరిగి వేరు కాపురాలతో జీవిస్తున్నారు. వారికి ముఖ్యమంత్రి ప్రకటన ఊరట కల్పించింది. గతంలో రైతు బంధు ద్వారా 3,29,892 మంది ఖమ్మం జిల్లాలో 362.94 కోట్లు... భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 1.34192 మంది రైతులు 205.15 కోట్లు ఎకరాకు రూ.10 వేలు చొప్పున లబ్ది పొందుతున్నారు. వ్యవసాయ యోగ్యం కానీ భూములు రియల్ ఎస్టేట్,నాల భూములు,ప్రభుత్వం ప్రాజెక్ట్ లు,జాతీయ రహదారుల ఇతర అవసరాల కోసం తీసుకున్న భూములకు సైతం రైతుబంధు ఇవ్వడంతో నిజమైన రైతుల్లో ప్రభుత్వం పై వ్యతిరేకత వ్యక్త మైంది.ఆసరా పెన్షన్లను రూ. 2 వేల నుంచి రూ.4 వేలు చేస్తామన్న కాంగ్రెస్ వాగ్దానంను ఈసారి క్యాబినెట్‌లో ఆమోదిస్తారని ఎదురుచూసిన నిరుపేదలకు నిరాశను మిగిల్చింది.

# వరుస దొంగతనాలకు పాల్పడుతున్న వ్యక్తి అరెస్టు

### సుమారు 18 లక్షలు సొత్తు స్వాధీనం

**క్రైమ్ ఖమ్మం జనవరి 4 ప్రభాతవార్త**

ఇళ్ళు అపార్ట్మెంట్లు ను లక్ష్యంగా చేసుకొని ఎవరూ లేరు సమయాలో తాళాలు పగలగొట్టి దొంగతనాలకు పాల్పడుతూ పోలీసులకు చిక్కిన వ్యక్తిని శనివారం అరెస్ట్ చేసిన వివరాలు ఇలా ఉన్నాయి. జిల్లా పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు నగర ఏసిపి ఎస్ వి రమణ మూర్తి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు ఖమ్మం టూ టౌన్ సిఐ బోమ్మెర బాలకృష్ణ సిసిఎస్ పోలీస్ సిబ్బంది సంయుక్తంగా రాపర్తి నగర్ నందు వాహనాలు తనిఖీ చేస్తుండగా ఓ వ్యక్తి బ్యాగులో భారీ మొత్తంలో వెండి బంగారు ఆభరణాలతో పట్టుబడ్డాడు. ఆ వ్యక్తి అనుమానాస్పదంగా తిరుగుతున్న క్రమంలో బ్యాగు తనిఖీ చేయగా సుమారు 18 లక్షల రూపాయలు విలువ చేసి వెండి బంగారు ఆభరణాలు సొత్తు ను స్వాధీనం చేసుకున్నారు మైబాద్ జిల్లా నెల్లికుదురు మండలం నల్లగుండి తండా నివాసి గుగ్గ లో తూ ఈ నేరాలకు పాల్పడినట్లు పోలీసులు ఎదుట అంగీకరించాడు 20 24 డిసెంబర్ నెలలో ఖమ్మం బైపాస్ రోడ్ లోని ఎస్ఆర్సి టవర్స్ అపార్ట్మెంట్లో రాత్రి సమయంలో ప్లాట్ తాళం పగలగొట్టి బీరువాలో ఉన్న బంగారం వెండి వస్తువులు దొంగిలించాలని నేరాన్ని ఒప్పుకున్నాడు గత ఆగస్టు నెలలో కుషాయిగూడ మేడ్చల్ దగ్గర ఒక స్కూటీ పాల్పడిన దొంగ సొత్తుసైతం పోలీసులు స్వాదినపరుచుకున్నారు 2016 నుండి ఇప్పటివరకు వరంగల్ ఖమ్మం మహ బూబాద్ హైదరాబాద్ జిల్లాలో అనేక దొంగతనాలు చేసినట్లు పట్టుబడ్డ నిందితుడు పోలీసులు విచారణలో అంగీకరించినట్లు పేర్కొన్నారు చోరీ నిందితుల్ని ప్రాపర్టీ రికవరీలో కీలకంగా వ్యవహరించిన టూ టౌన్ సిఐ బాలకృష్ణ తో పాటు పోలీసులను సిసిఎస్ ఏసిపి ను పోలీస్ కమిషనర్ ప్రశంసించి అభినందించారు అరెస్టు అయిన నవీన్ నుండి 4 బంగారు గాజులు రెండు బంగారు చైన్లు రెండు నల్ల పూసల గొలుసులు రెండు బంగారు నక్లెసులు బ్రాస్లెట్ ఒకటి ఐదు బంగారం ఉంగరాలు ఒక జత చెవి బుట్టలో 9 లక్ష్మీకాసుల బిల్లలు ఒక వెండి పెళ్ళాం పూజ వస్తువులు ఒకటి పాయింట్ ఐదు కేజీలు స్వాధీనం చేసుకున్నారు మొత్తం వీటి విలువ రూ18 లక్షలు ఉంటుందని నగర ఏసిపి రమణమూర్తి ప్రకటించారు

# గిరిజన సాంప్రదాయాల ప్రచారంలో గ్రూప్ మహిళల సహకారం తప్పనిసరి

### (మొదటి పేజీ తరువాయి..)

ఆయన మాట్లాడుతూ ఈ నెలలో జరిగే ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకొని గిరిజన సంస్కృతికి సంబంధించిన వివిధ ఆచార వ్యవహారాలు పర్యాటకులకు తెలియజేయడానికి ప్రత్యేకంగా రివర్ ఫెస్టివల్‌ను నిర్వహిస్తున్నామని అన్నారు. వచ్చే పర్యాటకులకు మన సంస్కృతికి సంబంధించిన విషయాలు తెలియజేసే విధంగా ప్రత్యేకమైన గిరిజన వంటకాలు గిరిజనుల వివిధ గృహోపకరణాలు వారు కొనుగోలు చేసే విధంగా ప్రత్యేక డిజైన్ గా ప్యాకింగ్ చేసి వారికి అందించే విధంగా మహిళలు ప్యాకింగ్ డిజైనింగ్ శిక్షణ తీసుకుంటున్నందున దీనిని తప్పనిసరిగా ఆచరణలో పెట్టాలని అన్నారు. సహజంగా మన ప్రాంతాలలో దొరికే కరక్కాయను పౌడర్ చేసి ఔషధ గుణం కలిగిన టీ తయారు చేయవచ్చుని, జొన్నలతో మరమరాలు, జొన్న పాప్కార్న్ ,మిల్లెట్ స్నాక్స్, గిరిజనులకు సంబంధించిన పాతకాలపు ఆట వస్తువులు పర్యాటకులు బాగా ఆకర్షించి కొనుగోలు చేస్తారని అన్నారు. మా తరపున ప్యాకింగ్ కవర్స్, స్టిక్కర్స్ ఉచితంగా మహిళలకు అందిస్తామని రివర్ ఫెస్టివల్ లో స్టాల్స్ పెట్టుకున్న మహిళలు ఇక్కడ నేర్చుకున్న డిజైనింగ్ ప్యాకింగ్ తప్పనిసరిగా మీరు అమ్మకాలు జరిపే వస్తువులకు ప్యాకింగ్ చేసుకొని అమ్మాలని అన్నారు. ప్రస్తుతం రివర్ ఫెస్టివల్లే కాకుండా ప్రతిరోజు మీరు తయారు చేసే వస్తువులు అమ్మకాలు జరుపుకునే విధంగా వెసులుబాటు కల్పిస్తామని అందుకు మహిళలందరూ తప్పనిసరిగా కల్తీ లేని ఆహార పదార్థాలతో తినుబండారాలు తయారు చేసి అమ్ముకొని జీవనోపాధి పొందాలని అన్నారు. అనంతరం హైదరాబాదు నుండి వచ్చిన ప్యాకింగ్ డిజైనర్స్ మహిళలకు కరక్కాయల పొడితో టీ తయారు చేయడం, జొన్న రవ్వ, రాగి రవ్వ మరమరాలతో బొంగు పేలాలు తయారుచేసి ప్యాకింగ్ మరియు డిజైనింగ్ వాటి మీద గ్రూపు యొక్క పేర్లు ఏ విధంగా పెట్టాలో మహిళలకు నేర్పించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ విద్యాచందన, డి ఎం జి సి సమ్మయ్య, జేడీఎం హరికృష్ణ, ప్యాకింగ్ డిజైనర్స్ కీర్తన, కల్పన, అనురాధ, భవిత సెల్ సిబ్బంది మరియు మహిళలు పాల్గొన్నారు.

# 'కొత్త' కార్పోరేషన్‌కు సర్కార్ గ్రీన్ స్నిగల్

### (మొదటి పేజీ తరువాయి..)

నియోజకవర్గం మరింత అభివృద్ధి సాధిస్తుందని అదేవిధంగా పరిశ్రమలు కార్పొరేట్ సంస్థలు ఈ ప్రాంతానికి వచ్చే అవకాశం అధికంగా ఉంటుందని తెలిపారు. ప్రధానంగా 25 సంవత్సరాలుగా ఎన్నికలకు నోచుకోని పాల్వంచ మునిసిపాలిటీలో ఎన్నికల ప్రక్రియ జరుగుతుందని,

ఇది పాల్వంచ అభివృద్ధికి ప్రజా సమస్యల పరిష్కారానికి మరింత దోహదపడుతుందని తెలిపారు తన ప్రతిపాదనను గౌరవించి కార్పొరేషన్ ఏర్పాటు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సహకరించిన ఉపము ఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తుమ్మల నాగేశ్వరరావు పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఐఏఎస్ అధికారులు దాన కిషోర్ గౌతమ్ శ్రీదేవి లకు కూనంనేని కృతజ్ఞతలు తెలిపారు.

## నాణ్యమైన విత్తనాలు వాడటం వలన పత్తి సాగులో అధిక దిగుబడులు



*వైరా, జనవరి04,ప్రభాతవార్త:*

వైరా మండలం కెజి సిరిపురం గ్రామంలో నివసిస్తున్న ఉన్నత విద్యావంతురాలు కామినేని శ్రీదేవి అనే మహిళ వ్యవసాయ రంగంలో కంపోస్ట్ ఎరువులతో మిర్చి, పత్తి సాగు చేసి అధిక దిగుబడులతో లాభాలు అర్జిస్తుంది. వైరా మండలం కెజి సిరిపురం గ్రామానికి చెందిన కామినేని శ్రీనివాసరావు, శ్రీదేవి దంపతులు వ్యవసాయ రంగంలో మిర్చి, పత్తి సాగులో అధిక లాభాలు గడిస్తున్నారు. భర్త శ్రీనివాసరావు ప్రభుత్వ ఉన్నత ఉద్యోగిగా విధులు నిర్వహించి రిటైర్మెంట్ అనంతరం కెజి సిరిపురం గ్రామంలో గ్రామంలో సొంత భూమిలో వ్యవసాయాన్ని కొనసాగిస్తున్నారు. సొంత గ్రామంలో వ్యవసాయ రంగాన్ని ముందుకు తీసుకోవాలని ఆలోచనతో మూడు ఎకరాల మిర్చి తోటను సాగు చేశారు. మిర్చి సాగుకు శ్రీరామ్ బయో సీడ్స్ యామిని కంపెనీ విత్తనాలను వాడటంతో మిర్చి పంట ఇరగకాసింది. దీంతో మహిళా రైతు శ్రీదేవి సాగు చేసిన పంటను స్థానిక రైతులు కంపెనీ ప్రతినిధులు పరిశీలించి మహిళా రైతులు కంపెనీ ప్రతినిధులు పరిశీలించి మహిళా రైతును అభినందించారు. ఈ సందర్భంగా శ్రీదేవి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ రంగాన్ని ముందుకు తీసుకుపోయేందుకు నాణ్యమైన విత్తనాలను వాడటం వలన మిర్చి, పత్తి సాగులో అధిక దిగుబడులు వచ్చాయని ఆమె తెలిపారు. ఇప్పటివరకు మిర్చి పంటకు ఎలాంటి వైరస్‌లు శోకలేదని ఆమె తెలిపారు. ఎకరానికి 40 క్వింటాళ్ళ దిగుబడి సాధించినట్లు ఆమె తెలిపారు. రైతులు సాగు చేసే పంటల విషయంలో నాణ్యమైన విత్తనాలను కొనుగోలు చేసి పంటలు సాగు చేసుకోవాలని ఆమె కోరారు. ఈకార్యక్రమంలో శ్రీరామ్ బయో సీడ్స్ యామిని మిర్చి కంపెనీ నిర్వాహకులు శివశరణ్‌రెడ్డి, ఎండివో రామకృష్ణ, డిస్ట్రిబ్యూటర్స్ కోకా శ్రీనివాసరావు, వెంకటరెడినడ, రైతులు పర్చూరు రామారావు, ఎంపిటిసి మట్టూరు కృష్ణారావు, కామినేని శ్రీనివాసరావు, నల్లమోతు భద్రం, కనకరత్నం, నారపోగు అయోధ్య, రాములు, రామయ్య, గంగదేవుల నరసింహ, పలువురు రైతులు పాల్గొన్నారు.

### గొల్లెనపాడు పాఠశాలకు ఏకరూప దుస్తులు పంపిణీ



*వైరా, జనవరి04,ప్రభాతవార్త:*

విద్యార్థుల్లో సమానత్వాన్ని పెంపొందించుటకు ఏకరూప దుస్తులు సూచికగా పనిచేస్తాయని జివిమాల్ వారి విశిష్ట ఫౌండేషన్ కోఆర్డినేటర్ పెనుగొండ ఉపేంద్రరావు అన్నారు. గొల్లెనపాడు పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు ఏకరూప దుస్తులు పంపిణీ విశిష్ట ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో పంపిణీ చేసే కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ విశిష్ట ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో మండలంలోని వివిధ పాఠశాలకు వివిధ రకాలుగా సహాయ సహకారాలు అందించడం జరిగిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పెనుగొండ ఉపేంద్రరావు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైరర్మన్ రాములమ్మ, ప్రధానోపాధ్యాయులు పి.వెంకటేశ్వర్లు, జి.రామకృష్ణ, ఆర్.సాంబచారి, సిహెచ్.తిరుమలయ్య, బండారు సరిత, ఊటుకూరు శైలజ, మల్లెంపాటి చంద్రశేఖర్, నరేష్, పాల్గొన్నారు.

## భూనిర్వాసులకు నష్టపరిహారం చెల్లించండి

### పీసా సమావేశంలో ఆర్డీవో దృష్టికి తెచ్చిన రైతులు



*సత్తుపల్లిజనవరి 4 ప్రభాత వా ర్త*

సీతారామ ప్రాజెక్టు ఎత్తిపోతల పథకానికి మండల పరిధిలోని యాతాలకుంట గ్రామానికి చెందిన రైతుల నుంచి తీసుకున్న భూములకు నేటికీ నష్టపరిహారం చెల్లించలేదని కల్లూరు ఆర్డీవో దృష్టికి రైతులు తీసుకొచ్చారు. మండల పరిధిలోని యాతాలకుంట గ్రామంలో శనివారం గ్రామపంచాయతీ కార్యాలయంలో ఆర్డీవో రాజేంద్ర గౌడ్ పిసా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన రైతులు ఈ ప్రాజెక్టు కింద దాదాపు ఐదు సంవత్సరాల క్రితం తమ భూములు ఇచ్చినప్పటికీ ఇంతవరకు నష్టపరిహారం డబ్బులు ఇవ్వలేదని ఇప్పుడు మరల ప్రాజెక్టు బ్రాంచ్ కెనాలకు కావలసిన 12 ఎకరాల భూ సేకరణకు వచ్చిన ఆర్డీవోకి తాము మరలా ఎలా ఇస్తామని వారు ఆర్డిఓ అని ప్రశ్నించారు. ఐదేళ్ల అయినప్పటికీ కూడా మా భూములకు ఒక పైసా కూడా ప్యాకేజీ మాకుఇవ్వలేదని నిర్వాసిత రైతులు పేర్కొన్నారు. మాకు రావలసిన నష్టపరిహారం అందించకపోతే రేపు జరగబోయే పనులు అడ్డుకుంటామని రైతులు హెచ్చరించారు. రైతులు ఆవేదనకు స్పందించిన ఆర్డిఓ ఈనెల ఎనిమిదో తారీఖున కల్లూరు తమ కార్యాలయానికి వివరాలతో రండి జిల్లా కలెక్టర్ గారి తో మాట్లాడి పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తానని ఆర్డిఓ రాజేందర్ గౌడ్ రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి తాటి మోహన్రావు మాజీ ఉప సర్పంచ్ రాంప్రసాద్ బాల శ్రీనివాసరావు వలసపల్లి రమేష్ గడిపర్తి వెంకటేశ్వరరావు సవలం ప్రభాకరు తురసం భానుచందర్ తదితరులు పాల్గొన్న వారిలో ఉన్నారు.

### హమాలీ కార్మికులకు వేతనాలు పెంచాలి






*తల్లాడ, జనవరి 04, ప్రభాతవార్త*

పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా తల్లాడ పట్టణంలో నివశిస్తున్న హమాలీ కార్మికులకు వేతనాలు పెంచాలని టియుసిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి జి. రామయ్య వ్యాపార వర్గాలను డిమాండ్ చేశారు. శనివారం తల్లాడలో హమాలి బ్రాంచి కమిటి అధ్యక్షులు పటాన్ నాగుల్‌మీరా అధ్యక్షతన జరిగిన జనరల్ బాడీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ అను నిత్యం చెమటోడ్చి పనిచేస్తున్న కార్మికులకు వేతనాలు సరిపోవడం లేదని, దీంతో కుటుంబాలను పోషించుకునే పరిస్థితి లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ధరలకనుగుణంగా కార్మికుల వేతనాలు 50 శాతం పెంచాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో టియుసిఐ జిల్లా ఉపాధ్యక్షులు డి. శ్రీనివాసరావు, తల్లాడ బ్రాంచి కమిటి అధ్యక్షులు పటాన్ నాగుల్‌మీరా, హమాలి నాయకులు గార్లపాటి నాగేశ్వరరావు, నల్లగొండ వెంకన్న, దుగ్గిదేవర రాఘవరావు, చాపల రామకృష్ణ, కృష్ణయ్య, రాఘవరావు, రంగయ్య, దడిపల్లి కృష్ణయ్య, దాసరి కృష్ణారావు, రెడ్డి, రవి, రామారావు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

### ప్రభుత్వాలు చెప్పేది ఒకటి చేసేది మరొకటి..

### ..రైతుల్ని మోసం చేయడంలో బీజేపీ కాంగ్రెస్ రెండు దొందు దొందే



*.చింతకాని డిసెంబర్ 4 ప్రభాత వార్త....*

. రైతుల్ని మోసం చేయడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బిజెపి కాంగ్రెస్ దొందు దొందేనని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు అన్నారు... మండల కేంద్రము లో రాయల వీరయ్య భవనంలో ఏర్పాటు చేసిన మండల కమిటీ సమావేశనికి ఆయన ముఖ్య అతిథిగా హాజయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలను రైతులను మోసపు ముసుగులో మభ్యపెట్టి మాయమాటలు చెప్పటమే తంతుగా పెట్టుకొని ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి అమలు చేయకపోవడం దురదృష్టకరమన్నారు. అధికారం దక్కించుకోవడం కోసం అనేక నెరవేర్చలేని వాగ్దానాలు చేసి అధికారము వచ్చిన తర్వాత ప్రజలకు మాయమాటలు చెప్పి సంపద సృష్టిస్తున్నాం ...ప్రజలకు పంచుతాం... అని శంఖం ఊదుకుంటూ తిరుగుతున్నారని ఆయన దుయ్యబట్టారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేసి దేశానికి అన్నం పెట్టే రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా మాటలు తప్పిన ప్రభుత్వాలకు ఏ గతి పట్టిందో గతంలో మనమందరం చూశాంమని అన్నారు

### కలుపు మందు తాగి విద్యార్థి మృతి

*చంద్రుగొండ ప్రభాతవార్త*

తల్లిదండ్రులు హాస్టల్ కి వెళ్లి మంచిగా చదువుకోమని కొడుకును మందలించడంతో లావుడియా శంకు చరణ్ (17) అనే విద్యార్థి ఇంట్లో ఉన్న కలుపు మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన మండల పరిధిలో చోటుచేసుకుంది.. పోలీసులు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. చంద్రుగొండ మండలం బాల్య తండ గ్రామానికి చెందిన లావుడియా వీరన్న, జ్యోతి, దంపతుల పెద్ద కుమారుడు లావుడియా శంకు చరణ్, జూలూరుపాడు లోని ప్రభుత్వ హైస్కూల్ నందు పదవ తరగతి చదువుతున్నాడు. అదే గ్రామంలో ఉన్న ఎస్సీ హాస్టల్లో ఉంటూ విద్యను అభ్యసిస్తున్నాడు. గత నెల 27వ తేదీన నూతన సంవత్సరం వస్తుందని హాస్టల్ నుంచి ఇంటికి వచ్చాడు. ఇంటికి వచ్చిన కొడుకు వారం రోజులు అవుతున్న తిరిగి హాస్టల్ కు వెళ్లకపోవడంతో 3వ తేదీన తల్లిదండ్రులు, తాతయ్య, హాస్టల్ కి వెళ్లి చదువుకోవాలని మందలించారు. అనంతరం వారు వ్యవసాయ పనులకు



వెళ్లారు. కుటుంబ సభ్యులు మందలించారని మనస్థాపనతో ఇంట్లో ఉన్న కలుపు మందు తాగి తిరిగి హాస్టల్ కి వెళ్ళాడు. హాస్టల్ వద్దకు వెళ్ళగానే గేటు వద్ద స్పృహ కోల్పోయి కింద పడిపోయాడు. అది గమనించిన వాచ్ మెన్ వెంటనే విద్యార్థిని జూలూరుపాడు హాస్పిటల్ కి తరలించగా అప్పటికే పరిస్థితి విషమించడంతో కొత్తగూడెం లోని ఓ ప్రభుత్వాసుపత్రికి తరలించి చికిత్య అందించారు. అయినా కూడా విద్యార్థి పరిస్థితి మరింత విషమించడంతో ఖమ్మం తరలించి చికిత్స అందిస్తున్నారు. చికిత్స పొందుతున్న క్రమంలో 4వ తేదీన ఒంటిగంట సమయంలో విద్యార్థి మృతి చెందాడు. దీంతో కుటుంబ సభ్యులు ఒక్కసారిగా కన్నీరు మున్నీరుగా విలపించారు. విద్యార్థి తండ్రి వీరన్న, ఫిర్యాదు మేరకు చంద్రుగొండ ఎస్సై ఎస్ పాపయ్య కేసు నమోదు చేసుకుని విచారణ చేపట్టారు.

## కథా కవిత రచనా కార్యశాల పోటీలలో బాల భారతి విద్యార్థి ప్రతిభ

*తల్లాడ, జనవరి 04, ప్రభాతవార్త*

కొత్తగూడెం బాలోత్సవ్ చిల్డ్రన్ అసోసియేషన్ వారు శనివారం కొత్తగూడెంలో నిర్వహించిన కథా కవిత రచనా కార్యశాల పోటీలలో బాల భారతి విద్యాలయంకు చెందిన 9వ తరగతి విద్యార్థి సుధా అవినాష్ కవితా రచనలో జిల్లా ద్వితీయ స్థానాన్ని సాధించాడు. కవితా రచనలో ఇంతటి ప్రతిభ కనబరచిని విద్యార్థిని బాలభారతి విద్యాసంస్థల కరస్పాండెంట్ కోటగిరి ప్రవీణ్, కళాశాల ప్రిన్సిపాల్ తాళ్ళూరి రామారావు, ఏఓ శశాంక్, ఉపాధ్యాయినీ






# శ్రీఅభయాంజనేయస్వామి వారి దేవాలయ ట్రస్ట్‌బోర్డుకమిటీ ప్రమాణ స్వీకారం

**-చైర్మన్‌గా ప్రమాణస్వీకారం చేసిన డా.జీ.వీ.వీ.సుదర్శన్‌రావు**

**-శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు**

*భద్రాచలం, ప్రభాతవార్త :*

భద్రాచలం పట్టణంలోని ఫారెస్టు చెక్‌పోస్టు వద్ద గల శ్రీఅభయాంజనేయస్వామి వారి దేవాలయం ట్రస్ట్‌బోర్డు కమిటీ ఖరారైంది. చైర్మన్‌గా పట్టణ ప్రముఖ వైద్యుడు డా.జీ.వీ.వీ.సుదర్శన్‌రావు ప్రమాణస్వీకారం చేశారు. ఈ ప్రమాణ స్వీకార మహోత్సవానికి భద్రాచలం శాసనసభ్యుడు డా.తెల్లం వెంకట్రావు, ప్రముఖ వైద్యుడు మరియు ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా కో.ఆర్డినేటర్ డా.ఎస్.ఎల్.కాంతారావులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అదేవిధంగా ట్రస్ట్ బోర్డ్ డైరెక్టర్లుగా చుక్కా సుధాకర్, చేగొండి శ్రీనివాస్, చుక్కా సతీష్ కుమార్, బచ్చు సాగర్, పరిసె



రాఘవరావు, ముత్యాల వెంకటరమణలు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ ... చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేసిన ప్రముఖ వైద్యుడు డా.జీ.వీ.వీ.సుదర్శన్‌రావు పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా గల జయభారతి ఆసుపత్రిని నెలకొల్పి మన్యం వాసులకు మెరుగైన వైద్యసేవలు అందిస్తున్నారని, భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించే వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాలలో భాగంగా ప్రతి యేడు తమ ఆసుపత్రి ఆధ్వర్యంలో రాపత్తు సేవను సైతం నిర్వహిస్తూ తన ఆధ్యాత్మికతను, రామభక్తిని చాటుకుంటూ వస్తున్నారని కొనియాడారు. అటువంటి వ్యక్తికి శ్రీఅభయాంజనేయస్వామి వారి దేవాలయ చైర్మన్ పదవి వరించడం సమంజసమేనని అభిప్రాయపడ్డారు. వైద్యరంగంలో తన మార్క్‌ను చూపిస్తూ మచ్చలేని వైద్యుడిగా కీర్తి పొందినట్లుగానే దేవాలయ చైర్మన్‌గా చక్కని సేవలందిస్తారని, దేవాలయ పురోగతికి మరింత పాటుపడతారని ఆకాంక్షించారు. డా.జీ.వీ.వీ.సుదర్శన్‌కు దక్కిన సముచిత స్థానం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో డా.సుదర్శన్‌రావు సతీమణి డా.జయభారతి, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, పలువురు వైద్యులు పాల్గొన్నారు.

# సమాజాభివృద్ధికి జర్నలిస్టుల పాత్ర కీలకం

**-ప్రెస్ క్లబ్ ఆఫ్ భద్రాచలం క్యాలెండర్ ఆవిష్కరణ**

**-ఆవిష్కరించిన పొదెం వీరయ్య,డా.తెల్లం వెంకట్రావు**

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*



సమాజాభివృద్ధికి జర్నలిస్టుల పాత్ర కీలకమని రాష్ట్ర అటవీ అభివృద్ధి శాఖ కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య, భద్రాచలం ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావులు ఉద్ఘాటించారు. శనివారం ప్రెస్‌క్లబ్ ఆఫ్ భద్రాచలం భద్రాచలం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ... ప్రజల



సమస్యలను వెలుగులోకి తీసుకుని వస్తూ సమస్యల పరిష్కారానికై కృషి చేయడానికి అలుపెరగని పోరాటం చేసేది జర్నలిస్టులేనని కొనియాడారు. అటువంటి జర్నలిస్టులకు ప్రజా ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు. ప్రజా ప్రభుత్వంలో జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని, డబుల్‌బెడ్‌రూంలు, తదితర పథకాలు వచ్చేందుకు తమ వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. 2025 ప్రెస్‌క్లబ్ ఆఫ్ భద్రాచలం క్యాలెండర్‌ను ఆవిష్కరించడం సంతోషంగా ఉందని, ఈ సంవత్సరంలో జర్నలిస్టులందరూ సుఖసంతోషాలతో ఉంటూ ప్రజల సమస్య పరిష్కారానికి మరింత కృషి చేసి వారి మన్ననలను పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ఆఫ్ భద్రాచలం అధ్యక్షులు బీ.వీ.రమణారెడ్డి, ఉపాధ్యక్షులు సోముల గిరిప్రసాద్, కోశాధికారి వై.దుర్గాప్రసాద్‌రెడ్డి, కార్యవర్గ సభ్యులు యర్రంశెట్టి కృష్ణ, సొల్లేటి శ్రీశ్రీ, రాజా కిరణ్, భూక్య రంజిత్, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి సీతక్క హామీతో సీఆర్‌టీల సమ్మె విరమణ

**-మంత్రి సీతక్కకు, ఐటిడిఏ పీవోకు ధన్యవాదాలు తెలిపిన సీఆర్‌టీలు**

*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :*



గిరిజన సంక్షేమ శాఖ లో ఆశ్రమ పాఠశాలల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ రెసిడెన్షియల్ టీచర్లు (సీఆర్‌టీ) సమ్మె విరమించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా 278 మంది 15 రోజు నిరవధిక సమ్మె చేసి సమ్మెను తాత్కాలికంగా వాయిదా వేస్తూ సీఆర్‌టీల సమస్యలను పరిష్కరిస్తామని మంత్రి సీతక్క హామీ ఇవ్వడంతో శనివారం నుంచి విధుల్లో చేరారు. ఉద్యోగ క్రమబద్ధీకరణ, మినిమం టైంస్కేలు మినహా మిగతా డిమాండ్లకు ప్రభుత్వం సానుకూలంగా స్పందించిందని వెల్లడించారు. శుక్రవారం సంఘం ప్రతినిధులు జిల్లా నుండి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు పి.శ్రీనివాస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోత్ రవికుమార్‌మంత్రి సీతక్కతో చర్చలో పాల్గొన్నారు. ప్రతినెలా 5వ తేదీలోగా వేతనాలు, మహిళా టీచర్లకు 180 రోజుల ప్రసూతి సెలవులు, డెత్ బెనిఫిట్ మంజూరు చేస్తామని మంత్రి హామీ ఇచ్చారన్నారు. సీఆర్‌టీల కొనసాగింపు దస్త్రంపై ఇప్పటికే సీఎం సంతకం చేశారని, త్వరలోనే ఆదేశాలు జారీ చేస్తామన్నారు. సమస్యల పరిష్కారానికి చొరవ తీసుకున్న మంత్రి సీతక్క, గిరిజన సంక్షేమశాఖ అధికారులకు ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలల కాంట్రాక్ట్ రెసిడెన్షియల్ టీచర్ల సంఘం వారికి జిల్లా అధ్యక్షులు పి .శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి గూగులోత్ రవికుమార్ ధన్యవాదాలు తెలిపారు.

# గిరిజన సంస్కృతి, సాంప్రదాయాలు ఉట్టిపడేలా రివర్‌ఫెస్టివల్

**-దుమ్ముగూడెం మండలంలోని బొజ్జిగుప్పపాతనారాయణరావుపేట గ్రామాల్లో టూరిజం ఏర్పాట్లపై పరిశీలించిన జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

రానున్న ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా గిరిజన సంస్కృతి, సాంప్రదాయాలు ఉట్టిపడేలా రివర్‌ఫెస్టివల్‌ను నిర్వహిస్తున్నట్లు భద్రాద్రికొత్తగూడెం జిల్లా జితేష్ వీ.పాటిల్ తెలిపారు. దుమ్ముగూడెం మండలంలోని ప్రత్యేక పర్యాటక ప్రాంతంగా రూపుదిద్దుకుంటున్న బొజ్జిగుప్ప, పాతనారాయణరావుపేట గ్రామాలను శనివారం సాయంత్రం స్థానిక ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావుతో కలిసి జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆ ప్రాంతాన్ని గిరిజన సంస్కృతి సంప్రదాయాలు, వారి జీవనశైలి, ఇతర దేశాలకు, ఇతర ప్రాంతాలకు తెలిసే విధంగా ప్రత్యేక పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఆ ప్రాంతంలో పర్యాటక రంగానికి ముస్తాబు చేస్తున్న పరిసరాలను ఆయన సందర్శించి పరిశీలించారు. ఈ నెల 9,10 తేదీలలో జరిగే ముక్కోటి ఏకాదశి పర్వదినం, స్వామి వారి తెప్పోత్సవం, ఉత్తరద్వార దర్శనానికి భద్రాచలం వచ్చే భక్తులు ఈ ప్రాంతానికి వచ్చి ఇక్కడ గిరిజన సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు, గిరిజనుల పాతకాలపు కట్టడాలు, వారి జీవన శైలిని భాగ్యప్రపంచానికి తెలియజేయడానికి రివర్‌ఫెస్టివల్ ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఇది ఆరంభం మాత్రమేనని, భవిష్యత్తులో ఆదివాసీ గిరిజన సంస్కృతిని, ఇతర దేశాల్లో ప్రాచుర్యం పొందేలా ఈ ప్రాంతాన్ని పర్యటక రంగంగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఈ నెల 9వ తేదీన ప్రత్యేకంగా హైద్రాబాద్ నుంచి ఒక బృందాన్ని రప్పిస్తున్నామని, భద్రాచలంలోని జరిగే గిరిజన సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించి, మరుసటి రోజు బొజ్జిగుప్ప గ్రామాన్ని వారు సందర్శిస్తారని, అనంతరం కిన్నెరసాని, బెండలపాడును సందర్శించి అక్కడ కళాకృతులు, జీవన శైలిని పరిశీలించి పర్యాటక కేంద్రాలను వీటి ప్రత్యేకతలను వీడియో షూట్ చేసి బాహ్యా ప్రపంచానికి తెలిసే విధంగా విస్తృత ప్రచారం చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో డీఆర్‌డీవో విద్యచందన, దుమ్ముగూడెం తహసిల్దార్ మామిడి అశోక్‌కుమార్, గిర్దావర్ కల్లూరి వెంకటేశ్వరరావు, పలువురు రెవెన్యూ, ఐకేపీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# నూతన ఏఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన టీఎన్‌జీవోస్

*భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :*



టిఎన్జీవోస్ ప్రెసిడెంట్ డేక్కా నరసింహారావు, జనరల్ సెక్రెటరీ గగ్గూరి బాలకృష్ణ ఆధ్వర్యంలో నూతనంగా అడిషనల్ సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ భద్రాచలం నందు పదవి బాధ్యతలు స్వీకరించిన విక్రాంత్ కుమార్ సింగ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్క అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఎందరో భద్రాచలం నందు ప్రాథమికంగా ఉద్యోగం పొంది నేడు కేంద్ర స్థాయిలో మహోన్నతమైన అధికారులుగా తమ అధికారాలను నిర్వహిస్తున్నారని, భద్రాచలం రాముల వారి సన్నిధిలో ఉద్యోగం చేయటం పూర్వజన్మ సుకృతం అని, విక్రాంత్‌కుమార్ సింగ్ ఆ విధిని సమర్థవంతంగా నిర్వహించగలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో ఉద్యోగం చేయటం తన అదృష్టంగా భావిస్తున్నానని, అటు ప్రజలకి ఇటు ఉద్యోగస్తులకు అందుబాటులో ఉంటూ శాంతి భద్రతలు కాపాడతానని హామీ ఇచ్చారు. టిఎన్జీవోస్ కార్యవర్గానికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రెజరర్ పడిగ నరసింహారావు, అపర్ణ నాలుగ తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు, సాదిక్ పాషా, బాలకృష్ణ, వెంకటరమణ, అంజిబాబు, హరి తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతా నియమాలపై విద్యార్ధినిలకు అవగాహన

*భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :*

భద్రాచలం రవాణా శాఖ యూనిట్ కార్యాలయం ఆద్వర్యంలో జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలు2025 సందర్భంగా ఎంవీఐ సంగం వెంకట పుల్లయ్య ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ప్రదానోపాధ్యాయురాలు రమ సమక్షంలో ఇంపాక్ట్ సంస్థ మోటివేషనల్ స్పీకర్ జవ్వాది వేంకటేశ్వర బాబుచే విద్యార్ధినులకు రోడ్డు ప్రయాణ భద్రత మీద అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా రమ మాట్లాడుతూ.. ప్రమాద రహిత భారతదేశంగా తీర్చిదిద్దడానికి ఇంటి నుంచి బయటకు వెళ్ళేది, క్షేమంగా మళ్ళీ ఇంటికి తిరిగి రావడానికేనని మరువకండని, రోడ్డు ప్రమాదం అనేది దేవుడిచ్చిన పాపం కాదు, మానవుడు చేసుకున్న పాపం అని తెలియ జేశారు. విధ్యార్ధినులు నేర్చుకున్న విషయాలను ఆచరిస్తూ, ఇంటిలో బందువులకు, మిత్రులకు తెలియజేయాలని సూచించారు.ఈ అవగాహన కార్యక్రమంలో సుమారు 200 మంది విధ్యార్ధినులు, ఉపాధ్యాయినిలు పాల్గొన్నారు.

## ప్రపంచ అంధులకు జ్ఞాన కవాటాలను ప్రసాదించిన మహనీయుడు లూయిస్ బ్రెయిలీ



కొత్తగూడెం టౌన్, జనవరి 4 - ప్రభాతవార్త:

టి.వి.పి.ఎస్ ఆధ్వర్యంలో అంధుల లిపి నిర్మాత లూయీ బ్రెయిలీ 225వ జయంతి వేడుకలుఘనంగా నిర్వహించారు. శనివారం స్థానిక పోస్ట్ ఆఫీస్ సమీపాన ఉన్న నూతన సంఘ కార్యాలయంలో మొదట కేక్ కట్ చేసి జయంతి వేడుకలు నిర్వహించారు. అనంతరం సంఘ వ్యవస్థాపక అధ్యక్షులు సతీష్ గుండుపునేని మాట్లాడుతూ... లూయిస్ బ్రెయిలీ 1809 జనవరి 4 న పారిస్ దగ్గరలోని క్రూవే గ్రామంలో జన్మించాడని, అతని తల్లిదండ్రులు మోనిక్ బ్రెయిలీ, సైమన్ రెనె బ్రెయిలీ. బాల్యంలో ప్రమాదవశాత్తు రెండు కళ్ళను కోల్పోయి తన 4వ ఏట పూర్తిగా గుడ్డి వాడయ్యాడన్నారు. అప్పటికి అమలులో ఉన్న 'లైన్ టైపు" పద్ధతిలో చదువుకుని 17 సంవత్సరాల వయస్సులోనే అదే స్కూలులో ప్రొఫెసరుగా నియమించబడ్డాడు. పగలు విద్యార్థులకు బోధిస్తూ, రాత్రులు అంధులు తేలికగా చదవగలిగే, రాయగలిగే లిపి తయారీకై కృషిచేసాడన్నారు. లూయిస్ బ్రెయిలీ కృషి ఫలితమే నేడు అందులు సైతం ఐ.ఏ.ఎస్ లుగా, సుప్రీంకోర్టు జడ్జిగా , కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులుగా అత్యున్నత సేవలందిస్తున్నారన్నారు. ఆయన ప్రపంచ అంధులకు జ్ఞాన కవాటాలను ప్రసాదించిన మహనీయుడు లూయీ బ్రెయిలీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగ ఉద్యోగ సంఘాల జిల్లా అధ్యక్షులు మాలోత్ జగ్గు దాస్, జిల్లా దివ్యాంగ ఉద్యోగ సంఘాల బాధ్యులు రమణయ్య, ఉపేంద్రమ్మ, టి వి పి ఎస్ ప్రధాన కార్యదర్శి మేడి ప్రవీణ్ కుమార్, కాటి నాగేశ్వరరావు, అబ్దుల్ నయీమ్, సాయిబాబా, రాజయ్య, రమేష్,చాంద్‌పాషా, గోవర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తున్నా
### - ఎమ్మెల్యే కూనంనేని సమక్షంలో చేరికలు



కొత్తగూడెం/సుజాతనగర్, జనవరి 4 - ప్రభాతవార్త:

జిల్లాలోని కొత్తగూడెం నియోజకవర్గ అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తున్నామని నియోజకవర్గ ఎమ్మెల్యే, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. శనివారం ఎమ్మెల్యే సమక్షంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా సారథ్యంలో సుజాతనగర్ మండల పార్టీ ఆధ్వర్యంలో బేతంపూడి మాజీ ఎంపీటీసీ సభ్యులు బాణోత్ సక్రం



నాయక్,పుల్సింగ్,వార్డు మెంబర్లు వంకుడోత్ శాంతి, కుస్సోత్ శాంతి, బానోత్ సుభద్ర, ధారావత్ బద్రు, మాజీ విద్యా కమిటీ చైర్మన్ కిషన్,ధరవత్ వీరన్న, కిరణ్,తో పాటు, బేతంపూడి నాణ్యతండ గ్రామాలు చెందిన చెందిన 50 కుటుంబాలు భారత కమ్యూనిస్ట్ పార్టీ సిపిఐ లో చేరడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారిని సాదరంగా పార్టీలోకి ఎమ్మెల్యే ఆహ్వానించి వారికి కండువాలు కప్పారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మున్సిపల్ కౌన్సిలర్స్ కంచర్ల జమలయ్య, పిడుగు శ్రీనివాస్, ధర్మరాజు, యూసఫ్, సుజాతనగర్ మండల పార్టీ నాయకులు సిపిఐ మండల కార్యదర్శి భూక్యా దశ్రు, జక్కుల రాములు, కుమారి హనుమంతరావు, కుమారి కృష్ణ, తాళ్లూరి పాపారావు, తాళ్లూరి ధర్మారావు, మాజీ ఎంపిటిసి సభ్యులు గణేష్, బొడ్డు కేశవులు, కోమటిపల్లి రాజేష్, భూక్యా శ్రీనివాస్, భాగం కృష్ణ, బోడా రమేష్,అజ్మీరా కళ్యాణ్,పాల్గొన్నారు

## జాతీయ స్కూల్ గేమ్స్‌కి కొత్తగూడెం క్రీడాకారులు

కొత్తగూడెం టౌన్, జనవరి 4 - ప్రభాతవార్త:




ఈ నెల 5 నుంచి 11వ తేదీ వరకు జార్ఖండ్ రాష్ట్రం రాంచీలో జరిగే 68వ జాతీయ స్కూల్ గేమ్స్‌కి కొత్తగూడెం క్రీడాకారులు ఎంపికయ్యారు. అండర్ 19 బాలుర, బాలికల జట్టు పాల్గొననున్నారు. జే. వరుణ్ 400 మీటర్లు, ఆశశ్రీ 5 కిలోమీటర్ల వాకింగ్ రేస్, బి.పల్లవి హేమర్ త్రో విభాగాల్లో పాల్గొననున్నారు. జాతీయ స్థాయిలో పాల్గొనే క్రీడాకారులను ఎస్‌జీఎఫ్ జిల్లా సెక్రటరీ వాసిరెడ్డి నరేష్, న్యూ స్టార్స్ అథ్లెటిక్స్ క్లబ్ కో ఆర్డినేటర్ అమిత్‌కుమార్, జాతీయ అథ్లెటిక్స్ క్రీడాకారు - చుంచుపల్లి మండల సీపీఐ పార్టీ కౌన్సిల్ మెంబర్ ఎండీ బాబ్జి, అంతర్జాతీయ క్రీడాకారుడు, జిల్లా అథ్లెటిక్స్ కోచ్ ఎం.నరేష్, న్యూ స్టార్స్ అథ్లెటిక్స్ కోచ్ సుష్మాబాయ్ క్రీడాకారులను అభినందించారు.

## ఐఎన్‌టీయూసీ ఫలితమే క్యాజువల్ లీవ్స్ మంజూరు



రుద్రంపూర్, జనవరి 4 - ప్రభాతవార్త:

నూతనంగా రిక్రూట్ అయిన జూనియర్ అసిస్టెంట్‌లకు 2023 సంవత్సరానికి 11 క్యాజువల్ లీవ్స్ మంజూరు చేయటం కోసం కృషి చేసిన ఐ ఎన్ టి యు సి కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ కు జూనియర్ అసిస్టెంట్స్ కృతజ్ఞతలు తెలిపారు. కొత్తగూడెం ఏరియా జిఎం ఆఫీస్ ఫిట్ సెక్రటరీ సాగర్ ఆధ్వర్యంలో ఐ ఎన్ టి యుసి కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ ను సన్మానించడం జరిగింది. సింగరేణి లో నోటిఫికేషన్ 02/2022 ద్వారా రిక్రూట్ కాబడిన 176 జూనియర్ అసిస్టెంట్ లు డిసెంబర్ 18, 2023 న విధులలో చేరితే కొన్ని కారణాల వల్ల వారి విది నిర్వహణ తాత్కాలికంగా ఆపి మరల వారిని 05 ఫిబ్రవరి 2024 విధులను పునఃప్రారంభించగా వీరికి 15 సిక్ లీవ్లు అదే నెలలో జమ కాగా వారికి రావాల్సిన 11 సీఎల్ జమకాలేదు. ఇట్టి విషయం తెలిసిన వెంటనే యాజమాన్యంతో మాట్లాడి వారికి రావాల్సిన 11 సీఎల్ లను ఇప్పించడం జరిగింది. ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్, డైరెక్టర్ పా వెంకటేశ్వర్ రెడ్డి, జిఎం శాలెం రాజు, జిఎం పర్సనల్ కవిత నాయుడు, వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, కార్పొరేట్ , ఏరియా పర్సనల్ సిబ్బందికి ప్రతి ఒక్కరికి, కొత్తగూడెం ఏరియా లో ఉన్నటువంటి జూనియర్ అసిస్టెన్స్, జిఎం ఆఫీస్ పిట్ సెక్రటరీ సాగర్ కృతజ్ఞతలు తెలియజేశారు.

## 'గండ్రబంధం'కు పరుగులు తీసిన అధికారులు...
### - గ్రామంలో మౌలిక వసతుల కల్పన కోసం పర్యటన
### - కలెక్టర్ ఆదేశాలతో కదిలిన యంత్రాంగం

లక్ష్మీదేవిపల్లి, జనవరి 4 - ప్రభాతవార్త:

జిల్లా కేంద్రంగా దినదినాభివృద్ధి చెందుతున్న కొత్తగూడెంకు అతి చేరువలో ఉన్న లక్ష్మీదేవిపల్లి మండలం గండ్రబంధం మారుమూల గ్రామం



ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదు. అక్కడి ప్రజలు దుర్భర జీవనం గడుతువున్నారు. సరైన రోడ్లు, వసతులు లేక నానా అవస్తలు పడుతున్నారు. ఈ విషయాన్ని స్వయంగా జిల్లా కలెక్టర్ పరిశీలించారు. వారి జీవన స్థితిగతులను తెలుసుకొని చలించారు. ఎలాగైనా సరే ఆ గ్రామాన్ని అబివృద్ధి చేయాలని పూనుకున్నారు. దీంతో అధికారులంతా కలెక్టర్ ఆదేశాలతో కొత్త చింతకుంట పంచాయతీ గండ్రబంధం గ్రామానికి పరుగులు తీశారు. అక్కడి ప్రజలతో కలిసి గ్రామంలో విస్తృతంగా తిరిగారు. ఎక్కడ ఎలాంటి మౌలిక వసతులు కల్పించాలని, ప్రజల జీవన విధానం, వారు ఏయే వృత్తులు చేస్తున్నారనే విషయాలపై ఆరా తీశారు. గ్రామంలో కూర్చొని ప్రజలతో మాట్లాడారు. వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈవో చంద్రశేఖర్, ఎంపీడీవో, ఎంపీవో, ఏఈ, పీఆర్, ఏఈ ఎలక్ట్రికల్, ఆర్ఐ పంచాయతీరాజ్, కార్యదర్శి, ఉపాధిహామీ ఈసీ, టీఏ, ఎఫ్ఏలు పాల్గొన్నారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

## భజన మందిరం రామాలయంలో ధనుర్మాస వ్రతం





పాల్వంచ టౌన్, జనవరి 4 - ప్రభాతవార్త:

పాల్వంచ పట్టణంలో శ్రీ రామాలయ భజన మందిరంలో ధనుర్మాస వ్రతంలో భాగంగా 20వ పాశురం(ముత్తు మావ అమరర్కు) 33 కోట్ల దేవతలకు రక్షణ కల్పిస్తూ వీటిని పురస్కరించుకొని జరుగుతున్న పూజలలో భాగంగా దర్పణంలో స్వామిని దర్శించి వింజామరలు వీస్తూ అట్ ఫట్ సేవలు చేశారు. ఆలయ వేద పండితులు వంశీ ఆధ్వర్యంలో ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో పూజలకు వచ్చిన భక్తులకు ఏ లోటు లేకుండా తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తిరుప్పావై మహిళా కమిటీ సభ్యులు ప్రతిరోజు తెల్లవారుజామున వచ్చి స్వామివారి దర్శనం చేసుకుని తీర్థప్రసాదాలు తీసుకొని వెళుతున్నారు. ఈ కార్యక్రమంలో పెండ్యాల రోజ్యలక్ష్మీ, చలవాది రాజ్యలక్ష్మీ, చిరునోముల బిందు, శ్రీలక్ష్మీ, గుబ్బల దుర్గ తాటికొండ స్వప్న, కొప్పరపు సౌజన్య, తాటిపల్లి దీప్తి, విశ్వాంబరి, శ్యామల, కంటాల భారతి, ఇందిరా, కొప్పరపు నాగ, బచ్చు విజయ, కొత్త గుండ్ల తేజ తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్పదీక్షాపరులకు అన్న సంతర్పణ ఎంతో ఘనమైనది





పాల్వంచ టౌన్, జనవరి 4 - ప్రభాతవార్త:

నియమ నిష్టలతో అయ్యప్ప మాల ధరించిన దీక్షాపరులకు చేస్తున్న అన్న సంతర్పణ ఎంతో ఘనమైనదని రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. అయ్యప్పదీక్షా సమయంలో గత రెండు నెలలుగా పాల్వంచ అయ్యప్పస్వామి దేవాలయం కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదానం కార్యక్రమాన్ని శనివారంతో విరమించారు. శనివారం అన్నదానసత్రంలో అయ్యప్పస్వామికి దేవాలయం పూజారి మాధవన్ నంబూద్రి ప్రత్యేక పూజలు చేశారు. స్వాములతో పాటు భక్తులకు అన్న సంతర్పణ చేశారు.ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ... అయ్యప్పస్వామి దీక్ష ఎంతో పవిత్రమైనదన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ కాంట్రాక్టర్ శాఖమూరి సాయిబాబు, దేవాలయం ట్రస్ట్ కమిటీ సభ్యులు మేడిద సంతోష్ గౌడ్, బందెల శ్రీనివాస్, కనగాల రాంబాబు, మిరియాల కమలాకర్, కమిటీ సభ్యులు గుడివాడ సత్యం, విశి చారి, తీవి చారి, బోగేని శ్రీను, నాగభూషణం, భట్టు మంజుల, పట్టణ ప్రముఖులు కోండం వెంకన్న, అరుణ్ రెడ్డి, వెంకటేశ్వర్లు, సాయి, తదితరులు పాల్గొన్నారు



## మున్సిపాలిటీ పనుల్లో నాణ్యతకు తిలోదకాలు




పాల్వంచ టౌన్, జనవరి 4 - ప్రభాతవార్త: పాల్వంచ, కొత్తగూడెం మున్సిపాలిటీల్లో జరుగుతున్న పనుల్లో నాణ్యతను పాటించడం లేదని బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ ఆరోపించారు. శనివారం పార్టీ పట్టణ కార్యాలయంలో జరిగిన నియోజకవర్గ సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల మున్సిపాలిటీల్లో నిర్వహిస్తున్న టెండర్లలో కాంట్రాక్టర్లు 30 శాతానికి పైగా లేసులు వేసి పనులు దక్కించుకుంటూ... పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించడం లేదని గతంలో రోడ్లు వేస్తే 5 సంవత్సరాలకు పైగా మంచిగా వుండేవని కానీ ఇటీవల నిర్మిస్తున్న రోడ్లు 6 నెలలు కూడా గడవక ముందే రోడ్ల పైన లేయర్ కొట్టుకుపోయి కంకర కనిపిస్తున్నదని అయినా అధికారులు రాజకీయ నాయకుల ఒత్తిళ్లతో, మామూళ్లకు అలవాటు పడి చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని ఇది సరైంది కాదన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గంధం మల్లికార్జున్ రావు, వినుకొండ రంజిత్, తాటిపాముల హరికృష్ణ, ధనుంజయ్, పూనెం మురళి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు, ప్రభుత్వానికి వారధి...

### - నిరంతరం ప్రజా సమస్యలపై ప్రత్యేక కథనాలు
### - వార్తా దినపత్రిక కథనాలు అభినందనీయం
### - క్యాలెండర్ ఆవిష్కరణలో కలెక్టర్ జితేష్ వి పాటిల్



కొత్తగూడెం, జనవరి 4 - ప్రభాతవార్త: వార్తా ప్రతిక ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తోందని, నిరంతరం ప్రజా సమస్యలపై ప్రత్యేక కథనాలను ప్రచురిస్తూ అందరి మన్ననలు అందుకుంటోందని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. 2025 నూతన సంవత్సరం వార్తా పత్రిక క్యాలెండర్‌ను స్థానిక ఐడీవోసీలో కలెక్టర్ చేతుల మీదుగా శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వార్తా పత్రిక విలేఖరులకు, యాజమాన్యానికి ఆయన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. వార్తా జిల్లా స్టాఫ్ రిపోర్టర్ శంకర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ... నిరంతరం వార్తా సేకరణలో నిమగ్నమవుతున్న జర్నలిస్టులను అభినందించారు. ప్రత్యేక కథనాలతో పాటు వాస్తవిక కథనాలను ప్రచురించడం అభినందనీయమని, మారుమూల గ్రామాల్లో ప్రజల పరిస్థితులను తెలుసుకొని వాటి పరిష్కారానికి కథనాలు రాస్తూ అధికారులకు తెలియజేయడంతో పాటు ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిలా ఉంటోందన్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో మరింత ముందుకు సాగాలని, ముున్ముందు ఇంకా మంచిమంచి కథనాలు రాయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్తా విలేఖరులు పెండ్యాల భాస్కర్, సీహెచ్ ప్రతాప్, శేఖర్, వలీ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ బహిష్కృత నేత నుండి జర్నలిస్టుకు బెదిరింపులు

బయ్యారం,జనవరి4,ప్రభాతవార్త: మండలంలోని బాలాజీపేట కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు కోడి శ్రీనివాస్ ఆ శాఖకు సంబందించిన బత్తిని రామ్మూర్తి పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నాడని అతని పార్టీ నుండి బహిష్కరిస్తున్నట్లు ప్రకటించారు. ఈ వార్త రాసినందున మహబూబాబాద్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ వినయ్‌ను బహిష్కృత నేత బెదిరింపులకు పాల్పడుతున్నాడు. అసభ్యకరమైన పదజాలంతో దూషిస్తూ వృత్తిని అవమానిస్తున్నాడని స్థానిక పోలీస్ స్టేషన్‌లో వినయ్ పిర్యాదు చేశారు. గ్రామశాఖ అధ్యక్షుడు బహి రంగ ప్రకటన ద్వారా జర్నలిస్టులకు సమాచారం తెలుపడంతో జర్నలిస్ట్‌గా తన విధి నిర్వర్తించానని చెప్పినా వినకుండా తనను దూషించాడని ఆవేదన వ్యక్తం చేశాడు. సోషల్ మీడియాలో వార్తలు పెడుతున్నావు, నా గురించి వార్తలు రాస్తావా అని బెదిరించడంపై తోటి జర్నలిస్టులు ఆ నాయకునిపై మండిపడ్డారు.

## డ్రైనేజీ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి...

### - జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



కొత్తగూడెం, జనవరి 4 - ప్రభాతవార్త: కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రిలో క్యాజువాలిటీలో నిర్మిస్తున్న డ్రైనేజీ పనులు త్వరితగతన పూర్తి చేయాలని ఆర్ అండ్ బి అధికారులను జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆదేశించారు. శనివారం కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రి లో పురోగతిలో ఉన్న పనులను జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ పరిశీలించారు. ఆసుపత్రిలో ఇప్పటికే ఐదు డయాలసిస్ యూనిట్లు ఉన్నవని, అదనంగా ఆసుపత్రికి కేటాయించిన ఐదు డయాలసిస్ యూనిట్లు ఏర్పాటు చేయడానికి వార్డును కలెక్టర్ పరిశీలించారు. ప్రస్తుతం ఉన్న డయాలసిస్ వార్డులో తగినంత ప్రదేశం లేనందు వలన క్యాజువాలిటీలో డయాలసిస్ వార్డును ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా క్యాజువాలిటీలో చేపడుతున్న డ్రైనేజీ నిర్మాణ పనులను త్వరితగతిని పూర్తి చేసి ఆ రూమ్ లో డయాలసిస్ యూనిట్లను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఆసుపత్రిలో ఇంకా ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అధికారులను మరియు సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సహాయం అందించాలని, సిబ్బంది ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ఎంఒ డాక్టర్ రమేష్, ఆర్అండ్‌బి అధికారులు, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమశాఖ ఆధ్వర్యంలో లూయి బ్రెయిలీ జయంతి



కొత్తగూడెం, జనవరి 4 - ప్రభాతవార్త: మహిళ, శిశు, వికలాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో లూయి బ్రెయిలీ 216 వ జయంతి వేడుకలను స్థానిక జిల్లా సంక్షేమ శాఖ అధికారి కార్యాలయం నందు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా సంక్షేమ అధికారి స్వర్ణలత లెనీనా పాల్గొన్నారు. ఈ సందర్భంగా లుయిస్ బ్రెయిలీని స్మరించుకుంటూ ఆయన అంధులకు అందించిన సేవను కొనియాడడం జరిగింది. ముఖ్యంగా అంధుల కొరకు లిపిని కనుగొని ఆదర్శంగా నిలవడం జరిగిందని, ఆయన చేసిన సేవలకు లూయిస్ బ్రెయిలీ పుట్టినరోజును బ్రెయిలీ డే గా జరుపుకోవడం జరుగుతుందన్నారు. బాల్యంలో ప్రమాద వశాత్తు రెండు కళ్ళను కోల్పోయి తన 4వ ఏట పూర్తిగా గుడ్డి వాడయ్యాడు. మన భారతదేశం బ్రెయిలీ గౌరవార్థం 2 రూపాయల నాణాన్ని అతని బొమ్మతో విడుదల చేసింది . అంధులకు విద్యాదానం చేసిన మహనీయుడు బ్రెయిలీ చిరస్మరణీయుడు. అతడు తన 43 వ ఏట మరణించాడు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరూ లూయిస్ బ్రెయిలీని స్మరించుకుంటూ ఆయన గొప్పతనాన్ని తెలపడం జరిగింది ముఖ్యంగా బ్రెయిలీ అందించిన లిపి ద్వారా ఎంతో మంది అంధులు వివిధ రంగాలలో ప్రతిభ చూపించి ఆదర్శవంతులుగా తీర్చిదిద్దబడ్డారు మరియు స్థిర పడ్డారని కొనియాడారు . అనంతరం అంధులతో కలిసి కేకు కట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బ్లైండ్ అసోసియేషన్ సభ్యులు నరేందర్, బాలకృష్ణ, రమణయ్య, కిరణ్, ఉపేంద్ర, బిందు, అంధులు , జిల్లా సంక్షేమ కార్యాలయ సిబ్బంది, సఖి స్టాఫ్, హబ్ స్టాఫ్ పాల్గొన్నారు.

## సావిత్రిబాయి పూలే రాష్ట్రస్థాయి అవార్డు గ్రహీత స్వప్న

మరిపెడ,జనవరి4,ప్రభాతవార్త: మున్సిపాలిటి పరిధిలోని మరిపెడ ఉన్నత పాఠశాలలో భౌతికశాస్త్ర ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న బొమ్మెర స్వప్నకు సావిత్రిబాయి పూలే రాష్ట్రస్థాయి అవార్డు వరించింది. హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో మెడల్‌తో పాటు సర్టిఫికెట్ అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా శనివారం పాఠశాల అధ్యాపక బృందం, సెక్రటరీ బయగాని రామ్మోహన్, నెహ్రు, ప్రకాష్, శౌరి, రమేష్‌రెడ్డి, ప్రసాదరావు, సారయ్య, జహిదాబేగం, సురేష్, అనిత, సుధ, మంజుల పాల్గొన్నారు.




### పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మిదేవిపల్లి, చంద్రుగొండ

## మహిళా ఉద్యోగులకు రెస్ట్ రూమ్స్ ఏర్పాటు చేయాలి



రుద్రంపూర్, జనవరి 4 - ప్రభాతవార్త: సింగరేణి నిర్వహించిన ఎక్స్ టర్నల్ రిక్రూట్మెంట్ లో సెలెక్ట్ అయిన మహిళా అండర్ మేనేజర్ ట్రైనీలు, జె ఎం ఈ టి ట్రైనీలు, ఈఅండ్ఎం సూపర్ వైజర్లు, టెక్నీషియన్స్ సుమారు 15మంది మహిళా ఉద్యోగులు పీవీకే 5మైన్ నందు విధుల్లో చేరినారు. వారికి అన్ని సౌకర్యాలతో కూడిన రెస్ట్ రూమ్స్ ఏర్పాటు చేసి, వారికి ఎలాంటి అసౌకర్యం లేకుండా చూడాలని, ఐఎన్‌టీయుసి వైస్ ప్రెసిడెంట్ రజాక్ ఆధ్వర్యంలో మైన్ మేనేజర్ శ్యామ్ ప్రసాద్‌కు సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్, ఐ ఎన్ టీ యు సి తరపున వినతి పత్రాన్ని అందించారు. దీనిపై స్పందించిన మేనేజర్ త్వరలో ఉన్నత అధికారుల దృష్టికి తీసుకు వెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎండీ రజాక్ వైస్ ప్రెసిడెంట్, సైమన్ బ్రాంచి సెక్రటరి,చిలక రాజయ్య, కనకారావు, సాయి ప్రసాద్, వల్లాలసంబమూర్తి, బాలు, బోరింగ్ శంకర్, శంకర్, సంపత్, ప్రభాకర్, శ్రీకాంత్, నాగేశ్వరావు, హరియా, భూక్య శ్రీరామ్, సందీప్, అరుణ్, కొమ్ము సాంబయ్య, శ్రీకాంత్, రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ కాలేజీలో మొక్కలు నాటిన విశ్వామిత్ర చౌహాన్



కొత్తగూడెం టౌన్, జనవరి 4 - ప్రభాతవార్త: పర్యావరణ పరిరక్షణకై తన వంతు బాధ్యతగా కృషి చేస్తూ మొక్కలు నాటుతున్న చిరంజీవి మాడు విశ్వామిత్ర చౌహాన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మెడికల్ కాలేజ్ ఆవరణంలో మొక్కలు నాటారు. వైద్య ఔషధ శాస్త్రం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ సురేష్ బాబుతో కలిసి ఎర్రచందనం పాల సపోటా మొక్కలు నాటారు. సురేష్ బాబు మాట్లాడుతూ... చిన్న వయసులో మొక్కలు నాటుతూ అందరికి ఆదర్శంగా నిలుస్తున్న విశ్వామిత్ర చౌహాన్‌ను ఆదర్శంగా తీసుకొని, ప్రతి ఒక్క విద్యార్థి తప్పకుండా ఏదో ఒక సందర్భంలో మొక్కలు నాటాలని పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని కాలుష్యాన్ని నివారించాలని నీటి వనరులు పెంచాలని పిలుపునిచ్చారు. పర్యావరణం సమస్త మానవాళికి జీవనాధారం అని తెలిపారు.

## దాతృత్వాన్ని అలవర్చుకుందాం..

రుద్రంపూర్, జనవరి 4 - ప్రభాతవార్త: మన సంపాదనలో కొంత భాగాన్ని తీసి అభాగ్యులు, అనాధల కోసం వెచ్చించడం వల్ల మనకు దేవుడు అంతకుమించి ధనాన్ని ఇస్తాడని సివిల్ డీవైఎస్ఈ అచ్యుతరామయ్య అన్నారు. శనివారం సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని రుద్రంపూర్ తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి ప్రాంగణంలో ఎంఎస్ఆర్ ఇన్ఫ్రా అధినేత మారుతి శ్రీనివాసరావు పేదలకు బెడ్ షీట్లు పంపిణీ కార్యక్రమాన్ని మథర్ థెరిస్సా సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించారు. గత కొన్ని రోజులుగా చలి తీవ్రత పెరగడంతో వారు పడుతున్న ఇబ్బందులను చూసి చలించి 25 మందికి దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని చేసినటువంటి మారుతి శ్రీనివాసరావును ఈ సందర్భంగా వక్తలు అభినందించారు. ప్రతీ ఒక్కరూ తమకు తోచినంత సాయం చేస్తే పేదలు కూడా ఎంతోకొంత మేలు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్బీఐ బ్యాంకు మేనేజర్ ఈశ్వర్, మథర్ తెరిస్సా సేవా సంస్థ అధ్యక్షుడు గూడెల్లి యాకయ్య, బోట్ల ప్రసాద్, ద్రాక్ష శ్రీను, బొజ్జం సంపత్, లిక్కి చంద్రశేఖర్, చిట్టి సంపత్ కుమార్ రెడ్డి, మునవర్, కొండ రాజు, బడే రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## టెలికం బోర్డ్ అడ్వైజరీ కమిటీ మెంబర్ గా ఉమ్మినేని



బోనకల్, ప్రభాతవార్త:

బిఎస్ఎన్ఎల్ టెలికం బోర్డు అడ్వైజరీ కమిటీ మెంబర్ గా మండల పరిధిలోని గోవిందాపురం ఎల్ గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉమ్మినేని కృష్ణ నియమించబడ్డారు. ఈ సందర్భంగా ఉమ్మినేని కృష్ణ మాట్లాడుతూ...... తనపై నమ్మకం ఉంచి టెలికం బోర్డు మెంబర్ గా నియామక పత్రం అందజేసిన ఖమ్మం ఎంపీ రాం సహాయం రఘురాం రెడ్డి, మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్చార్జ్ తుంబురు దయాకర్ రెడ్డి కి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. బిఎస్ఎన్ఎల్ అభివృద్ధిలో తన వంతు సహాయ సహకారాలు సంస్థకు అందజేస్తానని ఆయన తెలిపారు. గ్రామీణ స్థాయిలో బిఎస్ఎన్ఎల్ సేవలు మెరుగయ్యేందుకు కృషి చేస్తానన్నారు.

## విద్యార్థి కుటుంబానికి ఆర్థిక చేయూత



ముదిగొండ జనవరి 4 ప్రభాతవార్త

ఇటీవల మానసిక ఆందోళనలతో ఆత్మహత్య చేసుకున్న గురుకుల కళాశాల విద్యార్థిసాయి వర్ధన్ కుటుంబానికి సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ ఉపాధ్యాయులు అధ్యాపకులు రూ 64000 లను కుటుంబ సభ్యులకు శనివారం అందజేశారు. అలాగే కళాశాల పేరెంట్స్ కమిటీ తరఫున మరో రెండు వేలు విద్యార్థి తల్లిదండ్రులకు అందజేశారు. శనివారం ముదిగొండ మండల కేంద్రంలోని విద్యార్థి నివాస గృహంలో జ్ఞాపకార్థ కూడిక కార్యక్రమాన్ని నిర్వహించారు. సందర్భంగా ఉపాధ్యాయులు పేరెంట్స్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ, మానసిక ఆందోళనతో విద్యార్థి ఆత్మహత్య చేసుకోవడం దురదృష్టకరమైన సంఘటనని అన్నారు. విద్యార్థులు చదువుతోపాటు మనోధైర్యాన్ని పెంపొందించుకుని తల్లిదండ్రులు వారిపై పెట్టుకున్న ఆశలను నెరవేర్చే దిశగా లక్ష్యసాధన కోసం కష్టపడి చదవాలని అన్నారు. ప్రతి సమస్యకు ఒక పరిష్కారం ఉంటుందని ప్రభుత్వం రెసిడెన్షియల్ విద్యా విధానం ద్వారా అందిస్తున్న మెరుగైన విద్య బోధన వసతి సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని, ఏ సమస్య ఉన్న తల్లిదండ్రుల తర్వాత ఉపాధ్యాయులే ముఖ్యమని వారికి తమ సమస్యను విన్నవించుకోవాలని తద్వారా అనేక సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ రాములు ఉపాధ్యాయులు సైదులు మోష నాగేశ్వరరావు, పేరెంట్స్ కమిటీ అధ్యక్షులు చప్పిడి వెంకట్రావు ఉమారావు, పలువురు ఉన్నారు.

## ..సమ్మె విరమించి నసుతారి మేస్త్రీలు, కూలీలు..

మధిర జనవరి 4 ప్రభాతవార్త ..

కూలి రేట్లు పెంపుదల చేయాలని కోరుతూ ఈ ఏడాది తొలి రోజు నుండి మధిర పట్టణంలో సమ్మె చేస్తున్న సుతారి మేస్త్రిలు కూలీలు శనివారం సమ్మె విరమించారు. పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరల మేరకు గత సంవత్సరం ఇస్తున్న కూలీని పెంచాలని సుతారి మేస్త్రిలు, కూలీలు చేస్తున్న సమ్మె పెద్ద మేస్త్రిలై న చింతల కొండ, ఆది వెంకటేశ్వర్లు( పెద్దబ్బాయి ) కత్తి జానయ్య, కొండ, కాలేశ్వరరావు, జక్రేసు, వలిశెట్టి శ్రీనివాసరావు, సుధాకర్, డేవిడ్, ముల్లుగర్ల కొండ తదితరులతో జరిగిన ఒప్పందం మేరకు మేస్త్రీలకు రోజుకు రూ.950, కూలీలకు 700 రూపాయలను అందించేందుకు ఒప్పందం కుదిరింది. దీంతో శనివారం నుండి సమ్మె విరమిస్తున్నట్లు మేస్త్రీలు కూలీలు తెలిపారు. ఆదివారం నుండి యధావిధిగా సుతారీ మేస్త్రిలు, కూలీలు పనులలోకి వస్తారని పెద్ద మేస్త్రిలు తెలిపారు.

## ఉద్యోగ విరమణ అనంతరం కూడా సామాజిక కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలి



బోనకల్ ప్రభాతవార్త జనవరి 4 .

ఉద్యోగ విరమణ అనంతరం కూడా సామాజి కార్యక్రమాలు భాగస్వామ్యం కావాలని బోనకల్ మండల విద్యాశాఖాధికారి దామాల పుల్లయ్య అన్నారు. శనివారం నాడు మండల పరిధిలోని పెద్ద బీరవల్లి పాఠశాలలో జల్లా సత్యనారాయణ ఉద్యోగం విరమణ సన్మానోత్స కార్యక్రమాలు పాల్గొని వారు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తిలో ఎంతోమంది విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసి విజ్ఞానాన్ని పెంపొందించిన జల్లా సత్యనారాయణ పదవీ విరమణ పొందటం బాధాకరం అయినప్పటికీ ఉద్యోగ విరమణ లో అవి సహజం కావున నేటి ఉపాధ్యాయులు జల్లా సత్యనారాయణ నిఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని ఉపాధ్యాయ లోకానికి తెలియజేశారు. సమాజం కూడా ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవడంలో ముందు వరుసన నిలబడాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు చింతలచెరువు. కోటేశ్వరరావు, కాంప్లెక్స్ ప్రధానో ఉపాధ్యాయులు జి. శ్రీనివాసరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.శారద, ఏఏపీసీ చైర్మన్ మహబూబ్ బి, రైతు సంఘం నాయకులు దొండపాటి. నాగేశ్వరరావు, కిలారు.సురేష్, బంధం శీను, యువజన సంఘం నాయకులు నాయకులు కర్లకుంట .నరేష్, గ్రామ మాజీ సర్పంచ్ ఆళ్ళపుల్లమ్మ , గిరిజన సంఘం నాయకులు గుగులోతు.పంతులు, టీఎస్ యుటిఎఫ్ జిల్లా నాయకులు సద్దా బాబు, పంచాయతీ కార్యదర్శి టి. రాము, ఫీల్డ్ అసిస్టెంట్ గోపి లీల, మండల నాయకులు జల్లా కోటయ్య, టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి గుగులోతు. రామకృష్ణ, పాఠశాల ఉపాధ్యాయులు మండేపూడి. నరేష్ నరేష్, రిటేడ్ ఉపాధ్యాయులు పీవీ అప్పారావు, తదితరులు పాల్గొన్నారు

## అంధుల జీవితాల్లో వెలుగులు నింపిన లూయిస్ బ్రెయిలీ



ముదిగొండ ప్రభాతవార్త జనవరి 4 .

అంధుల కోసం లిపిని సృష్టించి వారి జీవితంలో వెలుగులు నింపిన మహోనీయుడు లూయిస్ బ్రెయిలీ అని ముదిగొండ మండల తహాశీల్దార్ సునీత ఎలిజబెత్ పేర్కొన్నారు. శనివారం బ్లైండ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన లూయిస్ బ్రెయిలీ జయంతి వేడుకలో పాల్గొని బ్రెయిలీ చిత్ర పటానికి పూల మాల వేసి ఘన నివాళులు అర్పించారు.. ఈ సందర్భంగా తహాశీల్దార్ మాట్లాడుతూ అంధులు సామాన్యులతో సమానంగా అన్ని రంగాల్లో ముందుండేలా ఆలోచించి లూయిస్ బ్రెయిలీ ఆరు చుక్కలతో కూడిన లిపిని తయారు చేశారన్నారు. లూయిస్ బ్రెయిలీ మూడు సంవత్సరాల వయసులో కంటి చూపును ప్రమాదవశాత్తు కోల్పోయి అకుంఠిత కృషితో యావత్ అంధులు విద్యనభ్యసించేందుకు బ్రెయిల్ లిపిని అభివృద్ధి చేశాడని వారందరికి ఆరాధ్య దైవం అయ్యాడన్నారు. అనంతరం కేక్ కట్ చేసి బ్లైండ్ విద్యార్థులకు కేక్ తినిపించారు. ఈ సందర్భంగా బ్లైండ్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో తహాశీల్దార్ కి మెమోరాండం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పశు వైద్యాధికారి అశోక్,రెవిన్యూ ఇన్స్పెక్టర్ ప్రసన్న కుమార్, బ్లైండ్ అసోసియేషన్ స్టేట్ ప్రెసిడెంట్ ఎంపీ శ్రీనివాసరావు,రాష్ట్ర ఇన్చార్జి కే నరేష్,ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెర్సుల వీరబాబు, జిల్లా సెక్రటరీ బుర్రి నాగేశ్వరరావు,సహకారుడు వల్లంకొండ వీరబాబు,బ్లైండ్ విద్యార్దులు తదితరులు పాల్గొన్నారు.




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

## స్వామివారికి సర్వాంగాభిషేకాలు





ఎర్రుపాలెం, జనవరి 4, ప్రభాతవార్త:

తెలంగాణ తిరుపతిగా ప్రసిద్ధిగాంచిన జమలాపురం శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో శనివారం తెల్లవారుజామున స్వామివారికి సర్వాంగాభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు స్వామివారికి పండ్లరసాలు, పంచామృతాలతో అభిషేకాలు చేశారు. ఉదయం ఏడుగంటల నుంచి భక్తులకు స్వామివారు దర్శనమిచ్చారు. జమలాపురం గ్రామంతోపాటు పలు ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులతో ఆలయం కిటకిటలాడింది. పలువురు భక్తులకు తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. పద్మావతి, అలివేలుమంగ సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి పల్లకి సేవగా మేళతాళాలు, డప్పువాయిద్యాల నడుమ గిరిప్రదక్షణ గావించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో కొత్తూరు జగన్మోహన్‌రావు, ధర్మకర్త ఉప్పల శ్రీరామచంద్రమూర్తి, పర్యవేక్షకులు కె.విజయకుమారి, ప్రధాన అర్చకులు ఉప్పల శ్రీనివాస్‌శర్మ, ముఖ్య అర్చకులు మురళీమోహన్‌శర్మ, రాజీవ్ శర్మ, వేదపండితులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## ఇంగ్లీష్ టాలెంట్ టెస్టులో రేమిడిచర్ల విద్యార్థిని ప్రతిభ



ఎర్రుపాలెం, జనవరి 4, ప్రభాతవార్త:

ఈనెల మూడోతేదీన ఎర్రుపాలెం జడ్పీ ఉన్నత పాఠశాలలో జరిగిన మండలస్థాయి ఇంగ్లీష్ ఒలంపియాడ్, ఉపన్యాస పోటీల్లో మండలంలోని రేమిడిచర్ల పెండ్లి జావలి తెలంగాణ ఒలంపియాడ్‌లో అత్యధిక మార్కులు సాధించి ప్రథమస్థానాన్ని దక్కించుకుంది. తెలంగాణ ఒలంపియాడ్ నందు ప్రథమస్థానం సాధించి ఈనెల 18వతేదీన జరుగనున్న జిల్లాస్థాయి పోటీలకు ఎంపికైంది. అత్యుత్తమ ప్రతిభ కనపర్చిన జావలిని ప్రధానోపాధ్యాయుడు కె.శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు పుల్లమ్మ, వెంకటరామిరెడ్డి, పద్మ, రాంబాబు, ఫణికుమార్, సతీష్, వజీర్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు, గ్రామస్థులు అభినందించారు.

## రాష్ట్ర స్థాయికి ఎంపికైన భరత్ విద్యార్థి

మధిర జనవరి 4 ప్రభాతవార్త

పట్టణానికి చెందిన భరత్ టెక్నో స్కూల్ విద్యార్థి శీలం రాజశేఖర్ రెడ్డి రాష్ట్రస్థాయి టాలెంట్ టెస్ట్ కి ఎంపిక అయ్యాడు. శనివారం ఖమ్మం జిల్లా కేంద్రంలో తెలంగాణ స్టేట్ సోషల్ ఫారం నిర్వహించిన జిల్లా స్థాయి సోషల్ టాలెంట్ టెస్ట్ లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం జరిగింది. ఈ సందర్భంగా భరత్ విద్యా సంస్థల అధినేతలు శీలం విద్యాలత వెంకట రెడ్డి దంపతులు ఆ విద్యార్థిని ప్రత్యేకంగా అభినందించి రాష్ట్ర స్థాయిలో కూడా ప్రతిభ చాటాలని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ జింకల కోటేశ్వరరావు, ఉమా, డీన్ రవీందర్ రెడ్డి, స్రవంతి సోషల్ టీచర్ భవాని, నాగరాజు, అజీమ్, పాషా, ప్రసాద్, గోపాల కృష్ణ, శశికళ పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో జైలు శిక్ష

### ట్రాఫిక్ ఏసిపి బాణాల శ్రీనివాసులు

క్రైమ్ ఖమ్మం జనవరి 4 ప్రభాతవార్త :



రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న వారిపై ట్రాఫిక్ పోలీసులు ఆకస్మికంగా నిర్వహించిన తనిఖీలు ఓ లారీ డ్రైవర్ కు మూడు రోజులు జైలు శిక్ష విధించినట్లు ట్రాఫిక్ ఏసిపి బాణాల శ్రీనివాసులు తెలిపారు శనివారం ఈ మేరకు పత్రికలకు విడుదల చేసిన వివరాలు ఇలా ఉన్నాయి డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తున్న క్రమంలో మద్యం మత్తులో పట్టుబడిన గొల్లగూడెంకు చెందిన లారీ డ్రైవర్ కు ఖమ్మం స్పెషల్ జ్యుడీషియల్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ సెషన్ మొబైల్ కోర్ట్ న్యాయమూర్తి బి నాగలక్ష్మి ఈ తీర్పును వెల్లడిస్తూ జైలు శిక్షను విధించారు ఈ సందర్భంగా ట్రాఫిక్ ఏసి పి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు సంఖ్య రోజు భారీగా పెరుగుతుందని ప్రతి ఒక్కరి అజాగ్రత్త వల్ల ఎన్నో కుటుంబాలు నిండు జీవితాలు కోల్పోతున్నారని పేర్కొన్నారు ప్రమాదాలకు మద్య మద్య కారణమవుతున్నాయి రోడ్లపైకి వస్తున్న కొందరు వాహనదారులు ఇతరుల ప్రాణాలకు ముప్పు తీస్తున్నారని పేర్కొన్నారు ఈ క్రమంలోని రోడ్డు ప్రమాద నివారణ లక్ష్యంగా ట్రాఫిక్ పోలీసులు విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తున్నట్లు వివరించారు.

## తుది దశకు చేరుకున్న రివర్ ఫెస్టివల్ నిర్వహణ పనులు

### -ఐటిడిఏ పీవో బీ.రాహుల్

భద్రాచలం, ప్రభాతవార్త :



ముక్కోటి ఏకాదశి సమీపిస్తున్నందున రివర్ ఫెస్టివల్ నిర్వహణ కోసం జరుగుతున్న ఏర్పాట్లు ముగింపు దశకు వచ్చాయని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. శనివారం గోదావరి కరకట్ట ప్రాంతంలో రివర్ ఫెస్టివల్ కొరకు నిర్మాణం చేపడుతున్న తాత్కాలిక పర్యాటకుల విడిది గృహాలు, వివిధ గిరిజన వంటకాలు, గిరిజన కళాఖండాలకు సంబంధించిన స్టాల్స్ మరియు పర్యాటకులు విహరించే బోట్ షికార్ సంబంధించిన పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యాటకులకు అన్ని వసతి సౌకర్యాలతో తాత్కాలిక విడిది గృహాల నిర్మాణం పనులు 90 శాతం పూర్తి చేయడం జరిగిందని అలాగే వివిధ కళాకృతులకు సంబంధించిన స్టాల్స్ నిర్మాణం పనులు వేగవంతంగా నడుస్తున్నాయని అన్నారు. పర్యాటకులు వీడిది గృహాలలో ప్రశాంతంగా సేద తీరడానికి మరియు తేప్పల మీద విహరించడానికి బోట్ సౌకర్యం, బస చేసిన వారికి డైనింగ్ హాల్ ఏర్పాట్లు విడిది చేసే ప్రాంతమంతా విద్యుత్ కాంతులు వెదజల్లేలా సోలార్ విద్యుత్ ఏర్పాట్లు చేయడం జరిగిందని, చుట్టూ ఉన్న గోదావరి అందాలను సెల్ఫీ ద్వారా ఫోటోలు తీసుకోవడానికి సెల్ఫీ పాయింట్ కూడా నిర్మాణం చేయడం జరిగిందని అన్నారు. అలాగే నిర్వహించే కల్చరల్ ప్రోగ్రామ్స్ గోదావరి పక్కన ఏర్పాటు చేసిన స్టేజి నుండి భద్రాచలం పట్టణం మొత్తం వినిపించేలా సౌండ్ సిస్టం ఏర్పాటు చేయాలని దేవస్థానం ఈ ఈ రవీందర్ కు ఆదేశించారు. అనంతరం గోదావరిలో బోటులో సరదాగా విహరించి పర్యాటకులను ఆకర్షించే విధంగా ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఏఈ వెంకటేశ్వరరావు, దేవస్థానం ఈ ఈ రవీందర్, గ్రామపంచాయతీ ఈవో శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## 10వ తరగతిలో 100 శాతం ఉత్తీర్ణత సాధించాలి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

10వ తరగతి పరీక్షల్లో విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని భద్రాచలం ఐటిడిఏ డీడీ మణెమ్మ సిబ్బందిని ఆదేశించారు. దుమ్ముగూడెం మండలంలోని లక్ష్మీనగరం గ్రామంలో ఉన్న కే.రేగుబల్లి -1 ఆశ్రమ గిరిజన బాలికల పాఠశాలను శనివారం ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా 10వ తరగతి చదువుతున్న విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడుతూ ... ఇప్పటి వరకు జరిగిన సబ్జెక్టుల గురించి వచ్చే పరీక్షల దృష్ట్యా విద్యార్థులు, పరీక్షలకు సిద్ధమయ్యే తీరును అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాఠశాల సిబ్బందితో మాట్లాడుతూ ... వచ్చే 10వ తరగతి పరీక్షల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని అందుకు విద్యార్థులకు పాఠ్యాంశాలపై అవగాహన, సూచనలు కల్పించాలని ఆమె తెలిపారు. పాఠశాల హెచ్.ఎం.సావిత్రి, పలువురు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వరుస దొంగతనాలకు పాల్పడుతున్న వ్యక్తి అరెస్టు

### పోలీస్ వాహనాల తనిఖీలో కీలక ఆధారాలు

క్రైమ్ ఖమ్మం జనవరి 4 ప్రభాతవార్త ;



ఇళ్ళు అపార్ట్మెంట్లు ను లక్ష్యంగా చేసుకొని ఎవరూ లేరు సమయాలో తాళాలు పగలగొట్టి దొంగతనాలకు పాల్పడుతూ పోలీసులకు చిక్కిన వ్యక్తిని శనివారం అరెస్ట్ చేసిన వివరాలు ఇలా ఉన్నాయి. జిల్లా పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు నగర ఏసిపి ఎస్ వి రమణ మూర్తి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు ఖమ్మం టూ టౌన్ సిఐ బోమ్మెర బాలకృష్ణ సిసిఎస్ పోలీస్ సిబ్బంది సంయుక్తంగా రాపర్తి నగర్ నందు వాహనాలు తనిఖీ చేస్తుండగా ఓ వ్యక్తి బ్యాగులో భారీ మొత్తంలో వెండి బంగారు ఆభరణాలతో పట్టుబడ్డాడు ఆ వ్యక్తి అనుమానాస్పదంగా తిరుగుతున్న క్రమంలో బ్యాగు తనిఖీ చేయగా సుమారు 18 లక్షల రూపాయలు విలువ చేసి వెండి బంగారు ఆభరణాలు సొత్తు ను స్వాధీనం చేసుకున్నారు మైబాద్ జిల్లా నెల్లికుదురు మండలం నల్లగుండి తండా నివాసి గుగ్గు లో తూ ఈ నేరాలకు పాల్పడినట్లు పోలీసులు ఎదుట అంగీకరించాడు 20 24 డిసెంబర్ నెలలో ఖమ్మం బైపాస్ రోడ్ లోని ఎస్ఆర్సి టవర్స్ అపార్ట్మెంట్లో రాత్రి సమయంలో ప్లాట్ తాళం పగలగొట్టి బీరువాలో ఉన్న బంగారం వెండి వస్తువులు దొంగిలించాలని నేరాన్ని ఒప్పుకున్నాడు గత ఆగస్టు నెలలో కుషాయిగూడ మేడ్చల్ దగ్గర ఒక స్కూటీ పాల్పడిన దొంగ సొత్తుసైతం పోలీసులు స్వాదినపరుచుకున్నారు 2016 నుండి ఇప్పటివరకు వరంగల్ ఖమ్మం మహ బూబాద్ హైదరాబాద్ జిల్లాలో అనేక దొంగతనాలు చేసినట్లు పట్టుబడ్డ నిందితుడు పోలీసులు విచారణలో అంగీకరించినట్లు పేర్కొన్నారు చోరీ నిందితుల్ని ప్రాపర్టీ రికవరీలో కీలకంగా వ్యవహరించిన టూ టౌన్ సిఐ బాలకృష్ణ తో పాటు పోలీసులను సిసిఎస్ ఏసిపి ను పోలీస్ కమిషనర్ ప్రశంసించి అభినందించారు అరెస్టు అయిన నవీన్ నుండి 4 బంగారు గాజులు రెండు బంగారు చైన్లు రెండు నల్ల పూసల గొలుసులు రెండు బంగారు నక్లెసులు బ్రాస్లెట్ ఒకటి ఐదు బంగారం ఉంగరాలు ఒక జత చెవి బుట్టలో 9 లక్ష్మీకాసుల బిల్లలు ఒక వెండి పెళ్ళాం పూజ వస్తువులు ఒకటి పాయింట్ ఐదు కేజీలు స్వాధీనం చేసుకున్నారు మొత్తం వీటి విలువ రూ18 లక్షలు ఉంటుందని నగర ఏసిపి రమణమూర్తి ప్రకటించారు.

## పర్యాటకులను ఆకర్షించేలా గిరిజన సాంప్రదాయాల డిజైనింగ్

### -ఐటిడిఏ పీవో బీ.రాహుల్

భద్రాచలం, ప్రభాతవార్త :



ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా గిరిజన ఆచార వ్యవహారాలకు సంబంధించిన కల్చరల్ ప్రోగ్రామ్స్ తో పాటు గిరిజనుల సాంప్రదాయకమైన వంటకాలు, కళాఖండాలు పర్యాటకులకు ఆకర్షించే విధంగా డిజైనింగ్ చేసి ప్రత్యేకమైన స్టాల్స్ లో అమర్చి అమ్మకాలు జరిగే విధంగా మేకింగ్ డిజైనర్ల ద్వారా మహిళలకు సూచనలు సలహాలు ఇప్పించడం జరుగుతుందని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. శనివారం నాడు వైటిసి లో వివిధ రకాల మహిళా గ్రూపులు ఏర్పాటుచేసిన స్టాల్స్ డిజైనింగ్ సభ్యులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు తయారుచేసిన వివిధ రకాల అలంకరణ వస్తువులు, తినుబండారాలకు సంబంధించిన పదార్థాలు మరియు ఔషధ మొక్కలు పర్యాటకులు ఆకర్షించేలా డిజైనింగ్ ప్యాకింగ్ చేయాలని అలాగే డిజైనింగ్ చేసి ప్యాకింగ్ కు సంబంధించిన మెలకువలతో పాటు మార్కెటింగ్ సౌకర్యం ఏ విధంగా చేసుకోవాలో మహిళలకు నేర్పించాలని ఆయన అన్నారు. ప్లాస్టిక్ అనేది ఏ వస్తువుపై వాడకూడదని పూర్తిగా పేపర్ ప్యాకింగ్ డిజైనింగ్ మాత్రమే ఉండాలని అన్నారు. అలాగే కరక్కాయ పొడి ద్వారా టీ తయారీ, వివిధ ఔషధ వేర్లతో తయారు చేసే పచ్చళ్ళు, ఆకుకూరల వంటకాలు, పిండి వంటలు, బిస్కెట్లు, రాగిజావ జొన్న జావా, వెదురుతో తయారుచేసిన బొమ్మలు, నెయ్యి ఇప్పనూనె వంటి ఆహార పదార్థాలను చూపరులు ఆకర్షించి కొనుగోలు చేసుకునేలా డిజైనింగ్ ప్యాకింగ్ రూపొందించాలని మహిళలకు సూచించారు. అనంతరం ఇప్పనూనె తయారుచేసుకొని జీవనోపాధి పెంపొందించుకోవడానికి మరియు డైరీ ఫామ్ ఏర్పాటు చేసుకొని సూక్ష్మ చిన్న తరహా పరిశ్రమలు పెట్టుకోవడానికి మహిళలు ముందుకు వస్తే తప్పనిసరిగా ఐటీడీఏ ద్వారా సహకారం అందిస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఒ విద్యాచందన, డి ఎం జి సి సి సమ్మయ్య, జేడీఎం హరికృష్ణ, ఏపిఎంలు నాగార్జున, హేమంతిని, ప్యాకింగ్ మరియు మార్కెటింగ్ డిజైనర్లు కీర్తన, కల్పన, అనురాధ వివిధ మండలాల నుండి వచ్చిన మహిళా గ్రూప్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వామనవతారంలో పర్ణశాల రామయ్య దర్శనం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :





వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్స వాలలో భాగంగా భద్రాచలం దేవాలయానికి అనుబంధ దేవాలయమైన దుమ్ముగూడెం మండలంలోని పర్ణశాల పుణ్యక్షేత్రంలో శనివారం శ్రీసీతారామచంద్రస్వామి వారు వామనవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. దేవతల సర్వసంపదలను తన స్వాధీనం చేసుకున్న రాక్షణ రాజైన బలిచక్రవర్తి దగ్గరికి శ్రీహరి వామనరూపంలో వెళ్ళి మూడు అడుగులు దానంగా స్వీకరించి, ఒక అడుగుతో భూమిని, రెండవ అడుగుతో ఆకాశాన్ని, మూడవ అడుగుతో త్రివిక్రముడై బలితలపై మోపాడు. ఈ అవతారాన్ని దర్శించడం వలన గురుగ్రహ బాధలు తొలగుతాయని భక్తుల నమ్మకం. ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి వామనవతారంలో ఉన్న స్వామి వారిని ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక స్టేజీపై గల సింహాసనంపై కూర్చోబెట్టి భక్తులు స్వామి వారిని దర్శనం చేసుకునేలా అన్ని ఏర్పాట్లను చేశారు. మధ్యాహ్నం సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా తాడేపల్లికు చెందిన బాలసుందరంచే శ్రీరామ చరిత్ర -హరికథ కాలక్షేపం నిర్వహించారు. సాయంత్రం స్వామి వారి ఉత్స వమూ ర్తులను, కోలాటాలు, వేదమంత్రోచ్ఛ రణాలు, మంగళవాయిద్యాల నడుమ, తిరువీధి సేవను నిర్వహించారు. అనేకమంది భక్తులు స్వామి వారిని దర్శించుకుని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇంచార్జ్ అనిల్‌కుమార్, ముఖ్య అర్చకులు శేషం కిరణ్‌కుమారాచార్యులు, భార్గవాచార్యులు, వేదపండితులు మల్లూరి రవికుమార్‌శర్మ, నలదీగల నర్సింహాచార్యులు, వెంకటాచార్యులు, భరద్వాజాచార్యులు, ఆలయ సిబ్బంది శివ, రాము, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్ట చర్యలు

## రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్

ఖమ్మం, జనవరి 04, ప్రభాత వార్త :

రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలను నియంత్రించేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని, ప్రతి ఒక్కరికి రోడ్డు భద్రత ప్రమాణాలపై అవగాహన కల్పించేలా రోడ్డు భద్రతా మాసోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖల మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ అన్నారు. శనివారం మంత్రి, హైదరాబాద్ నుంచి రోడ్లు, భవనాల శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్ తో కలిసి రోడ్డు భద్రత మాసోత్సవాల నిర్వహణపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, గతంలో కేంద్ర ప్రభుత్వం రోడ్డు భద్రత వారోత్సవాలు నిర్వహించేదని, దీని ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకొని జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవం చేపడుతున్నట్లు అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతి శాఖను భాగస్వామ్యం చేస్తూ వినూత్నంగా ప్రజలకు చేరేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. రోడ్డు భద్రత ప్రమాణాలపై అవగాహన కార్యక్రమాలు ప్రతి గ్రామంలో జరగాలని అన్నారు. పిల్లల్లో రోడ్డు భద్రతా ప్రమాణాల పై అవగాహన కల్పించేందుకు ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. సంక్రాంతి సెలవుల తర్వాత ప్రతి జిల్లా, మండల హెడ్ క్వార్టర్ లో భారీ ర్యాలీ చేపట్టాలని అన్నారు. ఆర్ అండ్ బీ, పంచాయతీ రాజ్ శాఖ తమ పరిధిలో రోడ్డు భద్రతా ప్రమాణాల కార్యక్రమాలు జరగాలని అన్నారు. రవాణా శాఖ, పోలీస్ శాఖ, విద్యాశాఖ, రోడ్డు భవనాలు, పంచాయతీ రాజ్ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేస్తూ రోడ్డు భద్రత కార్యక్రమాలు విజయవంతం చేయాలని, రోడ్డు ప్రమాదాల నియంత్రణకు మనమంతా కలిసి పని చేయాలని అన్నారు. రోడ్డు భద్రత ప్రమాణాల కార్యక్రమాలకు విస్తృత ప్రచారం ఉండాలని,



స్థానిక మంత్రులు, ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని అన్నారు. రోడ్డు భద్రత ప్రమాణాల అవగాహన కార్యక్రమాల్లో హెల్మెట్ వినియోగం వల్ల కలిగే లాభాలను విస్తృతంగా ప్రచారం చేయాలని, ద్విచక్ర వాహన దారులు హెల్మెట్ వినియోగించేలా ప్రోత్సహిస్తూ కొంతమందికి హెల్మెట్ పంపిణీ చేయాలని, ఈ కార్యక్రమాలను సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. మహిళల ప్రయాణికుల సంఖ్య పెరిగిన మార్గాలలో బస్సులు పెరిగే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి అన్నారు. రవాణా శాఖ అధికారులు రోడ్డు భద్రతా కార్యక్రమాలను ముందుండి నిర్వహించాలని, పాఠశాలల్లో రోడ్డు భద్రత ప్రమాణాలపై పోటీ పరీక్షలు నిర్వహించాలని అన్నారు. రెసిడెన్షియల్ పాఠశాలల్లో పిల్లలకు మెస్ చార్జీలు పెంచామని, వారికి రుచికరమైన నాణ్యమైన ఆహారం అందే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. పిల్లలకు అందించే ఆహార నాణ్యతను కలెక్టర్లు, ఉన్నతాధికారులు తనిఖీ చేయాలని, కాంట్రాక్టర్లకు బిల్లులు త్వరగా చెల్లిస్తున్నామని , నాణ్యత అంశంలో ఎక్కడ రాజీ ఉండవద్దని అన్నారు. రోడ్డు భవనాల శాఖ స్పెషల్ సీఎస్ వికాస్ రాజ్ మాట్లాడుతూ, జనవరి నెల మొత్తం రోడ్డు భద్రత ప్రమాణాల కార్యక్రమాలను నిర్వహించాలని అధికారులకు తెలిపారు. ప్రస్తుత సమాజంలో జరిగే రోడ్డు ప్రమాదాలలో 75 శాతం డ్రైవర్ తప్పుల వల్ల జరుగుతున్నాయని అన్నారు. రాష్ట్రంలోని వాహనాలు నడిపే ప్రతి ఒక్కరికి రోడ్డు భద్రత ప్రమాణాలు, పాటించాల్సిన నియమ నిబంధనలపై అవగాహన కల్పించాలని అన్నారు. రోడ్లపై ప్రమాదాలు జరిగినప్పుడు అంబులెన్స్ ఏ ఆసుపత్రికి తీసుకుని రావాలి ఒక ప్రణాళిక ఉండాలని, దీనిపై అవగాహన కల్పించాలని అధికారులకు ఆయన సూచించారు. ప్రతి జిల్లా స్థాయిలో ఉన్న రోడ్డు సేఫ్టీ కౌన్సిల్ సమావేశం నిర్వహించి, ఆక్సిడెంట్ ప్రోన్ ఏరియా గుర్తించాలని, అక్కడ అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు. ప్రతి పాఠశాల పరిసరాలలో ఎటువంటి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. పాఠశాలల్లో విద్యార్థులకు చిన్నతనం నుంచి ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన ఉండాలని అన్నారు. రోడ్డు భద్రత ప్రమాణాలపై లోకల్ ఎఫ్ఎం రేడియో, కేబుల్ చానల్స్ లో టెలికాస్ట్ అయ్యేలా చూడాలని అన్నారు. రోడ్లు భవనాల శాఖ, పంచాయతీ రోడ్లు, జాతీయ రహదారుల్లో అవసరమైన సైన్ బోర్డులు ఉండేలా జిల్లా రవాణా శాఖ అధికారి పర్యవేక్షించాలని సూచించారు. సమీక్ష లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ఖమ్మం జిల్లాలో నెల రోజుల క్రితం రోడ్డు భద్రత ప్రమాణాలపై సమావేశం నిర్వహించి కార్యాచరణ ప్రారంభించామని అన్నారు. జిల్లాలో ఉన్న స్కూల్ క్రాసింగ్ మొత్తం మ్యాప్ చేసుకున్నామని, పిల్లలు రోడ్డు క్రాస్ చేసే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి టీచర్లకు, పాఠశాలలకు మార్గదర్శకాలు జారీ చేశామని అన్నారు. జిల్లాలోని ఆటో డ్రైవర్ లకు హెల్త్ క్యాంప్ నిర్వహించామని, రోడ్డు భద్రతా ప్రమాణాల పై అవగాహన కల్పించామని అన్నారు. షాపింగ్ మాల్స్ లో రోడ్డు భద్రతా ప్రమాణాల పై ప్రచారం చేస్తున్నామని అన్నారు. నూతన నిర్మాణాలకు పార్కింగ్ లేనిది అనుమతి ఇవ్వడం లేదని, షాపింగ్ మాల్స్ లో సెల్లార్లు మాత్రమే పార్కింగ్ చేసేలా చర్యలు చేపట్టామని అన్నారు. జాతీయ రహదారులలో స్పీడ్ లిమిట్ బోర్డులు చేయనున్నట్లు తెలిపారు. అనంతరం జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవం2025 కు సంబంధించిన గోడప్రతిని జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ వీడియో సమావేశంలో అదనపు డిసిపి నరేష్ కుమార్, జిల్లా రవాణాధికారి వెంకటరమణ, ఆర్ అండ్ బి ఎస్.ఈ. ఎం.బి. హేమలత, ఎన్.హెచ్. ఈఈ యుగంధర్, ఆర్డీఓ జి. నరసింహారావు, ఆర్ అండ్ బి ఈ.ఈ. తానేశ్వర్, నేషనల్ హై వే అధికారిణి కె. దివ్య, మధిర మునిసిపల్ కమిషనర్ ఏ. సంపత్ కుమార్, సత్తుపల్లి, మధిర టి.పి.ఎస్. శ్రీనివాస్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జింఖానా గ్రౌండ్ లో మహా ధర్నాకు సిద్ధం కావాలి

## సమగ్ర శిక్షా ఉద్యోగులకు అండగా ఉంటా.!!

## పది రోజుల్లోగా ఉద్యోగులకు న్యాయం జరగాలి

## సమగ్ర శిక్షా ఉద్యోగుల నిరసన దీక్షలో డాక్టర్ కే ఏ పాల్




ఖమ్మం జనవరి 4, ప్రభాత వార్త :

తెలంగాణ రాష్ట్ర సమగ్ర శిక్షా ఉద్యోగుల న్యాయబద్ధమైన డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని లేనిపక్షంలో హైదరాబాదులోని జింఖానా గ్రౌండ్లో 20వేల మంది ఉద్యోగులతో మహాధర్న నిర్వహిస్తానని ప్రజాశాంతి పార్టీ వ్యవస్థాపకులు డాక్టర్ కే ఏ పాల్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఖమ్మం కలెక్టరేట్ వద్ద గత 25 రోజులుగా రిలే నిరాహార దీక్షలు చేస్తున్నసమగ్ర శిక్షా ఉద్యోగుల శిబిరాన్ని శనివారం ఆయన సందర్శించి వారిని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు రేవంత్ రెడ్డి సమగ్ర శిక్షా ఉద్యోగులను క్రమబద్ధీకరిస్తామని చేసిన హామీ నిలుపుకోవాలని , చాలి చాలని వేతనాలతో ఉద్యోగులు అనేక ఇబ్బందులు పడుతుంటే కనీసం వారికి న్యాయం చేయకపోగా గత 25 రోజులుగా దీక్షలు చేస్తున్న కూడా పట్టించుకోకపోవడం అవకాశవాది రాజకీయమని విమర్శించారు. వచ్చే పది రోజుల్లోగా ఉద్యోగులకు న్యాయం చేయాలని వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని లేనిపక్షంలో తమ్ముడు రేవంత్ రెడ్డికి తను అంటే ఏమిటో చూపిస్తానని హెచ్చరించారు. సమగ్ర శిక్షా ఉద్యోగులకు ప్రజాశాంతి పార్టీ అండగా ఉంటుందని, రానున్న గ్రామపంచాయతీ ఎన్నికల్లో తమ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించేందుకు సిద్ధం కావాలని, గ్రూప్ ల వారిగా ఏర్పడి గ్రామంలో ఉన్న ప్రజలను ఐక్యం చేసి ప్రజాశాంతి పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని, గెలుపొందిన గ్రామంలో 100 రోజుల్లో సమగ్ర అభివృద్ధి చేసి చూపిస్తానని భరోసా ఇచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సమగ్ర శిక్షా ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని లేనిపక్షంలో హైదరాబాద్ జింఖానా గ్రౌండ్లో తలపెట్టే మహా ధర్నా నిర్వహించి తమ తడాకా చూపిస్తామని హెచ్చరించారు.




# నేడు పల్లె పాటల జానపద హంగామా

ఖమ్మం కల్చరల్ జనవరి 4 ప్రభాత వార్త:

జీనియస్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ పల్లె పాటల జానపద హంగామా ఈనెల 5వ తేదీ ఆదివారం భక్తారామదాసు కళాక్షేత్రంలో నిర్వహిస్తున్నట్లు పేరం నవీన్ సింగర్ ఒక ప్రకటనలో తెలిపారు మధ్యాహ్నం రెండు గంటల నుండి రాత్రి 8 గంటల వరకు జయహో జానపదం జరుగుతుం దన్నారు కళాకారులు కళాభిమానులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారని కోరారు .

# నాయి బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ

ఖమ్మం కార్పొరేషన్ జనవరి 4 ప్రభాత వార్త



ఖమ్మం పట్టణ నాయి బ్రాహ్మణ సంఘం .ఖమ్మం పట్టణ సంఘ ఎన్నికల్లో అధ్యక్ష కార్యదర్శులుగా యలమందల జగదీష్, గుండ్లపల్లి శ్రీనివాస్ పోటీచేసేందుకై నామినేషన్ ప్రక్రియలో భాగంగా ఖానాపురం లోని శ్రీ అభయ వెంకటేశ్వర స్వామి ఆలయంలో పూజలు నిర్వహించచారు. అనంతరం నగర ప్రధాన కూడళ్ల మీదుగా 200 మోటార్ సైకిళ్ళతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం సరిత క్లిని క్ సెంటర్ లోని నాయి బ్రాహ్మణ కాలనీలో గల కమ్యూనిటీ హాల్ కు చేరుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులుగా పోటీ చేస్తున్న యలమందల జగదీష్ మాట్లాడుతూ..నాయి బ్రాహ్మణులు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాడుతానని, తమ హక్కుల సాధనలో పోరాడేందుకు ముందు వరుసలో ఉంటానని సంఘాన్ని బలోపేతం చేస్తూ, ప్రతి సమస్యను పరిష్కరించుకుందామని అన్నారు. నంద్యాల రాము, సురభి సైదులు, విజయ్, తుపాకుల కృష్ణ, రాసమల్ల నరసింహారావు, యలమందల కోటయ్య, గుళ్లపల్లి నరేష్, అద్దంకి పాపారావు యలమందల శ్రీనివాస్, శ్రీకాదా శ్రీనివాస్, సైదులు, తదితరులు పాల్గొన్నారు.

# టెలిఫోన్ అడ్వైజరీ కమిటీ సభ్యులకు నియామక పత్రాలు

## బిఎస్ఎన్ఎల్ అభివృద్ధికి కృషి చేయాలని సూచించిన ఎంపి

ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి



ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురామ్ రెడ్డి సిఫారసుతో టెలిఫోన్ అడ్వైజరీ కమిటీ (టీఏసీ) సభ్యులుగా ఎంపికైన 8 మంది.. ఉమ్మినేని కృష్ణ, షేక్ ఇమామ్ సాహెబ్, యాస వెంకటేశ్వరరావు, పిల్లెల రామ లక్ష్మయ్య, బోదాసు కనకరాజు, అమరావాది సత్య నారాయణ రెడ్డి, బానోత్ రంజిత్ లకు నియామక పత్రాలను ఎంపీ అందజేశారు. నగరంలోని గట్టయ్య సెంటర్ లో గల క్యాంపు కార్యాలయంలో శనివారం ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సభ్యులందరికీ ఎంపీ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. నల్లగొండ రీజియన్ లో ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాల పరిధి ఉంటుందని అన్నారు. కొత్తగా ఎన్నికైన సభ్యులందరూ.. గ్రామీణ స్థాయిలో బీఎస్ఎన్ఎల్ విస్తరణకు, సంస్థ బలోపేతానికి విశేష కృషి చేయాలని అన్నారు. కేంద్ర కమ్యూనికేషన్స్, ఐటీ స్టాండింగ్ కమిటీలో తాను సభ్యుడిగా ఉన్నానని.. మన రీజియన్ పరిధిలో బీఎస్ఎన్ఎల్ సంస్థ విస్తరణకు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని..అభయామిచ్చారు. .. రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా రాంబాబు, కాంగ్రెస్ జిల్లా నాయకులు బెల్లం శ్రీను, కొప్పుల చంద్రశేఖర్, మాజీ ఎంపీపీ గోసు మధు, నాయకులు దొడ్డా నగేష్, స్ఫూర్తి ఓం రాధాకృష్ణ, ఉత్తేజ్ నాయక్, పార్టీ నాయకులు, అనుబంధ సంఘాల బాధ్యులు, కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




# నిరుపేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**- పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**



మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 04 : అన్నివర్గాల పేదలకు కాంగ్రెస్‌ప్రభుత్వం అండగా ఉంటుందని, నిరుపేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన శనివారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజాభవన్ నందు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందజేసి మాట్లాడారు. రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం ఏర్పడిందని, ముఖ్యంగా ప్రభుత్వం మహిళలకు పెద్దపీటవేసిందన్నారు. కాంగ్రెస్ పేదల ప్రభుత్వమని, పేదల సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్‌ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. తొలుత 18మంది లబ్ధిదారులకు రూ.18,02,088 విలువగల నగదుచెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మణుగూరు తహశీల్దార్ రాఘవరెడ్డి, ఎంపీడీవో శ్రీనివాసరావు, ఎంపీవో పి.వెంకటేశ్వరరావు, మణుగూరు మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్, ఆర్ఐలు గోపి, లీలావతి తదితరులు పాల్గొన్నారు.

## క్వాలిటీఫుడ్ అందజేయాలి

**- మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్**

మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 04 :



సింగరేణి సంస్థ మణుగూరుఏరియా క్యాంటీన్లలో ఉద్యోగులకు క్వాలిటీఫుడ్ అందజేయాలని ఏరియా జీఎం దుర్గం రామచందర్ అన్నారు. ఆయన శనివారం ఏరియాలోని పీకేఓసీ-2 క్యాంటీన్‌ను సందర్శించి ఆహారనాణ్యత, శుభ్రతను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పనిప్రదేశాలు శుభ్రంగా ఉండాలని అన్నారు. ప్రతిక్యాంటీన్‌లో నాణ్యమైన ఆహారాన్ని ఉద్యోగులకు అందజేయాలన్నారు. ప్రతినెలా క్యాంటీన్లను తనిఖీ చేయడం జరుగుతుందని అన్నారు. రుచి, సుచితో పాటు ఆరోగ్యకరమైన ఆహారాన్ని ఉద్యోగులకు అందించాలన్నారు. గనిమేనేజర్ రమణారెడ్డి, మేనేజ్‌మెంట్ ట్రైనీ చంద్రకిరణ్ పాల్గొన్నారు.

## సింగరేణి హెల్త్‌క్యాంప్

మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 04 :



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా సింగరేణి సేవాసమితి, వైద్యఆరోగ్య విభాగం సంయుక్త ఆధ్వర్యంలో శనివారం మండలంలోని బుగ్గ గ్రామంలో హెల్త్‌క్యాంప్ నిర్వహించారు. ఈ క్యాంపులో డాక్టర్ ఇన్నయ్య గ్రామస్తులకు వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. అనంతరం పరిసరాల పరిశుభ్రత, సీజనల్‌వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైద్యసిబ్బంది భవానీ, నాగమణి, రవి, మీనా, మారేశ్వరరావు, రాంబాబు, భద్రయ్య, ఎండీయూసఫ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆటా క్యాలెండర్ ఆవిష్కరణ

మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 04 :



పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు శనివారం తన నివాసగృహంలో ఆదివాసీ టీచర్స్ అసోసియేషన్(ఏటీఏ) నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అసోసియేషన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి సహకారంతో కంటి ఆపరేషన్లు

మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 04 :



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా సహకారంతో మండలంలోని రామానుజవరం గ్రామపంచాయతీ పరిధిలో 38మందికి ఉచిత కంటిఆపరేషన్లు నిర్వహించారు. తొలుత కంటివైద్య నిపుణులు జి.సంజీవరావు కంటిపరీక్షలు నిర్వహించి 38మంది గ్రామస్తులకు కంటి ఆపరేషన్లు చేయించినట్లు ఉపసర్పంచ్ బాడిశ సతీష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## షాదీఖానా ఏర్పాటుచేయాలి

**- పినపాక ఎమ్మెల్యే పాయంకు ముస్లిం మైనార్టీ మతపెద్దల వినతి**

మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 04 :



మణుగూరు పట్టణంలో షాదీఖానా, కబరిస్తాన్ ఏర్పాటుచేయాలని కోరుతూ మణుగూరు మండల ముస్లిం మైనార్టీ మతపెద్దలు శనివారం పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ముస్లింమైనార్టీ మతపెద్దలు ఎండీ రహీంపాష, ఎండీ గౌస్‌పాష, ఎండీ ఇస్మాయిల్, ఎండీ ఊమర్, రఫీ, మణుగూరు మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## విజనగరంలో హెల్త్‌క్యాంప్

మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 04 :



మణుగూరు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో శనివారం మండలంలోని విజయనగరం గ్రామంలో హెల్త్‌క్యాంపు నిర్వహించారు. ఈ హెల్త్‌క్యాంపులో డాక్టర్ శివకుమార్, డాక్టర్ సునీల్ గ్రామస్తులకు వైద్యపరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ అనసూయ, హెల్త్ అసిస్టెంట్లు రాంప్రసాద్, శైలజ, వెంకటమ్మ, రాధ తదితరులు పాల్గొన్నారు.

## చైనా మాంజా అమ్మకాలు నిషేధం

**అశ్వాపురం సీ.ఐ అశోక్ రెడ్డి**

అశ్వాపురం టౌన్ ప్రభాతవార్త జనవరి 04:



అశ్వాపురం మండల పరిధిలో ప్రభుత్వం నిషేధించిన చైనా మాంజా విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ అశోక్ రెడ్డి తెలిపారు. మండల పరిధిలో చైనా మాంజా విక్రయాలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించనున్నట్లు ఒక ప్రకటన లో తెలిపారు.చైనా మంజాతో మనుషులతో పాటు పక్షులకు ప్రమాదం పొంచి ఉందన్నారు.చైనా మాంజా తో తలెత్తే అనర్థాల పై అందరికి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. నైలాన్, సింథటిక్ దారాలు పక్షులకు, పర్యావరణానికి, మనుషులకు హాని చేస్తాయని అన్నారు. జాతీయ హరిత ట్రైబ్యునల్ ఆదేశాలను అనుసరించి రాష్ట్రంలో చైనా మాంజా వినియోగాన్ని పూర్తిగా నిషేధించడం జరిగిందని అన్నారు.ఈ యొక్క చైనా మాంజా ను అమ్మినా, రవాణా చేసినా సమాచారం ఉంటే సంబంధిత పోలీస్ స్టేషన్ లకు గాని డయల్ 100 గాని ఫోన్ చేసి తెలపాలని సూచించారు.

## బోగస్‌గా మారిన సన్న రకం ధాన్యం బోనస్

**బీ ఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు**

అశ్వాపురం రూరల్, జనవరి 04, ప్రభాతవార్త.



సన్న రకం ధాన్యానికి ప్రభుత్వం ప్రకటించిన బోనస్ బోగస్ గా మారిందని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్ యాదవ్ విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం దాటిన రైతు రుణమాఫీ పూర్తి స్థాయిలో చేపట్టలేదని, మంత్రులు మాటలకే పరిమితమయ్యారని, మహిళలకు నెలకు 2500 రూపాయలు చెల్లిఇస్తామన్న విషయం మరిచాలని ఆసరా పింఛన్ల పెంపు జరగలేదని, ఇందిరమ్మ ఇండ్లకు సర్వే పేరుతో కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోతే, బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నాలు, ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.

## మండలంలో పర్యటించిన సహకార సంఘ జిల్లా చైర్మన్

పినపాక ప్రభాతవార్త



ఖమ్మం డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వర్లు శనివారం మండలంలో పర్యటించారు. పర్యటనలో భాగంగా ఇ బయ్యారం క్రాస్ రోడ్ లో గల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంను పరిశీలించారు. పిఏసిఎస్ చైర్మన్ రవి శేఖర వర్మ,సెక్రెటరీ, సిబ్బంది ఘన స్వాగతం పలికారు.సొసైటీ సంబంధించిన కార్యకలాపాల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అధ్యక్షులు రవి శేఖర్ వర్మ సొసైటీ కార్యాలయం చుట్టూ ప్రహరీ గోడ, కరకగూడెంలో గోదాం నిర్మాణమునకు అనుమతి ఇవ్వవలసిందిగా వినతి పత్రాలను అందజేశారు. పునర్విభజనలో భాగంగా పిఏసిఎస్ పినపాక (సొసైటీ) మూడు భాగాలుగా చేయుటకు తీర్మానించి పంపించడం జరిగినదని ఆయనకు తెలియజేశారు. అనంతరం సంఘం ఆధ్వర్యంలో జిల్లా చైర్మన్‌ను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో సహకార సంఘ సిఈఓ సునీల్,కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మాంజా దారం విక్రయిస్తే కఠిన చర్యలు

అశ్వాపురంరూరల్, జనవరి 04, ప్రభాతవార్త.

నిషేధిత చైనా మాంజా దారం విక్రయిస్తే చట్టపరమైన చర్యలు చేపడతామని దుకాణా దారులను సిఐ జి అశోక్ రెడ్డి హెచ్చరించారు. శనివారం మండల కేంద్రంలోని కిరాణా దుకాణాలను, ఫ్యాన్సీ షాపులను తనిఖీ చేశారు. మాంజా దారం వలన మనుషులకు, పక్షులకు ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున దీనిని నిషేధించడం జరిగిందని దుకాణదారులకు వివరించారు. గాలిపటాలు ఎగరేసే వారు కూడా దీనిని వినియోగించవద్దని తెలియజేశారు. మండలంలోని దుకాణాలలో మాంజా దారం లభించలేదు.

## మండలంలో పర్యటించిన ఎమ్మెల్యే జారె



అశ్వారావుపేట రూరల్, జనవరి 4 (ప్రభాతవార్త):
స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ శనివారం మండలంలో ముమ్మరంగా పర్యటించి పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ముందుగా మండల పరిధిలోని అనంతారం గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలను సందర్శించిన జారె విద్యార్థులతో మాట్లాడి మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా ఈ ఏడాది ఇంగ్లీష్ మీడియంలో బోధిస్తుండగా విద్యావిధానాన్ని పరిశీలించారు. విద్యార్థులకు అందుతున్న వసతులపై ఆరా తీశారు. అనంతరం మండల కేంద్రం అశ్వారావుపేటలో పర్యటించి ప్రధాన సెంటర్‌లో జరుగుతున్న రోడ్డు విస్తరణ పనులను, కరెంట్ స్తంభాల మార్పిడి గురించి విద్యుత్ అధికారులను పరిశీలించారు. అనంతరం జంగారెడ్డిగూడెం రోడ్‌లో గల క్రైస్తవ ప్రార్థనా మందిరంలో జరిగిన కార్యక్రమంలో జారె పాల్గొన్నారు. ఈ క్రమంలో క్రైస్తవ సోదరులను ఎమ్మెల్యేజారెను ఘనంగా సత్కరించారు. అనంతరం వారి సమస్యలపై జారెకు వివరించగా ఆయన సానుకూలంగా స్పందించారు. అక్కడ నుండి ప్రభుత్వ క్యాంప్ కార్యాలయంలో పాల్వంచ డీఎస్పీ సతీష్ కుమార్, స్థానిక సిఐ కరుణా కర్ ఎస్ఐ యయాతి రాజులతో సమావేశమైన జారె వారితో సమీక్ష సమావేశం నిర్వహించి పలు అంశాలపై చర్చించారు.

## జాతీయ క్రీడాకారుడు రోహిత్‌ను అభినందించిన మల్లిబాబు యాదవ్



కామేపల్లి, జనవరి 4 (ప్రభాతవార్త):
కామేపల్లి మండలం పండితాపురం గ్రామానికి చెందిన వంగివరపు రోహిత్‌శర్మ గత సంవత్సరం డిసెంబర్ 27 నుండి 30వ తేదీ వరకు ఉత్తర్‌ప్రదేశ్,మధురలో జరిగిన టెన్నిస్ క్రికెట్ అండర్ 19 జాతీయ పోటీలలో పాల్గొని అద్భుత ప్రతిభ కనబరిచినందుకు డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ ప్రత్యేకంగా శనివారం అభినందించారు.ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ... క్రీడల వలన మానసిక ఉల్లాసం, ఆరోగ్యంతో పాటు ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని అన్నారు.ఈ రోజులలో పోటీలలో గెలవడం అంటే మామూలు విషయం కాదని, క్రమశిక్షణ, ప్రతిభ ఉంటేనే తప్ప సాధ్యపడదని, ఒక మామూలు సాధారణ పూజారి కుమారుడు ఆ స్థాయికి ఎదగటం చాలా గొప్ప విషయమని, ప్రతి విద్యార్థి స్ఫూర్తిగా తీసుకొని రాణించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బానోతు నర్సింహానాయక్, శీలం పుల్లయ్య, భూక్యా నాగేంద్రబాబు,పాటిబండ్ల ప్రసాద్, బద్దల శేఖర్, రబ్బానీ పాషా, అంబటిపూడి వెంకటేశ్వర్లు, సీతారామాంజనేయశర్మ, మేకల లక్ష్మీనారాయణ, మల్లిఖార్జున్, తిరుపయ్య తదితరులు పాల్గొన్నారు.

## యువతకు స్ఫూర్తిదాయకం స్వామి వివేకానంద

మహబూబాబాద్,జనవరి4,(ప్రభాతవార్త):
నేటి యువతకు స్వామి వివేకానంద స్ఫూర్తిదాయకమని మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్, ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్‌రావుల అన్నారు. శనివారం మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి అధ్యక్షతన స్థానిక బస్టాండ్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన స్వామి వివేకానంద విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ వివేకానందుడు మాసించిన ప్రతి మార్గం దేశ హితం కోసమే అన్నారు. వారి బోధనలు యువతలో దేశభక్తిని, ఆత్మస్థైర్యాన్ని పెంపొందించేలా చేశాయన్నారు. వారి అడుగుజాడల్లో నడిచి ఉన్నత శిఖరాలకు చేరుకోవాని యువతకు సూచించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, వార్డు కౌన్సిలర్లు, వివిధ కుల సంఘాల నాయకులు, జిల్లా నాయకులు, యూత్ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

## నిర్వాసితులను ఆదుకోవాలి..



ఇల్లందు అర్బన్, డిసెంబర్ 4, (ప్రభాతవార్త :
సింగరేణి సంస్థ కొత్తగా ఏర్పాటు చేయబోయే జెకె 5 ఓసి పూసపల్లి విస్తరణ ఓపెన్ కాస్ట్ లో నిర్వాసితులను అన్ని విధాలుగా ఆదుకోవాలని 21 ఫీట్ ఏరియా అఖిలపక్ష కమిటీ శనివారం సింగరేణి జిఎం మీసం కృష్ణయ్యను కలిసి వినతి పత్రం అందించారు. 21 ఫిట్ ఏరియాలో నివసిస్తున్న ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించాలని, నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. తన పరిధిలో ఉన్న సహాయ, సహకారాలు అందిస్తానని జిఎం కృష్ణయ్య అఖిలపక్ష నాయకులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు అబ్దుల్ నబి, పూనెం సురేందర్, వల్లి శ్రీను, మంచాల వెంకటేశ్వర్లు, తాండ్ర నాగరాజు, హరికృష్ణ, ఆలేటి కిరణ్, క్లింటోఫ్, మొగిలి తదితరులు ఉన్నారు.

## కోయగూడెం ఓపెన్ కాస్ట్ లో ఫిట్ మీటింగ్ సమావేశం



టేకులపల్లి, (ప్రభాతవార్త):
కోయగూడెం ఉపరితల గనిలో ఐఎన్టీయూసీ ఆధ్వర్యంలో కార్మికులతో ఫిట్ మీటింగ్ సమావేశం నిర్వహించినట్లు ఆ సంఘం యూనియన్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ త్యాగరాజు, ఇల్లందు ఏరియా వైస్ ప్రెసిడెంట్ జె వెంకటేశ్వర్లు, జనరల్ సెక్రటరీ గోచిగుండ సత్యనారాయణ, బ్రాంచ్ సెక్రటరీ భూక్య నాగేశ్వరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ త్యాగరాజులు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడారు. ఎన్నికల సమయంలో ఐ ఎన్ టి యు సి ఇచ్చిన ఆరు గ్యారెంటీలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ యూనియన్ ముందుకు వెళుతుందని అన్నారు. అదేవిధంగా కార్మికులకు 250 గజాలతో సొంత ఇంటి కల గురించి ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ నిరంతరం మంత్రులతో చర్చించడం జరుగుతుందని అన్నారు. లాభాల వాటా గురించి సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ బలరాం తో మాట్లాడి కార్మికులకు మెరుగైన లాభాల వాటాను ఇప్పించడంలో ఐఎన్టీయూసీ కీలకపాత్ర వహించారని తెలిపారు. కోయగూడెం ప్రాజెక్ట్ అధికారి గోవిందరావు, మేనేజర్ సౌరబ్ సుమన్ ను యూనియన్ ఆధ్వర్యంలో కలిసి కార్మికుల సమస్యల గురించి మాట్లాడడం జరిగిందని తెలిపారు. అనంతరం నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి ఆర్గనైజింగ్ సెక్రటరీ రామారావు, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ బాసు, వర్క్ మెన్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, షిఫ్ట్ ఇన్ చార్జీలు, క్లబ్ సెక్రటరీలు, సేఫ్టీ కమిటీ సభ్యులు, మైన్స్ కమిటీ సభ్యులు, యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బాలల చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

మహబూబాబాద్,జనవరి4,(ప్రభాతవార్త):
బాలల చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ సురేష్, జూనియర్ సివిల్ జడ్జి తిరుపతిలు అన్నారు. శనివారం పారాలీగల్ వాలంటీర్లు, ప్యానల్ అడ్వకేట్స్, బాలరక్షాభవన్‌కు చెందిన కమిటి సభ్యులు, చిల్డ్రన్ హోమ్ నిర్వాహకుల చేత అవగాహన కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో చిన్నపిల్లల మనస్తత్వం, వారి ఎదుగదలలో ఎదుర్కొనే ఇబ్బందులు తనంతరం తప్పుదోవ పట్టడం, క్రిమినల్ కేసుల్లో నేరస్తులుగా మిగిలిపోవడం, జువైనల్ హోమ్‌లో చేరడం, చదువు కొనసాగింపు తదితర కార్యక్రమాలపై పిల్లల్ని ఏ విధంగా ఆదుకోవాలి, వారిని ఏ విధంగా ఆదుకోవాలి, ఎలాంటి రక్షణ కార్యక్రమాలు ఇప్పించాలనే అంశంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్‌గా జిల్లా కోర్టుకు చెందిన అడ్వకేట్ చెన్న మల్లారెడ్డి, బాలుర చిల్డ్రన్ హోమ్ సూపరింటెండెంట్ సునిల్, సిడబ్ల్యూసి చైర్‌పర్సన్ నాగవాణి, సిడబ్ల్యూసి మెంబర్ డాక్టర్ అశోక్, దాసరి నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లెందు వార్త



### ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## హెల్మెట్ పెట్టుకొని ప్రాణాలు కాపాడుకోండి..

### రోడ్డు భద్రత వారోత్సవాలలో డి.ఎస్.పి చంద్రబాను



ఇల్లందు, డిసెంబర్ 4, (ప్రభాత వార్త:
ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించి ప్రమాదాల బారి నుండి బయటపడి ప్రాణాలు రక్షించుకోవాలని డి.ఎస్.పి చంద్రబాబు సూచించారు. ఈనెల ఒకటి నుండి 31వ, తారీకు వరకు జరుగుతున్న రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా శనివారం కొత్త బస్టాండ్ ఏరియాలోని ద్విచక్ర వాహనదారులకు, ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని, లైసెన్స్ లేని వారు లైసెన్సులు తీసుకోవాలని తెలిపారు. ఆటో డ్రైవర్లు మద్యం సేవించి అజాగ్రత్తగా వాహనాలను నడుపుతున్నారని అన్నారు. డ్రైవర్లు విధిగా యూనిఫామ్ ధరించాలని, ఆర్ సి బుక్, ఇన్సూరెన్స్ లేకుండా ఆటో డ్రైవర్లు డ్రైవింగ్ చేయొద్దని తెలిపారు, హెల్మెట్ లేకపోవడంతో అనేక ప్రమాదాలు జరిగే ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. ఈ కార్యక్రమంలో బత్తుల సత్యనారాయణ, ఎస్సైలు సందీప్, నాగుల్ మీరా, పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## హమాలి కార్మికుల జిఓ ను అమలు చేయాలి..



ఇల్లందు, డిసెంబర్ 4, (ప్రభాతవార్త):
సివిల్ సప్లై కమిషనర్ కు, జేఏసీ నాయకులు మధ్య జరిగిన ఒప్పందం ప్రకారం జీవోను వెంటనే విడుదల చేయాలని జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. సివిల్ సప్లై, హమాలి కార్మికుల వేతనాల జీవోను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ గత నాలుగు రోజులుగా నిరవధిక సమ్మెలో కార్మికులు పాల్గొన్నారు. శనివారం జిసిసి గోడౌన్ వద్ద కార్యక్రమంలో జేఏసీ నాయకులు కార్మికుల ఉద్దేశించి మాట్లాడారు. ఎన్నికల సమయంలో రేవంత్ రెడ్డి ఇచ్చిన వాగ్దానాలను అధికారంలోకి వచ్చిన తర్వాత పట్టించుకోవడం లేదన్నారు. వెంటనే జరిగిన ఒప్పందాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు దేవరకొండ శంకర్, తాళ్లూరు కృష్ణ, యాకుబ్ షావలి, మల్లెల వెంకటేశ్వర్లు, సదానందం, మధు, వీరన్న, రామ్మూర్తి, గాంధీ, శ్రీను, సీతారాములు తదితరులు ఉన్నారు.

## సీఎం సలహాదారులు వేం నరేందర్‌రెడ్డిని కలిసిన రామ్‌రెడ్డి గోపాల్‌రెడ్డి

కామేపల్లి, జనవరి 4 (ప్రభాతవార్త):



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సలహాదారులు వేం నరేందర్‌రెడ్డిని తెలంగాణ అగ్రికల్చర్ కమిషన్ డైరెక్టర్ రామ్‌రెడ్డి గోపాల్‌రెడ్డి శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా నరేందర్‌రెడ్డికి పూలబొకే అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు గోపాల్‌రెడ్డి తెలిపారు.

# తెలంగాణ టు ఆంధ్రా దళారుల చేతిలో మోసపోతున్న రైతాంగం
## గిట్టుబాటు ధరల్లేక విల విల చెస్ బిల్లులు లేకుండా తరలుతున్న వేరుశనగ

*దమ్మపేట రూరల్, జనవరి 04, ప్రభాతవార్త :*

కష్టమొకరిది, దాని ఫలితం దళారులది. చివరకు రైతులకు మిగిలేది మాత్రం అప్పుల చిట్టా ఒకటే అన్నట్లుగా ఉంది వేరుశనగ రైతుల ధీనపరిస్థితి. ఒక వైపు అకాల వర్షాలతో గత సంవత్సరం అప్పులుపాలైతే, నేడు పండించిన పంటలకు సరైన గిట్టుబాటు ధరలేక రైతులు విల విల లాడుతున్నారు. దమ్మపేట మండలంలోనే వేరుశనగ రైతులు దాదాపుగా వేల ఎకరాల్లో సాగు చేశారు. ప్రకృతి సహకరించిందను కుంటున్న సంబరంతో రైతులు ఆనందంగా ఉండాలో లేక పండించిన పంటలకు సరైన గిట్టుబాటు ధరలేనందుకు విచారించాలో తెలియని అయోమయంలో మండల రైతులు గోలపెడుతున్నారు. తెలంగాణ ప్రాంతంలో సరైన ప్రభుత్వ ప్రోత్సాహం లేనందున ప్రక్కనే ఉన్న ఆంధ్రా ప్రాంతానికి చెందిన దళారుల చేతిలో చిక్కుకుంటున్నట్లు రైతులు తమ ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. వేరుశనగ పంటను కొనుగోలు చేసే దళారులు అందరూ ఒక్కటే మాటపై ఉండి సిండికేట్ గా మారి రైతులనుండి అతి తక్కువ ధరతో వేరుశనగ కొనుగోలు చేస్తున్నట్లు రైతులు ఆవేధన చెందుతున్నారు. గత సంవత్సరం తో పోలిస్తే ఈ సంవత్సరం సగానికి సగం ధరను తగ్గించి రైతులను అడ్డంగా దోచుకుంటున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. గత ఏడాది క్వింటా వేరుశనగ ధర 8400 వరకు ఉంటే ఈ ఏడాది 5వేలనుండి 6500 వరకు మాత్రమే పలుకుతుండటంతో పెట్టుబడికి కూడా రావడంలేదని నిరాశలో ఉన్నారు. అదీ కూడా పంట తేమ లేకుండా మంచిగా ఉన్న వాటికి మాత్రమే 6500 వస్తుందని, ఏ మాత్రం తేమ



ఉన్నా లేక గింజలు సచ్చు ఉన్నా 5 వేల వరకే అమ్మవలసి వస్తుందని రైతులు తమ గోడు వినిపిస్తున్నారు.

**ఆంధ్రా దళారుల చేతిలో మోసపోతున్న తెలంగాణ రైతులు :............**

తెలంగాణ రైతులు పండించిన వేరుశనగ పంటను కొనుగోలు చేయాల్సింది ఆంధ్రా వ్యాపారులు కావడం చేత చాలా ఘోరంగా వారి చేతిలో తెలంగాణ రైతులు మోసపోతున్నారని రైతులు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. బాగా దిగుబడి వచ్చిందనుకుంటే దానికి సరిపడా గిట్టుబాటు ధరలను ఆంధ్రా వ్యాపారులు, దళారులు నిర్ణయిస్తుంటే రైతులు ఏమి చేయాలో తెలియని పరిస్థితి. దళారులు అంతా సిండికేట్ గా మారి ఆంధ్రా నుండి ప్రత్యేకంగా వెహికల్స్ ద్వారా తరలిస్తున్నారని, ఒక వైపు కాతా లో మోసం చేస్తూ, మరొక వైపు నిర్ణీత ధరలలో కూడా మోసం చేస్తూ తెలంగాణ రైతులను అడ్డంగా దోచుకుంటున్నారని నిరాశలో రైతులు ఉన్నారు. పెట్టుబడికి తగిన విధంగా గిట్టుబాటు ధరలు రావడంలేదని రైతులు మనోవేధనకు గురవుతున్నారు. ఎకరానికి దాదాపుగా లక్ష రూపాయలు ఖర్చు ఉంటుందని, కానీ ఎకరాకు కనీసం 80 వేలు కూడా ఆదాయం రావడంలేదని రైతులు వాపోతున్నారు. దానికి తోడుగా ఆంధ్రా దళారులు దొరికినకాడికి దోచుకో అన్న చందంగా



మోసపోతున్న రైతులను మరింతగా మోసం చేస్తున్నారని, వేరే ప్రత్యామ్నయం లేకపోవడంతో వారికే విక్రయించాల్సి వస్తుందని రైతులు తమ గోడు వెళ్ళదీస్తున్నారు.

**చెస్ బిల్లులు లేకుండా తరలుతున్న వేరుశనగ:**

ఆంధ్రా నుండి నేరుగా వస్తున్న వాహనాలు రైతుల పంట పొలాల దగ్గరకు వెళ్ళి లోడ్ చేసుకుంటాయి. వాటిని రైతు సమక్షంలో మండల కేంద్రంలో ఉన్న వే బ్రిడ్జిల దగ్గర కాతా వేయించి రైతుకు చూపిస్తారు. అంతే .. ఆ తర్వాత తెలంగాణ బోర్డర్ దాటాలంటే తప్పని సరిగ్గా బోర్డర్ వ్యవసాయ చెక్‌పోస్టులో చెస్ కట్టాల్సిందే.వే బిల్స్ లేకుండా చెస్ చెల్లించకుండానే ఆంధ్రా మిల్లులకు వేరుశనగ తరలుతుందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీని వలన వ్యవసాయ మార్కెట్‌కమిటీకి రావాల్సిన ఆదాయం రాకపోగా దళారుల జేబులకు ద్వారాలు తెరుచుకుంటున్నాయని విమర్శలు వినిపిస్తున్నాయి. ఆంధ్రా దళారుల ద్వారా తెలంగాణ రైతాంగానికి, స్థానికంగా ఉన్న ట్రాన్స్‌పోర్టు యాజమాన్యానికి ఆంధ్రా వ్యాపారుల ద్వారా తలనొప్పిగా మారినట్లు చర్చించుకుంటున్నారు.




## ఆల్ ఇండియా డిమాండ్ డే పోస్టర్ ఆవిష్కరణ



*దమ్మపేట, జనవరి 4 ప్రభాతవార్త:*

పలు డిమాండ్ల సాధనకై జనవరి 9న నిర్వహించతలపెట్టిన ఆల్ ఇండియా డిమాండ్ డే పోస్టర్‌ను మండల కేంద్రం దమ్మపేట మాస్‌లైన్ పార్టీ కార్యాలయంలో శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అఖిల భారత ఐక్య రైతు సంఘం జిల్లా కార్యదర్శి కల్లూరి కిషోర్, మాస్‌లైన్ డివిజన్ కార్యదర్శి జి ప్రభాకర్‌లు మాట్లాడుతూ కేంద్రం పదేళ్ళలో రైతుల ఆదాయం ఐదింతలు పెంచామని ఫలితంగా రైతులు సంపన్నులయ్యారని కేంద్రం ఊదర గొడుతుందన్నారు. కాని వాస్తవ పరిస్థితి దానికి విరుద్ధంగా ఉందన్నారు. ఈ క్రమంలో పలు డిమాండ్ల సాధనకై జనవరి 9న ఎఐయుకెఎస్ ఆధ్వర్యంలో దేశవ్యాప్త రైతాంగ ఉద్యమాన్ని చేపట్టిందని ఈ ఉద్యమంలో రైతులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాస్‌లైన్ జిల్లా నాయకులు అమర్లపూడి రాము, పండూరి వీరబాబు, నకిరికంటి నాగేశ్వరావు, యర్రగొర్ల రామారావు, కంగాల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## 4వ రోజుకు చేరిన హమాలీల సమ్మె



*దమ్మపేట, జనవరి 4 ప్రభాతవార్త:*

పలు డిమాండ్ల సాధనకై తెలంగాణ సివిల్ సప్లై, జిసిసి హామాలీ కార్మికుల యూనియన్ పిలుపు మేరకు హమాలీ కార్మికులు చేపట్టిన సమ్మె వవ రోజుకు చేరింది. స్థానిక జిసిసి కార్యాలయం వద్ద హమాలీలు చేస్తున్న సమ్మె శిబిరాన్ని ప్రజాపంథా నాయకులు సందర్శించి మద్దతు తెలిపారు. జిసిసి హమాలీలతో ది.03.10.2024న చేసుకున్న ఒప్పందాల ప్రకారం వారికి రావలసిన ఏరియల్స్ మొత్తం వెంటనే చెల్లించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, పిఎఫ్ సౌకర్యం కల్పించాలని కోరారు. కార్మిక సంఘాలతో చర్చలు జరిపి వారి న్యాయమైన డిమాండ్‌లను పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాస్‌లైన్ జిల్లా నాయకులు అమర్లపూడి రాము, పండూరి వీరబాబు, గోకినేపల్లి ప్రభాకర్, రెక్కల అనిల్ కుమార్, నాగమణి పాల్గొన్నారు.

## కామన్ ఎంట్రన్స్ టెస్ట్ ఫ్లెక్సీ ఆవిష్కరించిన ఎమ్మెల్యే



*దమ్మపేట, జనవరి 4 ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రానున్న విద్యా సంవత్సరంలో 5వ తరగతి ప్రవేశాలకు గాను రూపొందించిన కామన్ ఎంట్రన్స్ టెస్ట్‌కు సంబంధించిన ఫ్లెక్సీలను అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ శనివారం ఆవిష్కరించారు. మండలంలోని గండుగులపల్లి క్యాంప్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే జారె మాట్లాడుతూ గురుకులాల్లో ఇంగ్లీష్ మీడియం విద్యను 5వ తరగతి నుండి అభ్యసించడానికి గాను ప్రభుత్వం ముందుగా ఎంట్రన్స్ టెస్ట్ నిర్వహిస్తుందని అన్నారు. మెరుగైన విద్యను అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషిచేస్తుందని పేర్కొన్నారు. అనంతరం క్యాంప్ కార్యాలయంలో ప్రజాపాలన కార్యక్రమం నిర్వహించి పలువురి వద్ద దరఖాస్తులను స్వీకరించారు.

## ధనవంతులకు చుట్టాలుగా మారిన రెవెన్యూ చట్టాలు



*అశ్వారావుపేట రూరల్, జనవరి 4 ప్రభాతవార్త:*

రెవెన్యూ చట్టాలు కొందరి అవినీతి అధికారుల మూలాన ధనవంతులకు చుట్టాలుగా మారాయని సిపిఎం జిల్లా కమిటి సభ్యులు కొక్కెరపాటి పుల్లయ్య పేర్కొన్నారు. శనివారం మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ధరణి అని, నేడు కాంగ్రెస్ ప్రభుత్వంలో భూ భారతి అని పేరు మార్చినంత మాత్రాన రైతుల వెతలు మారవని అన్నారు. రెవెన్యూ చట్టాలు పగడ్బంధీగా అమలు చేస్తేనే రైతులకు మేలు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో చిరంజీవి, సోడెం ప్రసాద్, గంగరాజు, గోవిందు, సూరిబాబు, వెంకటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## పామాయిల్ ఫ్యాక్టరీని తనిఖీ చేసిన ఆయిల్‌ఫెడ్ చైర్మన్



*దమ్మపేట, జనవరి 4 ప్రభాతవార్త:*

మండల పరిధిలోని అప్పారావుపేట పామాయిల్ ఫ్యాక్టరీని తెలంగాణ రాష్ట్ర ఆయిల్‌ఫెడ్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి శనివారం తనిఖీ చేశారు. ఈ నేపథ్యంలో కర్మాగారంలో జరుగుతున్న పనులు, క్రషింగ్ విధానం, మిషనరీ పనితీరు, వార్షిక లావాదేవీలపై స్థానిక అధకారులను అడిగి తెలుసుకున్నారు. ఈ నేపథ్యంలో పలు అంశాలపై స్థానిక ప్లాంట్ సిబ్బందికి పలు సూచనలు, సలహాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్ సుధాకర్ రెడ్డి, మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి, సిబ ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కొండరెడ్ల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక





*దమ్మపేట, జనవరి 4 ప్రభాతవార్త:*

గిరిజన కొండరెడ్ల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని పూసుకుంట గిరిజన గ్రామంలో భూగర్భ జలశాఖ ద్వారా మంజూరు చేసిన బోరు బావులను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ క్రమంలో ఆయన మాట్లాడుతూ గ్రామంలో వ్యవసాయ రంగం ద్వారా ఆర్థికంగా బలోపేతం చేయడానికి అవసరమైనటువంటి బోర్లను గ్రామస్థులకు మంజూరి చేయడంజరిగిందన్నారు. గిరిజన ప్రాంతాలను అభివృద్ధి చేయాలనే ప్రత్యేక లక్ష్యంతో మీకోసం అధికంగా నిధులు కేటాయించి ప్రభుత్వ పథకాలను అందిస్తుందని అన్నారు. ప్రభుత్వం అందించే ప్రతీ పథకాన్ని పూర్తిస్థాయిలో వినియోగించుకొని ఆర్థికంగా బలోపేతం కావాలన్నారు. అనంతరం గ్రామస్థుల అభ్యర్థన మేరకు పూసుకుంట పంచాయతీలోని కట్టుకూరు ప్రభుత్వ పాఠశాలను ఎమ్మెల్యే జారె సందర్శించారు. పాఠశాలలో విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగి తెలుసుకోగా వారి వద్ద నుండి ఎటువంటి సమాధానం లేక పోవడంతో ఉపాధ్యాయుడు విధుల పట్ల నిర్లక్ష్యం అధికారులు ఆరా తీసి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## సిపిఐ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు

*అశ్వారావుపేట రూరల్, జనవరి 4 ప్రభాతవార్త:*

సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో2025 నూతన సంవత్సర వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి సయ్యద్ సలీమ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పలువురికి పంపిణీ చేశారు. ఈ నూతన ఏడాది మీ జీవితాల్లో ఆరోగ్యం, ఆనందం, శాంతి, చేకూరాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గన్నెన రామకృష్ణ, వగ్గెల అర్జున్‌రావు, దోమల అనిల్, మున్నా, సంజయ్, సత్యవతి, సూర్య కుమారి, శ్రావణి, రోహిణి, చెన్నారావు, రాజుబాబు పాల్గొన్నారు.

# మాదారం జెడిపిఎస్ పాఠశాలలో ముగిసిన విద్యా వైజ్ఞానిక ప్రదర్శన

కారేపల్లి జనవరి 4 ప్రభాతవార్త

సింగరేణి మండలం మాదారం టోర్నమెంట్ టౌన్షిప్ జె డి ఏవి పాఠశాల యందు విద్యా వైభవ్" పేరుతో శుక్ర, శని వారాలు రెండు రోజులపాటు నిర్వహించిన "విద్యా వైజ్ఞానిక, విషయ ప్రదర్శన" శనివారం ముగిసింది. ఏర్పాటుచేసిన అంశాలు అతిథులను విద్యార్థిని విద్యార్థులను తల్లిదండ్రులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ ప్రదర్శనలో తెలుగు ,హిందీ, ఇంగ్లీష్ భాషాంశాలతో పాటు మ్యాథ్స్ ,సైన్స్, సోషల్ సబ్జెక్టులకు సంబంధించిన వివిధ ప్రాజెక్టులు ఆర్ట్, క్రాఫ్టు కు సంబంధించిన వివిధ సృజనాత్మక మోడల్స్ ను విద్యార్థులు అద్భుతంగా ప్రదర్శించారు. ప్రారంభ కార్యక్రమాన్ని మాధారం స్టీల్ ప్లాంట్ డీ.జీ.ఎం. బి.యు.వి ఎన్. రాజు దీప ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం అతిథులు, విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు, సమీప పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఈ విద్యా వైభవ్ ని తిలకించి ప్రదర్శనలను అభినందించారు. పురాతన నాణేల ప్రదర్శన భారతీయ ప్రముఖ కట్టడాలైన తాజ్ మహల్, పార్లమెంట్ బిల్డింగ్, ఇండియా గేట్, చార్మినార్,



కాకతీయ తోరణం, అదేవిధంగా భారతీయ సంస్కృతిని ప్రతిబింబించే పండుగలు,నృత్య రీతులు, రామాయణంలోని వివిధ ఘట్టాలు, అలరింప చేశాయి అయోధ్యలోని రామ మందిరం నిర్మాణ ప్రతిరూపం, చంద్రయాన్ ప్రాజెక్టులు చూపరులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా మాధారం స్టీల్ ప్లాంట్ డీజీఎం బియువిఎన్ రాజు మాట్లాడుతూ ప్రాచీన సంస్కృతిని ప్రతిబింబిస్తూ ఆధునిక విజ్ఞానానికి అద్దం పట్టేలా విద్యార్థులు ప్రదర్శించిన అంశాలను ప్రశంసించారు. ఇలాంటి ప్రదర్శన వల్ల విద్యార్థులలో ఆలోచనాశక్తి, సృజనాత్మకత, సామాజిక స్పృహ, దేశభక్తి, ఆధునిక విజ్ఞానం పట్ల ఆసక్తి పెరుగుతాయని తద్వారా విద్యతో పాటుగా విజ్ఞానాన్ని కూడా పొంది మంచి పౌరులుగా ఎదుగుతారని కొనియాడారు. విద్యార్థులను వారికి మార్గదర్శనం చేసిన



ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులను అభినందించారు. అనంతరం విద్యార్థులచే ప్రదర్శించబడిన సాంస్కృతిక కార్యక్రమాలో ఏకపాత్రాభినయాలు, నృత్యాలు, అందరిని విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ కే.మాధవి, సీనియర్ ఉపాధ్యాయులు పి. నరసింహారావు, ఉదయ్ కుమార్, వీరబాబు, దామోదర్ రావు, శ్రీనివాస్, యశోద, గణేష్ పాల్గొన్నారు. వీ ఎస్పీ మేనేజర్లు పిఎస్ఎస్ శ్రీనివాస్, చిట్టి రాజు, హరిబాబు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీప్రణవి ఫిల్లింగ్‌స్టేషన్‌ను ప్రారంభించిన పువ్వాళ్ళ దుర్గాప్రసాద్



వైరా, జనవరి04,ప్రభాతవార్త:

వైరా మండలం రెబ్బవరం గ్రామం నందు నూతనంగా ప్రారంభించిన ఇండియన్ ఆయిల్ పెట్రోల్ డిజిల్ బ్యాంక్‌ను ప్రారంభోత్సవానికి చీఫ్ గెస్ట్‌గా హాజరై రిబ్బన్ కట్‌చేసి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ ప్రారంభించారు. ఈస ందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ నూతన వ్యాపారాన్ని ప్రారంభించిన ఉబ్బనపల్లి నాగరాజు వ్యాపారం దినదినాభివృద్ధి చెందాలని వారికి ప్రత్యేకమైన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఓబిసి అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, రాంపూడి రోశయ్య, పాలేటి నర్సింహారావు, వైరా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు, పొదిల హరినాథ్, సూరంపల్లి రామారావు, మట్టూరి వెంకటేశ్వరరావు, బోళ్ళ గంగారావు, వైరా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు పమ్మి అశోక్, పల్లపు కొండలు, పసుపులేటి మోహన్‌రావు, షేక్ సైదా, ఏవిఎస్.నాగేశ్వరరావు, కోసూరి శ్రీను రాయల పుల్లయ్య, తేళ్లూరి వీరయ్య, మున్నాయాదవ్, నల్లమోతు అజయ్, మెరుగు వెంకటి, సాదం రామారావు, వేల్పుల మురళి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల పక్షాన పోరాడుతున్న సిపిఐ(ఎం)ను ఆదరించండి

వైరా, జనవరి04,ప్రభాతవార్త:

ప్రజల పక్షాన నికరంగా నిలబడి ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాడుతున్న సిపిఐ(ఎం) పార్టీని ఆదరించాలని, భవిష్యత్తులో నిర్వహించే పోరాటాల్లో కలిసి రావాలని, సిపిఐ(ఎం) బలపడితేనే ప్రజల సమస్యలు పరిష్కారం అవుతాయని సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం అన్నారు. శనివారం ఇంటింటికి సిపిఎం కార్యక్రమాన్ని వైరా మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డు గండగలపాడు గ్రామంలో ఆయన ప్రారంభించారు. ప్రజా సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కారం కోసం భవిష్యత్తులో అనేక పోరాటాలు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తామని అన్నారు. ఇంటింటికి సిపిఎం కార్యక్రమాన్ని ప్రజలు ఆదరించి ఉద్యమాలను బలపరచాలని భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్, వైరా పట్టణ కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు, డివిజన్ కమిటీ సభ్యురాలు మచ్చా మణి, శాఖకార్యదర్శి గుమ్మా నర్సింహారావు, పార్టీ పట్టణ నాయకులు మల్లెంపాటి రామారావు, కామినేని రవి, పల్లెబోయిన వెంకటేశ్వర్లు, పల్లెబోయిన కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ స్థలాలు ప్రజాప్రయోజనం కోసం వినియోగించండి

కారేపల్లి, జనవరి4: ప్రభాతవార్త

మండల కేంద్రమైన సింగరేణిలో ప్రభుత్వ స్థలాలు ప్రజా ప్రయోజనం కోసం వినియోగించాలని భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు తురక నారాయణ శనివారం మండల తహశీల్దార్ సంపత్ కుమార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ కారేపల్లి గ్రామంలోని పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం వద్ద ఉన్న ప్రభుత్వ భూమిని కబ్జా చేసేందుకు అనేకమంది ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. కారేపల్లి లో ప్రభుత్వ కార్యాలయాలు ఏర్పాటు చేసేందుకు స్థలాలు లేక ఇబ్బందులు పడుతున్నారని. ఉన్న స్థలాన్ని కాపాడాల్సిన బాధ్యత గ్రామస్తులతో పాటు అధికారుల పైన ఉందన్నారు. ఏళ్ళ తరబడి బీసీ విద్యార్థులకు హాస్టల్ లేక అద్దె భవనంలో సాగుతుంటే ఇటీవల కాలంలో ప్రభుత్వ స్థలంలో బీసీ హాస్టల్ నిర్మాణం కోసం ప్రతిపాదన పంపించగా ప్రభుత్వం సదరు స్థలాన్ని బీసీ హాస్టల్ కు కేటాయిస్తున్నట్లు ఇప్పటికే బోర్డు పెట్టిందన్నారు. అయినా ఆ స్థలాన్ని ఆక్రమించుకునేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని, వాటిని ప్రభుత్వాధికారులు అడ్డుకొని గ్రామములోని ప్రజలందరి అవసరాల కోసం ఉపయోగపడే విధంగా నిర్మాణాలు చేపట్టాలన్నారు. ప్రభుత్వ స్థలాలతో పాటు పంచాయతీ బావి, పరిసర స్థలాలను సైతం పరిరక్షించేందుకు చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ జార్జ్, వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

# గడ్డి మందు తాగి వైద్య చికిత్స పొందుతూ మృతి

కారేపల్లి జనవరి 4 ప్రభాతవార్త

సింగరేణి మండలం క్షేత్రం తండా కు చెందిన జాటోత్ రాణి గడ్డిమందు తాగిన క్రమంలో వైద్య చికిత్స పొందుతూ శనివారం మృతి చెందింది . కుటుంబ సభ్యుల కథనం ప్రకారం గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఈనెల రెండవ తేదీన గడ్డి మందు తాగగా కుటుంబ సభ్యులు వైద్య చికిత్స నిమిత్తం కొత్తగూడెం వి కేర్ ఆస్పత్రికి తీసుకెళ్లి కుటుంబ సభ్యులు వైద్యం చేయించారు. అయితే పరిస్థితి కుదుటపడకపోవడంతో మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందినట్లు తెలిపారు. మృతురాలు తండ్రి గుగులోతు లాలియా ఫిర్యాదు మేరకు తన కూతురు గత నాలుగు సంవత్సరాలుగా తలనొప్పితో బాధపడుతూ ఆరోగ్య హాస్పిటల్ లో వైద్య చికిత్స పొందుతున్నట్లు తెలిపారు. దీనికి సంబంధించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కారేపల్లి ఎస్సై రాజారామ్ తెలిపారు.






## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

# టి పి టి ఎఫ్ డైరీ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

కారేపల్లి జనవరి 4 ప్రభాతవార్త

మండల కేంద్రమైన కారేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో శనివారం తెలంగాణ ప్రోగెసివ్ టీచర్స్ ఫేవరేషన్‌ఆధ్వార్యంలో 2025నూతన సంవత్సర క్యాలెండర్, డైరీఖిని మండల నోడల్ అధికారి. కర్నాటి శ్రీనివాసరావుగిశిగిని జిల్లా ఉపాధ్యక్షులు జి వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు. ఈ కార్యక్ర మంలో మండల అధ్యక్ష, ప్రధాన కార్యదక్షులు మల్లం హరీష్ బానోత్ శ్రీను నాయకులు శ్యామ్ సుందర్, వాగంటే నాగేశ్వరరావు దామోదర్ రావు, గుజాపవరం వెంకటేశ్వర్లు, సుఖాకర్ రాచకట్ల మల్లేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా పిల్లలు నడుచుకోవాలి

కారేపల్లి,జనవరి 04 ప్రభాతవార్త

తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా పిల్లలు నడుచుకోవాలని చదువుతోపాటు విద్యార్థులకు క్రీడలు అవసరమని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి రవిబాబు అన్నారు.శనివారం కారేపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించారు. సీఎం కప్ క్రీడల్లో జిల్లా,రాష్ట్రస్థాయిలో బహుమతిని పొందిన జయంత్ కు కళాశాల ప్రిన్సిపాల్ విజయ కుమారి ప్రోత్సాహక బహుమతిని కే.రవిబాబు చేతుల మీదగా అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ మానసిక ఉల్లాసానికి క్రీడలు దోహదం చేస్తాయన్నారు దీని కనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం..గ్రామాల్లో ఉన్న క్రీడాకారుల నైపుణ్యాన్ని బయటకు తీసేందుకు ఇటీవల సీఎం కప్ క్రీడలను నిర్వహించిందన్నారు. ప్రభుత్వం క్రీడాకారులను గుర్తించేందుకు ఇలాంటి

# బాధిత కుటుంబానికి 10వేల రూ.ఆర్థిక సాయం

కారేపల్లి,జనవరి 4 ప్రభాతవార్త

బాధిత కుటుంబానికి పదివేల రూపాయల ఆర్థిక సాయం అందజేసి ఆ కుటుంబానికి అండగా నిలిచారు బాగం రూపా నాగేశ్వరరావు దంపతులు. మాదారం గ్రామానికి చెందిన కోయిల రాములు ఇటీవల ఆరోగ్యంతో మృతి చెందడంతో వారి కుటుంబానికి పదివేల రూపాయలను గుర్రం కిట్టు చేతుల మీదుగా అందజేశారు.వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.ఈ కార్యక్రమంలో నాగండ్ల సీతయ్య,తాళ్లూరి రాంబాబు,కొత్త తండా మంగీలాల్,అజ్మీర సుక్య,నిదిగొండ వెంకన్న, తదితరులు ఉన్నారు

# ఘనంగా అయ్యప్పల ఇరుముడి



కారేపల్లి,జనవరి 04 ప్రభాతవార్త

గురు స్వామి కారేపల్లి మండల పరిధిలోని రంగురాళ్ల భాగ్యనగర్ తండాలో రామాలయంలో 41 రోజుల పాటు దీక్ష ముగింపుకొని శనివారం ఆంజనేయస్వామి దేవాలయం వద్ద గురు స్వామి బానోత్ లింగ స్వామి ఆధ్వర్యంలోఇరుముడి కార్యక్రమం నిర్వహించారు.స్థానిక నాయకులు పోలంపల్లి మాజీ సర్పంచ్ బద్రునాయక్,ఆలోత్ ఈశ్వరి నందరాజు,ఏ ఈ మోతిలాల్,మాజీసర్పంచ్ బన్సీలాల్ లు ఇరుముడి కార్యక్రమంలో పాల్గొని,అయ్యప్ప స్వామికి ధూప దీప నైవేద్యాలతో ప్రత్యేక పూజలు చేసి,ఆ స్వామి ఆశీస్సులు పొందారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియమ నిష్టలతో 41 రోజులపాటు దీక్షలు చేసిన అయ్యప్ప మాలధారులు ఎంతో అదృష్టవంతులని,ఆ స్వామి కరుణా కటాక్ష వీక్షణాలు ఎల్లవేళలా అందరిపై ఉంటాయని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు,స్థానిక ప్రజలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.




సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్

# ప్రజల కోసం పనిచేసే వ్యక్తి దయానంద : వందనపు

సత్తుపల్లి జనవరి 4 (ప్రభాతవా ర్త

జన్మనిచ్చిన పురిటి గడ్డపై ప్రజల కోసం సేవచేసే భాగ్యం అందరికీ ఉండదు అది కేవలం కొందరికే ఉంటుంది ఈ అవకాశం ఇక్కడే పుట్టి ఇక్కడే పెరిగిన డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ కు ఆ భగవంతుడు అవకాశం కల్పించాడని సత్తుపల్లి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు వందనపు సత్యనారాయణ అన్నారు. రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ జన్మదిన వేడుకలు శుక్రవారం ఆర్యవైశ్య కిరాణా మర్చంట్ మండపంలో మండల పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా వేడుకలు నిర్వహించారు. అనంతరంపొలిశెట్టి శివకుమార్ అధ్యక్షతన జరిగిన సభ కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య ప్రముఖులు వందనపు సత్యనారాయణ పై విధంగా అన్నారు. డాక్టర్ మట్ట కుటుంబం



సత్తుపల్లి పట్టణంలో 20 సంవత్సరాల వైద్య రంగంలో నియోజకవర్గ వ్యాప్తంగా పేద వర్గాల ప్రజలకు ఎందరికో వైద్య సేవలు అందించే పేరు తెచ్చుకున్నారని ఈ సందర్భంగా సత్యనారాయణ గుర్తు చేశారు. ప్రజల కోసం పనిచేసే మట్ట కుటుంబంవారి సేవలను గుర్తించి గత ఏడాది జరిగిన ఎన్నికల్లో దయానంద గారి సతీమణి డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ను తొలి మహిళ ఎమ్మెల్యేగా గెలిపించిన చరిత్ర సత్తుపల్లి ప్రజలకే దక్కుతుందని ఆయన అన్నారు. నమ్మిన ప్రజల కోసం పనిచేసే వ్యక్తి డాక్టర్ దయానంద్ అని ప్రజల కోసం అప్పుడు ఇప్పుడు కూడా తోడునీడగా ఉంటూ ప్రజల మధ్య ఉంటూ వారి బాధలు అర్థం చేసుకొని ఏకైక వ్యక్తి డాక్టర్ దయానందని సత్యనారాయణ అన్నారు. ఆయన జన్మదిన రోజున ఆయన మనసు మెచ్చే విధంగా పేదలకు వికలాంగులకు ఉచితంగా మూడు లక్షల రూపాయలు విలువైన సామాగ్రిని ఆయన చేతుల మీదనే పంపిణీ చేసే భాగ్యం మాకు కల్పించారని ఈ సందర్భంగా సత్యనారాయణ ఎమ్మెల్యే దంపతులను అభినందించారు. ఈ కార్యక్రమం లో ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడు సోమిశెట్టి శ్రీధర్ ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబుఏఎంసీ డైరెక్టర్ నడిపెల్లి శ్రీనివాసరావు మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజలా రాణి చల్లగుల్ల నరసింహారావు పలువురు ఆర్యవైశ్య సంఘ ప్రముఖులు హాజరైన వారిలో ఉన్నారు.

# రెండో రోజుకు చేరుకున్న ఇళ్ల స్థలాల పోరాటం

వేంసూర్,జనవరి 4 (ప్రభాతవార్త

వేంసూరు మండల కేంద్రంలో సిపిఐ ఆధ్వర్యంలో నిన్న ప్రారంభమైన ఇళ్ల స్థలాల పోరాటం రెండవ రోజుకు చేరుకుంది.పేదలు పెద్ద ఎత్తున కదిలి గుడిసెలు వేసుకునేందుకు సిద్ధమై గుడిసెలు వేసుకున్నారు.ఈ సందర్భంగా గుడిసె వాసులను ఉద్దేశించి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ మాట్లాడుతూ భూమి సాధించుకునే వరకు ఇళ్ల స్థలం వచ్చేవరకు,పేదలు ఐక్యంగా పోరాడి సాధించుకోవాలని స్వతంత్రం వచ్చి 75 సంవత్సరాలు పూర్తవుతున్నా పేదలకు కూడు,గూడు,గుడ్డ అందించడంలో పాలకులు వైఫల్యం చెందారని,ముఖ్యంగా బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత దేశంలో పేదల పరిస్థితి దయనీయంగా మారిందని,సామాన్య



ప్రజలు బతకలేని పరిస్థితి ఏర్పడిందని,కనీస అవసరాలు కూడా తీరే స్థితి లేదని,నరేంద్ర మోడీ ప్రభుత్వం పేదలను వంచనకు గురి చేసిందని విమర్శించారు.లక్షల కోట్ల రూపాయలు బడా కార్పొరేట్ సంస్థలకు,రైతులు పేదలను పీల్చి పిప్పి చేస్తున్నారని విమర్శించారు.ఈనాడు పేదలు బతకటం బహు కష్టంగా మారిందని ఒక సెంటు స్థలం కూడా కొనలేని స్థితి ఏర్పడిందని,ఈ స్థితిలో సిపిఐ ఆధ్వర్యంలో పేదలు ఐక్యమై ఇళ్ల స్థలాల పోరాటాన్ని కొనసాగిస్తున్నామని ఇళ్ల స్థలాలు,పట్టాలు,ఇళ్లు వచ్చేవరకు పేదలందరూ ఐక్యత ప్రదర్శించి పోరాటంలో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.సిపిఐ ఎర్రజెండా అనేకమంది పేదలకు ఇళ్ల స్థలాలు,సాగు భూములు,పోడు భూములు,పోరాడి సాధించిన ఘనత సిపిఐ కి ఉందని,పేదలు ఐక్యంగా దీన్ని కొనసాగించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మహిళా సమైక్య డివిజన్ కన్వీనర్ షేక్.రంజాన్ బి వేంసూర్ శాఖా కార్యదర్శి లాల్ మహమ్మద్ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు యాగేసిరి.వెంకటేశ్వరరావు,చెన్నారావు,బాలకృష్ణ,ప ల్లమ్మ,హమీద్,అజయ్,రమేష్,సీతమ్మ,వెంకటేష్, సరోజిని,శ్రీలత,అంజమ్మ,యాకూబ్,రాంబాబు,కొ ండల్,చెల్లెమ్మ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత పట్ల విద్యార్థులకు అవగాహన: ఎం వి ఐ,

సత్తుపల్లి జనవరి 4 (ప్రభాతవార్త

ఈనెల1నుంచి 31వ తేదీ వరకు రవాణా శాఖ ఆధ్వర్యంలో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవం కార్యక్రమంలో భాగంగా సత్తుపల్లి మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ జే ఎన్ శ్రీనివాసరావు, సహాయ ఇన్స్పెక్టర్ దినేష్ శుక్రవారం విశ్వశాంతి విద్యాలయంలో విద్యార్థులకు రోడ్డు భద్రత పట్ల అవగాహన కల్పించారు. రోడ్డు భద్రత పట్ల అవగాహన ప్రశ్నలు అడిగి సమాధానాలు చెప్పిన విద్యార్థులకు పుస్తకాలను బహుమతిగా



అందజేశారు. రోడ్డు భద్రతకు సంబంధించి కఠిన ప్రశ్నలకు సైతం సమాధానం చెప్పిన మన్విత్ అనే విద్యార్థికి మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు రూ. 1000 నగదు బహుమతి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యార్థులు రోడ్డు దాటేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. రోడ్డు ప్రమాదం జరిగినప్పుడు వెంటనే అంబులెన్స్, పోలీస్ లకు ఫోన్ చేయడంతో పాటు సహాయక చర్యలు చేపట్టాలని సూచించారు. 18 సంవత్సరాలు లోపు వారు వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమన్నారు. జీబ్రా క్రాసింగ్ లైన్స్, రోడ్డు సిగ్నల్స్ , పట్ల అవగాహన కల్పించారు. హెల్మెట్, సీట్ బెల్ట్ ప్రయోజనాలు వివరించారు ఈ కార్యక్రమంలో విశ్వ శాంతివిద్యాలయం ప్రిన్సిపాల్ పసుపులేటి నాగేశ్వరరావు పాఠశాల సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు .

# ముగిసిన రాష్ట్ర స్థాయి డాన్స్ పోటీలు

సత్తుపల్లి జనవరి 4 (ప్రభాత వార్త

నియోజకవర్గ కేంద్రమైన సత్తుపల్లి బస్టాండ్ ఆవరణలో తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రాల స్థాయిలో శుక్రవారం రాత్రి నిర్వహించిన డాన్స్ పోటీలు దిగ్విజయంగా ముగిశాయి. రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకు మార్ జన్మదిన సందర్భంగా ఆశ స్వచ్ఛంద సంస్థ, సత్తుపల్లి డ్యాన్స్ అసోసియేషన్, మట్ట యువసేన ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ డాన్స్ పోటీలకి రెండు రాష్ట్రాల నుంచి 80 ఎంట్రీలు వచ్చినట్లు నిర్వాహకులు తెలిపారు. మొదటి బహుమతి వెస్టన్ విభాగంలో డీజే మధు నంద్యాల అండ్ ఏకే 9 గ్రూప్స్ కర్నూల్, వీరికి ఆశా స్వచ్ఛంద సంస్థలు 30 వేల రూపాయలు నగదు, కాగా ద్వితీయ బహుమతి జేజీఎస్ సత్తుపల్లి అండ్ గౌరీ గ్రూప్ కోదాడ గెలుపొందగా కిష్టారం కాంగ్రెస్ నాయకుడు నరుకుల అప్పారావు రూ20,000 రూపాయలు తృతీయ బహుమతి లక్ష్మణ్ గ్రూప్ అండ్ గ్రూప్ గెలుపొందగా వీరికి ఆశ స్వచ్ఛంద సంస్థలు రూ 10 వేల రూపాయలు ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ చేతుల మీదుగా విజేతలకు పైన తెలిపిన నగదు అందజేయడం జరిగింది. అదేవిధంగా క్లాసికల్ విభాగంలో మొదటి బహుమతి శ్రీనిధి మరియు హరిణి గెలుపొందగా ద్వితీయ బహుమతి నిపుణ గెలుపొందారు, తృతీయ బహుమతి లక్ష్మి స్నిగ్ధ మరియు మోక్ష శ్రీ గెలుపొందారు. వీరికి కూడా ఎమ్మెల్యే దంపతులు చేతుల మీదుగా బహుమతులు



అందజేయడం జరిగింది. శుక్రవారం రాత్రి జరిగినఈ డ్యాన్స్ ప్రోగ్రాములు తిలకించడానికి చుట్టుపక్కల గ్రామాల నుండి పెద్ద ఎత్తున డాన్స్ అభిమానులు హాజరైనారు. ఈ కార్యక్రమాలలను కిన్నెర మణి సాయి శ్రీనివాస్ గణేశులు ఆధ్వర్యంలో నిర్వహించగా కార్యక్రమం లో ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు మున్సి పల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజలా రాణి కాంగ్రెస్ నరుకుల్ల అప్పారావుగాది చెన్నారావు చల్లగొల్ల నరసింహారావు ఉన్నారు.

## యూటీఎఫ్ స్వర్ణోత్సవ సంబరాలకు వెళుతున్న పతాక జాతా బస్సులకు స్వాగతం



పెనుబల్లి, జనవరి 04, (ప్రభాతవార్త

కాకినాడలో జరుగుతున్న ఏపి యూటీఎఫ్ స్వర్ణోత్సవ సంబరాలకు పతాకా జాత హైదరాబాద్ నుండి నల్గొండ మీదుగా ఖమ్మం నుంచి కాకినాడకు వెళుతున్న పతాకా జాతా బస్సులకు శనివారం పెనుబల్లి యూటీఎఫ్ కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికి, బైక్ ర్యాలీను నిర్వహించి, పెనుబల్లి నుండి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, ఖమ్మం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, జిల్లా కార్యదర్శి వివి. రామారావు, జి వీరస్వామి, కె. శ్రీనివాసరావు, జి. హనుమంతు, ఎం.రాము, బండి రాము, జి. రవికుమార్, ఎస్. పుల్లారావు, టి. రమేష్, ఎస్. వెంకటేశ్వర్లు, మహమ్మద్ రఫి, ఎల్. తిరుపతిరెడ్డి, వై. వెంకటరెడ్డి, ఇ. వెంకట గాంధి తదితరులు పాల్గొన్నారు.

## కల్లూరులో ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించండి



కల్లూరు, జనవరి 04, (ప్రభాతవార్త

కల్లూరు మెయిన్ సెంటర్లో నాలుగు రోడ్ల కూడలి వద్ద జాతీయ రహదారిపై ఇరువైపులా తరచూ ట్రాఫిక్ జామ్ ఏర్పడి వాహనదారులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. కూడలి వద్ద టూ వీలర్ వాహనదారులు, పాదాచారులు ప్రమాదాలకు గురై గాయాలపాలవుతున్నారు. ఈ విషయమై పోలీసులు స్పందించి ప్రతి రోజు ఉదయం, సాయంత్రం సమయంలో ట్రాఫిక్ పోలీసులను ఏర్పాటు చేసి క్రమబద్ధీకరించి ప్రమాదాలు జరగకుండా చూడాలని మండల ప్రజలు, వాహనదారులు కోరుతున్నారు.

## టెలికాం అడ్వైజ్ కమిటీ డైరెక్టర్‌గా యాసా



కల్లూరు, జనవరి 04, (ప్రభాతవార్త

కల్లూరు మండలం చిన్నకోరుకొండి గ్రామానికి చెందిన యాస వెంకటేశ్వరరావుకు అరుదైన పదవి రావడంతో కల్లూరు మండలంలోని చిన్నకోరుకొండి గ్రామస్తులు, కల్లూరు మండల నాయకులు అభినందనలు తెలిపారు.

# సమగ్ర అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం..

## రెవెన్యూ శాఖమంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**కూసుమంచి, జనవరి 4 (ప్రభాతవార్త) :**

ఇందిరమ్మ రాజ్యంలో ఏఒక్కరూ ఇబ్బంది పడొద్దనేది కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. శనివారం మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన లోక్యాతండాలో రూ.15లక్షల నిధులతో నిర్మించనున్న అంతర్గత సీసీ రహదారుల నిర్మాణానికి ఆయన శిలాఫలకం ఆవిష్కరించారు. అనంతరం లింగారాంతండాలో రూ.20లక్షల నిధులతో సీసీ రహదారుల పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాపాలనలో అభివృద్ధి, సంక్షేమం తమ ప్రభుత్వ ధ్యేయం అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ప్రతిఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందాలనేది ఏకైక లక్ష్యంగా పనిచేస్తున్నామని అన్నారు. అధికారులు ఒకరికి ఒకరు



సమన్వయంతో సహకరించుకుని ప్రభుత్వానికి మంచి పేరుతేవాలని సూచించారు. మహిళల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషిచేస్తుందని భరోసా ఇచ్చారు. గుత్తేదారులు సీసీ రహదారులు నాణ్యతగా నిర్మించి, ప్రజల మన్ననలు పొందాలని కోరారు. పనులు సాధ్యమైనంత త్వరగా పూర్తిచేయాలని, నాణ్యతలో రాజీపడొద్దని ఆయన సూచించారు. అనంతరం ధర్మతండా సమీపంలోని శ్రీలక్ష్మీతిరుపతమ్మ దేవాలయం వద్ద మాలధారులు ఏర్పాటు చేసిన మహాఅన్నదానం ప్రారంభించారు.

### సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం...

సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం అని రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి అన్నారు. మండలకేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం కూసుమంచి, నేలకొండపల్లి మండలాలనుంచి దరఖాస్తు చేసుకున్న బాధితులకు మంజూరైన సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి ఆరోగ్యశ్రీ పథకంలో వివిధ రకాల రోగాలను అదనంగా చేర్చి నాణ్యమైన వైద్యం అందిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రామసహాయం వెంకటరెడ్డి, జిల్లా మహిళానాయకురాలు మద్దినేని స్వర్ణకుమారి, నేలకొండపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, లింగారెడ్డి, మాజీ ఎంపీపీ జూకూరి గోపాలరావు, మాజీ వైస్ ఎంపీపీ బారి శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ మాదాసు ఉపేందర్, ఎండీ హాఫీజుద్దీన్, బారి వీరభద్రం, బొల్లంపల్లి సుధాకర్‌రెడ్డి, బెల్లంకొండ వెంకన్న, చాట్ల పరశురాం, పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## పంప్ ఆపరేటర్ల సమస్యలు పరిష్కరించాలి



**తల్లాడ, జనవరి 04, ప్రభాతవార్త**

పంప్ ఆపరేటర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆ సంఘం ఆధ్వర్యంలో ఎంపిడిఓ ఎం. చంద్రమౌళికి సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో ఏళ్ళ నుండి తమ సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయని, కనీస వేతనం అమలయ్యేలా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని కోరారు. ఈ సందర్భంగా యూనియన్ నూతన కమిటీను ఏర్పాటు చేయగా ప్రధాన కార్యదర్శిగా అమర్లపూడి భవాని, మండల అధ్యక్షులుగా బాణోత్ నరేష్, మండల ఉపాధ్యక్షునిగా తేళ్ళపుట్ట వెంకటేశ్వర్లు, కోశాధికారిగా లాజరు మాగంటి, సలహాదారునిగా చిట్టయ్య, కిన్నెర, సోషల్ మీడియా ఆర్గనైజర్‌గా ఎన్. ప్రసన్నకుమార్‌లు నియమితులయ్యారు.

## వార్త కేలండర్ ఆవిష్కరణ



**తల్లాడ, జనవరి 04, ప్రభాతవార్త**

"ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య జవాబుదారీగా వార్తలు అందించడంలో తల్లాడ మండలంలో వార్త దిన పత్రిక చేస్తున్న కృషి అభినందనీయం అని తహశీల్దార్ ఏ. వనజ, ఎంపిడిఓ ఎం. చంద్రమౌళి, ఎస్సై బి. కొండలరావు, ఎంపిఓ కొండపల్లి శ్రీదేవి, ఏఓ ఎండి. తాజుద్దీన్ అన్నారు. శనివారం తల్లాడలో వార్త దినపత్రిక కేలండర్‌ను ఆవిష్కరించిన అనంతరం వారు మాట్లాడుతూ మండలంలో సమస్యలను గుర్తించడంలో వార్త పత్రిక చేస్తున్న కృషి అభినందనీయం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తల్లాడ పంచాయితీ కార్యదర్శి ఎన్‌యుఎంవి కృష్ణారావు, గిర్దావర్లు ఎం. భాస్కర్, ఖాజా మొయినుద్దీన్, షేక్ జాని షరీఫ్, కానిస్టేబుల బాలాజీ, వేలాద్రి, చల్లా వీరయ్య, వార్త రిపోర్టర్ ఎండి. బహదూర్, కె. సురేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తల్లాడ లయన్స్ ఆధ్వర్యంలో కార్యక్రమాలు



**తల్లాడ, జనవరి 04, ప్రభాతవార్త**

తల్లాడ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వివిధ సేవా కార్యక్రమాలు, సభ్యులను చేర్పించడంలో జిల్లాలో ముందు స్థాయిలో ఉన్నారని లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ ఘట్టమనేని బాబురావు వారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. శనివారంఇక్కడ జరిగిన మెంబర్స్ ఇంట్రక్షన్ కార్యక్రమంలోమాట్లాడారుక్లబ్అధ్యక్షులుబెల్లంకొండఆంజనేయులు ఆధ్వర్యం లో జరిగిన కార్యక్రమాన్ని పురస్కరించుకుని మండలంలోని నిరుపే దలైన ఏడుగురు మహిళలకు రూ. 45 వేలు విలువచేసే రూ. 7 కుట్టు మిషన్లు, రూ. 27 వేలు విలువచేసే ఆమ్ప్లిఫైర్ మైక్‌సెట్‌ను ముత్యాలమ్మ గుడికి, వికలాంగులకు వీల్‌చైర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ డైరెక్టర్ ఘట్టమనేని బాబురావు, మల్టిఫుల్ లయన్ డీలర్లు, జిల్లా గవర్నర్ యారాల ప్రభాకర్‌రెడ్డి, పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్లు డాక్టర్ కాపా మురళీకృష్ణ, జిఎస్‌టి కోఆర్డినేటర్ శ్యాంబాబు, ఆర్‌సి పూర్ణచంద్రరావు, జోన్ చైర్మన్ పెను గొండ ఉపేంద్రరావు, డిస్టిక్ చైర్మన్ లక్ష్మారెడ్డి, దారా శ్రీనివాసరావు, క్లబ్ కార్యదర్శి కటికి వెంకటేశ్వర్లు, కోశాధికారి వెంకటరెడ్డి పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలను విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉమ్మడిగా కాపాడుకోవాలి



**తల్లాడ, జనవరి 04, ప్రభాతవార్త**

ప్రభుత్వ పాఠశాలలను విద్యార్ధులు, ఉపాధ్యాయులు ఉమ్మడిగా కాపాడుకోవాలని శాంతినగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరసింహారావు అన్నారు. శనివారం సాంఘీక శాస్త్ర జిల్లా స్థాయి ప్రతిభ పాటవ పరీక్షలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పినపాక, తల్లాడ మండలాలకు చెందిన విద్యార్థి షేక్ ఆసిఫ్ మూడో స్థానంలో నిలిచి, రాష్ట్ర స్థాయి సాంఘీక శాస్త్ర ప్రతిభా పాటవ పరీక్షకు ఎంపికైనాడు. ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయికి ఎంపికైన షేక్ ఆసిఫ్‌ను హెచ్ఎం, ఉపాధ్యాయులు అభినందించారు.




**నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం**

## పెరిగిన ధరలకు అనుగుణంగా బిల్లులు చెల్లించాలి




**కూసుమంచి, జనవరి 4 (ప్రభాతవార్త) :**

మధ్యాహ్న భోజన పథకం కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కూసుమంచి ఎంపీడీవోకు వినతిపత్రం అందజేశారు. శనివారం మండలకేంద్రంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యుడు నిమ్మటూరి రామకృష్ణ, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి గుండెపంగు మల్లేష్ మాట్లాడుతూ కార్మికులు పిల్లలకు అన్నం వండి వడ్డించడమే కాకుండా కిరాణా షాపుల వద్ద అప్పులు తీసుకురావడం జరుగుతుందని ఆరోపించారు. వారు నాణ్యమైన అల్పాహారం, భోజనం అందిస్తే, ప్రభుత్వం ఇచ్చే బిల్లులు అరాకొరగా చెల్లిస్తుండడంతో ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కోడిగుడ్ల బిల్లులు, 9,10 తరగతుల పిల్లలకు రాగిజావ బిల్లులు ఇవ్వడంలో విఫలమైందన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా మెనూ చార్జీలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. రూ.10లక్షలు బీమా సౌకర్యం కల్పించాలని, ఈఎస్ఐ, పీఎఫ్, పెన్షన్ సదుపాయం కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎంపీడీవో వేణుగోపాల్‌రెడ్డికి సమస్యలతో కూడిన వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో కార్మికులు నెల్లూరి కోటమ్మ, మండవ కృష్ణకుమారి, నందిని, లక్ష్మి, సునీత, శాంతమ్మ, నిర్మల, సుగుణ, పార్వతి, మల్లమ్మ, వెంకటమ్మ, పాల్గొన్నారు.

## మండల నివాసి జాన్‌వెస్లీకి డాక్టరేట్

**కూసుమంచి, జనవరి 4 (ప్రభాతవార్త) :**



పాలేరు నియోజకవర్గం, కూసుమంచి మండలం, లాల్‌సింగ్‌తండా నివాసి భూక్యా జాన్‌వెస్లీకి ఉస్మానియా యూనివర్సిటీ హైదరాబాద్ వారినుంచి డాక్టరేట్ పట్టా లభించింది. మారుమూల గ్రామం లాల్‌సింగ్‌తండానుంచి రాష్ట్రరాజధాని నగరంలోని ఉస్మానియా యూనివర్సిటీకి ఉన్నత చదువుల కోసం వెళ్లిన భూక్యా సేవ, శాంకు ల కుమారుడు జాన్‌వెస్లీ పీహెచ్‌డీ పూర్తిచేయడం పట్ల గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. జాన్‌వెస్లీ ప్రొఫెసర్ జీ సురేష్‌బాబు, పీ సతీష్‌కుమార్ పర్యవేక్షణలో 'ఎన్హేన్స్‌మెంట్ ఆఫ్ పవర్ క్వాలిటీ ఫర్ గ్రిడ్ కనెక్టడ్ హైబ్రిడ్ రిన్యేబుల్ ఎనర్జీ సోర్సెస్ బై యూజింగ్ లాంగ్ షార్ట్ టర్మ్ మెమొరీ ఆర్టిఫీషియల్ న్యూరల్ నెట్వర్క్ కంట్రోలర్' అనే అంశంలో పరిశోధనలకు గాను డాక్టరేట్ ప్రకటించినట్లు ఆయన శనివారం తెలిపారు.

## మంత్రి పొంగులేటికి శుభాకాంక్షలవెల్లువ

**కూసుమంచి, జనవరి 4 (ప్రభాతవార్త) :**



తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి పలువురు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్‌లు, మండల నాయకులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. శనివారం మంత్రి కూసుమంచి క్యాంపు కార్యాలయంలో వారు ఆయనను కలిసి శాలువా కప్పి, శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరంలో మొదటిసారి క్యాంపు కార్యాలయానికి వచ్చిన మంత్రికి శుభాకాంక్షలు తెలిపిన వారిలో మాజీ ఎంపీపీ జూకూరి గోపాలరావు, మాజీ సర్పంచ్ చాట్ల పరుశురాం, తదితరులు ఉన్నారు.

# మోడీ చేసే మోసాలకు భారతరత్న ఇవ్వాలి

**లక్ష కోట్ల అప్పు చేస్తున్న రేవంత్‌రెడ్డి తక్షణమే రాజీనామా చేయాలి**

**ఖమ్మం సొంత జిల్లాను అభివృద్ధి చేసుకోలేని ముగ్గురు మంత్రులు ఉన్నారు**

**వరద బాధితులకు ప్రభుత్వం చేసింది శూన్యం**

**సీతారామ ప్రాజెక్టు ఊసే లేదు**

**దోచుకోవడం దాచుకోవడమే సర్కార్ పని**

**విలేకరుల సమావేశంలో డాక్టర్ కే ఏ పాల్**



**ఖమ్మం జనవరి 4, ప్రభాత వార్త :**
దేశంలో నిరుద్యోగ సమస్య లేకుండా చేస్తామని అభివృద్ధిలో దూసుకుపోతామని ఏడాదికి కోటి ఉద్యోగాలు ఇస్తామని చెప్పి దేశ ప్రజలను మోసం చేసిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి భారతరత్న అవార్డు ఇవ్వాలని ప్రజాశాంతి పార్టీ వ్యవస్థాపకులు డాక్టర్ కె ఏ పాల్ విమర్శించారు. ఖమ్మంలోని కృష్ణ ఫంక్షన్ హాల్ లో శనివారం సర్పంచ్ లు, ఎంపీటీసీలు మేధావులతో ఆయన సమావేశం నిర్వహించారు. ప్రజా ప్రతినిధులతో చర్చించి వారి అభిప్రాయాలను ఆయన తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో కే ఏ పాల్ మాట్లాడుతూ.... దేశ ప్రధానిగా మోడీ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయటంలో విఫలం అయ్యారని, నిరుద్యోగం నానాటికి పెరిగిపోతుందని, రైతాంగ సమస్యలు పరిష్కరించలేక , అంబానీ, ఆదాని, బడా కార్పొరేట్ సంస్థలకు కొమ్ముకాస్తూ ప్రజలను పట్టించుకోవటం మానేశారని దుయ్యబట్టారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని అవమానపరిచే విధంగా వ్యవహరిస్తున్నారని ఇది మంచి పద్ధతి కాదని ఆయన హెచ్చరించారు .బిజెపి ఆర్ఎస్ఎస్ వంటి శక్తుల పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తెలంగాణలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం అప్పుల మయంగా మారిందని, యాడాదికి లక్షన్నర కోట్ల అప్పు చేస్తుందని, ప్రతినెల పదివేల కోట్లుకు పైగాఅప్పు చేస్తూ ప్రజల నెత్తిన భారం మోపుతున్నారని ఆరోపించారు. తమ్ముడు రేవంత్ రెడ్డి చేసే పాలన రాష్ట్రంలో అస్తవ్యస్తంగా తయారైందని, నిరుద్యోగులకు 15 వేలు కాదు కదా కనీసం 15 పైసలు కూడా ఇవ్వలేని స్థితిలో ఈ ప్రభుత్వం ఉందని అన్నారు. ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీ ల పథకాలు అమలు చేయటంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం విఫలమైందని, తక్షణమే తన ముఖ్యమంత్రి పదవికి రేవంత్ రెడ్డి రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. భద్రాచలం నుంచి ఖమ్మం వరకు ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఎక్కడ చూసినా అభివృద్ధి ఆనవాళ్లు లేవని, అందుకే డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాజ్యసభ సభ్యురాలు రేణుక చౌదరి లు తమ పదవులకు రాజీనామాలు చేయాలని డిమాండ్ చేశారు. ఖమ్మం జిల్లాకు తక్షణమే పదివేల కోట్లు విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.10 లక్షలు ఎకరాలకు సాగునీరు అందిస్తామని చెప్పిన ప్రభుత్వం కనీసం సీతారామ ప్రాజెక్టు ఊసే ఎత్తడం లేదని, రైతులకు సాగు నీరు అందించడంలో ఇట్లు రేవంత్ రెడ్డి అటు ఖమ్మం జిల్లా మంత్రులు వైఫల్యం చెందారని దుయ్యబట్టారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో అభివృద్ధి పనులు చేయలేదని, కనీసం బాధితులను పరామర్శ కూడా నామమాత్రంగా ఓదార్చి చేతులు దులుపుకున్నారని, బాధ్యతలకు అండగా ఉండాల్సి న ప్రభుత్వం పట్టించుకోకుండా వదిలేయడం ప్రజల పట్ల ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిపై చర్చించేందుకు సీఎం తో సహా 10మంది మంత్రులు వచ్చిన తను ఒక్కడినే ఒకవైపు చర్చల్లో పాల్గొనేందుకు సిద్ధంగా ఉన్నానని అందుకు మీరు సిద్ధమా? అనే ఆయన సవాల్ చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం దోచుకోవటం దాచుకోవడానికే పరిమితమైందని, ఇప్పుడు రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా అదే విధంగా ఉందని, అటువంటి వారికి భవిష్యత్తు ఉండదని అన్నారు. తులం బంగారం, లక్ష రూపాయల సహాయం చేస్తామని చెప్పి ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని, వచ్చే గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్ పార్టీలకు తగిన బుద్ధి చెప్పాలని పేర్కొన్నారు. 100 రోజుల్లో అభివృద్ధి చేసి చూపిస్తా: రానున్న గ్రామపంచాయతీ ఎన్నికలలో ప్రజాశాంతి పార్టీ ద్వారా గెలుపొందిన గ్రామాలలో వంద రోజుల్లో అభివృద్ధి చేసి చూపిస్తామని డాక్టర్ కే ఏ పాల్ అన్నారు. ప్రజాశాంతి పార్టీ ద్వారా ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులను ఏకగ్రీవంగా చేసుకునే బాధ్యత తను తీసుకుంటానని, యువతీ యువకులు పెద్ద ఎత్తున తమ పార్టీని ఆదరించాలని వచ్చే ఎన్నికలలో ప్రజాశాంతి పార్టీ తరఫున సర్పంచ్ అభ్యర్థులుగా బరిలో ఉండేందుకు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. గెలిచిన గ్రామాలలో వంద రోజుల్లో అభివృద్ధి చేసి చూపిస్తానని ఆయన హామీ ఇచ్చారు. విద్యా , వైద్యం, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని, తాగునీరు, రోడ్లు ఇతర మౌలిక సదుపాయాలు వంద రోజుల్లో కల్పించి తీరుతామని సమావేశానికి వచ్చిన సర్పంచులకు భరోసాను ఇచ్చారు. ప్రజాశాంతి పార్టీలో ప్రజలు పెద్ద ఎత్తున చేరాలని ఆయన పిలుపునిచ్చారు.



## మున్సిపల్ గ్రంథాలయాలను పరిశీలించిన కమిషనర్

**ఖమ్మం కార్పొరేషన్ జనవరి 4 ప్రభాతవార్త**
ఖమ్మం నగర పాలక సంస్థ పరిధిలో ఉన్నటువంటి గాంధీ పార్క్ లో ఉన్న గ్రంథాలయం, అలాగే పాత మున్సిపల్ కార్యాలయంలో ఉన్నటువంటి గ్రంథాలయాలను శనివారం సందర్శించడం జరిగినది. అక్కడ పోటీ పరీక్షలకి ప్రిపేర్ అవుతున్న విద్యార్థులతో మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య మాట్లాడుతూ.. గ్రంథాలయంలో అన్ని వసతులు ఉన్నాయా లేదా అనేది అడిగి తెలుసుకోవడం జరిగింది వారికి ఇప్పుడు ఉన్న వసతులు కాక ఇంకేమైనా వసతులు కావాలా, పుస్తకాలు న్యూస్ పేపర్స్, కూర్చొని చదువుకోవడానికి టేబుల్స్ కుర్చీలన్నీ సరిపోను ఉన్నాయా లేదా అనేది అడిగి తెలుసుకున్నారు రోజు తాగడానికి వాటర్ , ఫ్యాన్లు , లైట్లు అన్ని పనిచేస్తున్నాయా లేదా అనేది కమిషనర్ గారు స్వయంగా పరిశీలించడం జరిగినది లైబ్రరీలో ఇంకేమైనా వసతులు కావాలంటే తమ దృష్టికి తీసుకురావాలని విద్యార్థులకు చెప్పడం జరిగినది పాత మున్సిపల్ కార్యాలయంలో నిర్వహిస్తున్న గ్రంథాలయంలో విద్యార్థులతో మీకు ఇంకా ఏం వసతులు కావాలని అడగగా వారు తమకు లైబ్రరీ తెరచి ఉంచే సమయం పెంచాలని ఇంకొంచెం లైటింగ్ ఉండేలా చూడాలని అడగ్గా తక్షణమే అక్కడ ఉన్న ఇంజనీరింగ్ అధికారులతో లైట్లు ఏర్పాటు చేయాలని అంతే ఇప్పుడు ఉన్న టాయిలెట్స్ ని మహిళలు ఉపయోగించుకునేలా ఏర్పాటు చేయాలని పురుషుల కోసం ప్రత్యేకమైన టాయిలెట్లు ఏర్పాటు చేయాలని అధికారులకు చెప్పడం జరిగినది లైబ్రరీ అధికారులతో మాట్లాడుతూ వారికి ఏమేం పుస్తకాలు కావాలో అవి అందుబాటులో ఉంచేలా చర్యలు చేపట్టాలని అన్నారు అంతే పరీక్షలు దగ్గర పడుతున్నందున లైబ్రరీ సమయం ఉదయం నుంచి రాత్రి వేల వరకు ఓపెన్ చేసి ఉంచేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించడం జరిగినది అంతే న్యూస్ పేపర్ చదివే వాళ్లందరి కోసం ప్రత్యేకమైన రూమును ఏర్పాటు చేయాలని న్యూస్ పేపర్ చదివే వాళ్ళ వల్ల పోటీ పరీక్షలకి సిద్ధమవుతున్న వారికి ఇబ్బంది కలుగుతున్నందున వారికి సపరేట్ రూమ్ ఏర్పాటు చేయాలని అన్నారు

## నేరాలు ఛేదించడంలో సీసీకెమెరాల పాత్ర కీలకం

**- ఆధునిక సాంకేతికను ఉపయోగించడంలో పోలీస్‌శాఖ మొదటిస్థానం**

**- మణుగూరు పోలీస్‌స్టేషన్‌లో సీసీకెమెరాల కామాండ్ కంట్రోల్ సెంటర్‌ను ప్రారంభించిన జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు**

**మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 04**



నేరాలను ఛేదించడంలో, నిరోధించడంలో సీసీకెమెరాల పాత్ర కీలకమని, జిల్లాలోని అన్ని పోలీస్‌స్టేషన్ల పరిధిలో ముఖ్యమైన ప్రదేశాలలో సీ సీకెమెరాలు ఏర్పాటు చేసి నిరంతరం నిఘా ఏర్పాటుచేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు అన్నారు. ఆయన శనివారం మణుగూరు పోలీస్‌స్టేషన్‌లో సీసీకెమెరాల కమాండ్ కంట్రోల్‌సెంటర్‌ను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మణుగూరు పట్టణవ్యాప్తంగా 92సీసీకెమెరాలు ఏర్పాటుచేసి వాటిని అనుసందానం చేసినట్లు తెలిపారు. ముఖ్యంగా సీసీకెమెరాలలో వాహనాల నెంబర్లు క్యాప్చర్‌చేసే కెమెరాలు కూడా ఏర్పాటుచేయడమైందన్నారు. ప్రధానంగా వ్యాపార సముదాయాలు, గృహ యజమానులు, పరిశ్రమలు, ఇతర సంస్థలవారు వారి ప్రదేశాలలో సీసీ కెమెరాలు ఏర్పాటుచేసుకొని నేరాలను అదుపుచేయడంలో తమవంతు కృషిచేయాలన్నారు. ఆధునిక సాంకేతికను ఉపయోగించడంలో తెలంగాణ పోలీస్‌శాఖ మొదటిస్థానంలో ఉందన్నారు. తొలుత ఆయన పోలీస్‌స్టేషన్‌లో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మణుగూరు డీఎస్పీ వి.రవీందర్‌రెడ్డి, సీఐ ఎస్.సతీష్‌కుమార్, ఎస్సై మేడా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపకార వేతనాలకు దరఖాస్తు చేసుకోవాలి

**కార్మిక శాఖ డిప్యూటీ కమిషనర్ విజయ భాస్కర్ రెడ్డి**

**ఖమ్మం, జనవరి 4, ప్రభాతవార్త**
కార్మికుల పిల్లలు, కార్మికులు ఉపకార వేతనాలు కొరకు ఫిబ్రవరి 15 లోగా దరఖాస్తు చేయాలని కార్మిక శాఖ డిప్యూటీ కమీషనర్ కె. విజయ భాస్కర్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. దుకాణాలు, వాణిజ్య సంస్థలు, కర్మాగారాలు, మోటార్ రవాణా సంస్థలు, సహకార సంస్థలు, ఇతర ట్రస్ట్ లలో పనిచేయుచున్న కార్మికుల పిల్లలు, కార్మికులకు ప్రతిభ ఆధారంగా ఉపకార వేతనాలు అందించనున్నట్లు తెలిపారు. 202324 విద్యా సంవత్సరంలో పదవ తరగతి, ఐ.టి.ఐ. కోర్సు ఉత్తీర్ణులైన వారికి వెయ్యి రూపాయలు, పాలిటెక్నిక్ కోర్సుకు 1500 రూపాయలు, ఇంజినీరింగ్, మెడిసిన్, లా, బి.ఎస్.సి., బి.సి.ఏ., ఎం.సి. ఏ., బి.ఫార్మసీ, ఎం.ఫార్మసీ, బి.బి.ఏ., యం.బి.ఏ., డిప్లొమా, పిజి డిప్లొమా ఇన్ మెడికల్ లేబొరేటరీ టెక్నీషియన్ కోర్సు ఉత్తీర్ణులైన వారికి రెండు వేల రూపాయలు ఉపకార వేతనం చెల్లించనున్నట్లు తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు మేడే నాటికి లబ్దిదారుల బ్యాంక్ ఖాతాలో జమ చేస్తారని కె. విజయ భాస్కర్ రెడ్డి ఆ ప్రకటనలో తెలిపారు.

## జనవరి 11 నుంచి 17 వరకు టి.సి.సి. పరీక్షల నిర్వహణ

**జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖర శర్మ**

**ఖమ్మం, జనవరి 4, ప్రభాతవార్త**



జనవరి 11 నుంచి 17 వరకు డ్రాయింగ్, టైలరింగ్, ఎంబ్రాయిడరీ లోయర్, హయ్యర్ (టి.సి.సి.) కేటగిరీలలో పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖర శర్మ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్ష హాల్ టికెట్స్ పరీక్షకు కొద్దిరోజుల ముందు నుంచి వెబ్సైట్ నుంచి పొందాలని, అభ్యర్థులు తమ హాల్ టికెట్, పరీక్షల ఇతర వివరాలకు వెబ్ సైట్ www.bse.telangana.gov.in ను చూడాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల సర్వేలో పాల్గొన్న కార్పొరేటర్ చామకూరి

**ఖమ్మం కార్పొరేషన్ జనవరి 4 ప్రభాత వార్త**



ఖమ్మం నగరంలోని 19వ డివిజన్ కార్పొరేటర్ చామకూరి వెంకటనారాయణ దగ్గర ఉండి డివిజన్ లో ఇందిరమ్మ ఇళ్ల సర్వేయర్ల తో కలిసి ఇంటింటికి తిరిగి సర్వే చేయించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాషా, బాల, శివరాం, మాడుగుల నాగేశ్వరరావు, కంపసాటి వెంకన్న, మల కొండయ్య, కాట్ల నరసింహారావు, రాము, లక్ష్మీ మరియు తదితరులు పాల్గొన్నారు.